RNI.No. APTEL/2014/57702
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 10 || సంచిక : 150 || గుంటూరు || శనివారం,నవంబర్ 09, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 1.00 || పేజీలు : 12

# 370 అధికరణపై మోదీ స్ట్రాంగ్ వార్నింగ్

## కేంద్రం రద్దు చేసిన 370వ అధికరణ ను దేశంలోని ఏ శక్తి పునరుద్ధరించ లేదు

ముంబై నవంబర్ 8 బీ: జమ్మూకశ్మీర్ లో కేంద్రం రద్దు చేసిన 370వ అధికరణ ను దేశంలోని ఏ శక్తి పునరుద్ధరించ లేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెగేసి చెప్పారు. కేంద్ర పాలిత ప్రాంతంలో (జమ్మూకశ్మీర్) కాంగ్రెస్ పార్టీ కుట్రలను మహారాష్ట్ర ఓటర్లు గుర్తించాలని హెచ్చరించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ధులేలో జరిగిన ఎన్నికల ర్యాలీలో మోదీ శుక్రవారంనాడు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్ ఎజెండాను, కశ్మీర్‌లో వేర్పాటువాద భాషను ఇక్కడ కూడా ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాలను ఓటర్లు తిప్పికొట్టాలన్నారు. జమ్మూకశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తిని కల్పించే 370వ అధికరణను తిరిగి పునరుద్ధరించాలంటూ రెండ్రోజుల క్రితం అక్కడి అధికార 'ఇండియా' కూటమి అసెంబ్లీలో తీర్మానం ఆమోదించిన నేపథ్యంలో మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. జమ్మూకశ్మీర్‌లో కాంగ్రెస్



కుట్రలను మహారాష్ట్ర ప్రజలు అవగాహన చేసుకోవాలని, 370వ అధికరణపై అక్కడి అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని దేశం అంగీకరించిందని అన్నారు. ఏ శక్తి కూడా ఆ అధికరణను వెనక్కి తేలేదని స్పష్టం చేశారు. "370వ అధికరణకు మద్దతుగా అసెంబ్లీ వెలుపల బ్యానర్లు పెట్టారు. ఆ అధికరణను పునరుద్ధరించాలంటూ కాంగ్రెస్ కూటమి ఒక తీర్మానాన్ని ఆమోదించింది.. దీనిని దేశ ప్రజలు ఆమోదిస్తారా?

ఈ ప్రయత్నాన్ని అడ్డుకునేందుకు బీజేపీ ఎమ్మెల్యేలు శక్తవంచన లేకుండా నిరసన తెలిపినప్పటికీ వారిని అసెంబ్లీ నుంచి బయటకు పంపించేశారు. కాంగ్రెస్ కూటమి నిజస్వరూపం ఏమిటో యావద్దేశం అవగాహన చేసుకోవాలి" అని మోదీ అన్నారు.

నేను ఉన్నంత వరకూ..

370వ అధికరణను పునరుద్ధరించేందుకు దేశ ప్రజలు అంగీకరించరని, కశ్మీర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆటలు మోదీ ఉన్నంత వరకూ సాగవని ప్రధాని అన్నారు.

బీమ్‌రావ్ అంబేద్కర్ రాజ్యాంగం మాత్రమే అక్కడ నడుస్తుందని, ఏ శక్తీ 370వ అధికరణను వెనక్కి తేలేదని మరోసారి ఆయన స్పష్టం చేశారు. విపక్ష సభ్యులు తీవ్ర ప్రతిఘటన, నిరసనల మధ్య జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో 370వ అధికరణను పునరుద్ధరించే తీర్మానాన్ని గత శుక్రవారంనాడు మూజువాణి ఓటుతో ఆమోదించారు.



## పిరికివాడివైతే రాజీనామా చేయ్..

# జగన్‌కు షర్మిల సవాల్

మచిలీ పట్నం నవంబర్ 8 :జగన్ మాత్రమే కాదు.. వైసీపీ ఎమ్మెల్యేలు ఎవరైనా అసెంబ్లీకి వెళ్లనంటే.. తమ పదవులకు రాజీనామా చేయాలని షర్మిల సవాల్ విసిరారు. సొంత సోదరుడైనప్పటికీ కొంత కాలంగా రాజకీయంగా జగన్, షర్మిల మధ్య పచ్చగడ్డ వేస్తే భగ్గుమంటున్న పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో జగన్ వ్యాఖ్యలపై షర్మిల ఎప్పటికప్పుడు కౌంటర్ ఇస్తున్నారు. మీడియా సమావేశంలో అసెంబ్లీ సమావేశాలకు వెళ్తారా అంటూ అడిగిన ప్రశ్నలకు సమాధానంగా శాసనసభకు వెళ్లే ధైర్యం లేకపోతే జగన్ రాజీనామా చేయాలని సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ మాత్రమే కాదు.. వైసీపీ ఎమ్మెల్యేలు ఎవరైనా అసెంబ్లీకి వెళ్లనంటే.. తమ పదవులకు రాజీనామా చేయాలని షర్మిల సవాల్ విసిరారు. సొంత సోదరుడైనప్పటికీ కొంత కాలంగా రాజకీయంగా జగన్, షర్మిల మధ్య పచ్చగడ్డ వేస్తే భగ్గుమంటున్న పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో జగన్ వ్యాఖ్యలపై షర్మిల ఎప్పటికప్పుడు కౌంటర్ ఇస్తున్నారు. మీడియా సమావేశంలో అసెంబ్లీ సమావేశాలకు వెళ్తారా అంటూ అడిగిన ప్రశ్నలకు సమాధానంగా తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వమంటే ఇవ్వడంలేదని, దీంతో తానకు అసెంబ్లీకి వెళ్లే ఉద్దేశం లేదని జగన్ తన మనసులో మాటను బయటపెట్టేశారు. తాజాగా అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేకపోతే జగన్ రాజీనామా చేయాలంటూ షర్మిల చేసిన వ్యాఖ్యలపై వైసీపీ అధ్యక్షులు ఎలా స్పందిస్తారనేది వేచి చూడాల్సి ఉంది.

# రెవెన్యూ శాఖలో వసూళ్ల పర్వం

## రెవెన్యూ ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు..




పశ్చిమ గోదావరి నవంబర్ 8 : జిల్లాలోని భీమవరం కలెక్టరేట్ రెవెన్యూ విభాగంలోని ఉద్యోగులపై ఇవాళ(శుక్రవారం) సస్పెన్షన్ వేటు పడింది. రెవెన్యూ సెక్షన్‌లోని ముగ్గురు ఉద్యోగులు సస్పెన్షన్ వేటు పడింది.

మరో ఇద్దరు ఉద్యోగులను కలెక్టర్ నాగరాణి బదిలీ చేశారు. రెవెన్యూ విభాగంలోని ఉద్యోగులపై వివిధ రకాల ఆరోపణలు వెల్లువెత్తడంతో కలెక్టర్ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ ఎస్.కె షకీల్, జూనియర్ అసిస్టెంట్లు కె.జీవన్ కుమార్, దివ్య స్త్రైలీలపై సస్పెన్షన్ వేటు పడింది. జూనియర్ అసిస్టెంట్లు ఐవీబీపీ తేజ, యు.వెంకట్ కుమార్ బదిలీ అయ్యారు. ఏపీలో 20 మంది డీఎస్పీలను బదిలీ చేస్తూ డీజీపీ ద్వారక తిరుమల రావు ఉత్తర్వులు జారీ చేశారు.

**రెవెన్యూ శాఖలో వసూళ్ల పర్వం**

రెవెన్యూ శాఖలో వసూళ్ల పర్వానికి అడ్డూ అదుపు లేకుండా పోతోంది. కింది నుంచి పైదాకా చేతులు చాపే వ్యవహారం నడుస్తోంది. ఏ చిన్నపనికైనా బేరసారాలు మాట్లాడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే కొంతమంది తహసీల్దార్లు లంచాలు తీసుకుంటూ సస్పెండ్ అయిన విషయం తెలిసిందే. పలువురు తహసీల్దార్లు, డీటీలు, ఇతర రెవెన్యూ ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలకు ఉపక్రమించారు. అయినా ఈ పరిస్థితుల్లో ఎలాంటి మార్పు రావడం లేదు. పశ్చిమ గోదావరి జిల్లాల్లోని పలు తహసీల్దార్ కార్యాలయాలకు అవినీతి మకిలీ పట్టుకుంది. సస్పెన్షన్లు, హెచ్చరికలు ఉన్నప్పుడే అప్రమత్తమవుతూ ఆ తర్వాత షరా 'మామూలే' అన్నట్లుగా వ్యవహరించడం సాధారణమైంది. కొందరు తహసీల్దార్లు ప్రజోపయోగంగా ఉన్నప్పటికీ మరికొందరి అధికారుల తీరుతో రెవెన్యూ శాఖ విమర్శలు మూటగట్టుకుంటోంది.

# దొంగ ఓట్లను ఓటరు జాబితాలో నుంచి తొలగించాలి.

- ఓటరు జాబితాలో నుంచి తొలగించని డబుల్ ఎంట్రీలు, మృతి చెందిన వారి పేర్లు.
- తిరుపతి ఆర్డీఓను కలిసి విన్నవించిన టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి.



తిరుపతిజిల్లా,%ఎ%చంద్రగిరి, నవంబరు 08 (వుదయం ప్రతినిధి): దొంగ ఓట్లను ఓటరు జాబితా నుంచి తొలగించి తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించాలని టిడిపి మహిళా నేత, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి అన్నారు. శుక్రవారం తిరుపతి ఆర్డఓ కార్యలయంలో ఆర్డీఓ రామ్మోహన్ ను కలిసి సుధా రెడ్డి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రగిరి తాజా మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దొంగ ఓట్లను సృష్టించడం జరిగిందని తెలిపారు.

2014 ఎన్నికల నుంచి చంద్రగిరి జాబితాలో పెద్ద మొత్తంలో మృతి చెందిన వారు డబుల్ ఎంట్రీలు, బినామీ ఓటర్ల పేర్లు ఉన్నాయని తెలిపారు. ఈ విషయాలన్నీ కేంద్ర రాష్ట్ర ఎన్నికల కమిషన్లకు కూడా తెలియపరచినట్లు చెప్పారు. తమ విన్నపాలను మన్నించి ఎన్నికల కమిషన్ ప్రస్తుతం ఓటరు జాబితాను పునః పరిశీలించి పారదర్శకంగా రూపొందించడానికి చర్యలు చేపట్టిందన్నారు. తప్పులు లేని ఓటర్ల జాబితా తయారీ కోసం పలుమార్లు అధికారులను కలిసి ఆధారాలతో సహా తెలియజేసినా ఫలితం లేకపోయింది అన్నారు. గత ప్రభుత్వం పైన ప్రజలలో వచ్చిన మార్పు, తెలుగుదేశం పార్టీ పై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించారని చెప్పారు. గ్రామాలలో విడతల వారీగా పలుమార్లు ఓటరు జాబితాను పరిశీలించామని, ఆ వివరాలను కూడా అందిస్తున్నామని తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించడానికి చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

# పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తా.

## - కార్మికులకు హామీ ఇచ్చిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని.

తిరుపతి జిల్లా, చంద్రగిరి,పాకాల, నవంబరు 08(వుదయం ప్రతినిధి):పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తానని చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. శుక్రవారంపాకాల పంచాయతీ కార్యాలయంలో పంచాయితీ సిబ్బంది,పారిశుద్ధ కార్మికులతో ఎంయల్ఏ నాని ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పంచాయతీ కార్యాలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకి ఎంపిడిఓ, సర్పంచ్ కస్తూరి, పంచాయతీ కార్యదర్శి మోతీ ఘన స్వాగతం పలికారు. ఎంయల్ఏకి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. సిబ్బందిని పేరు పేరునా పలకరించారు. సిబ్బంది తాము ఎదుర్కంటున్న సమస్యలను ఎంయల్ఏ దృష్టికి తీసుకుని వెళ్లారు. పంచాయతీ కార్యాలయం లో సిబ్బంది కొరత అధికారుల



దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. పాకాల పంచాయతీకి ఆదాయం తక్కువ కాబట్టి పారిశుద్ధ కార్మికులకు వేతనాలు పెంచలేక పోయినట్లు తెలుస్తోందన్నరు.

గత వైసిపి ప్రభుత్వ హయాంలో పంచాయతీల నిధులు మళ్లింపుతో పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని ఆవేదన వ్యక్తంచేశారు. యన్ డిఏ కూటమి ప్రభుత్వం అన్నింటిని సరిదిద్దుతూ పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. ప్రస్తుతం పారిశుద్ధ కార్మికులకు ఇస్తున్న 12 వేల జీతంను 14 వేలుకు పెంచినట్లు చెప్పారు. పారిశుద్ధ కార్మికుల సమస్యలు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్తానని ఎంయల్ఏ నాని హామీ ఇచ్చారు. ముఖ్యంగా పాకాల పంచాయతీని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని పంచాయతీ సిబ్బందిని మరియు పారిశుద్ధ్య కార్మికులకు తెలిపారు. ఇళ్ళు లేని పారిశుద్ధ కార్మికులకు ఎన్టీఆర్ హౌసింగ్ ద్వారా ఇల్లు ఇప్పించే బాధ్యత తనదని ఎంయల్ఏ చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పాకాల లో అంగన్వాడి ఆకస్మిక తనిఖీ..

## - సమస్యలను అడిగి తెలుసుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని.



తిరుపతి జిల్లా,చంద్రగిరి,నవంబరు08(వుదయం ప్రతినిధి):బుడిబుడి నడకల చిన్నారుల అంగన్వాడి కేంద్రాన్ని చంద్రగిరి ఎంయల్ఏ పులివర్తి నాని శుక్రవారం పాకాల సత్యమ్మ గుడి వీధిలోని అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఎంయల్ఏ కొంత సమయం అంగన్వాడి కేంద్రంలోని పిల్లలతో ముచ్చటించారు. సిబ్బందిని అంగన్వాడి కేంద్రంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీకి వంటగది, మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్ లేక ఇబ్బంది పడుతున్నట్లు సిబ్బంది ఎమ్మెల్యే కి తెలిపారు. అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని ఎంయల్ఏ హామీ ఇచ్చారు. ప్రభుత్వం అందించే పౌష్టికాహార పదార్థాలను పిల్లలకు సక్రమంగా అందేటట్లు చూడాలని ఆదేశించారు. చిన్నరులకు ఆడుతూ పాడుతూ విద్యనభ్యసించే విధంగా చూడాలని చెప్పారు. సమస్యలు ఉంటే నన్ను వెతుక్కుని రావాల్సిన అవసరం లేదని ఫోన్ చేసి సమాచారం అందిస్తే వెంటనే స్పందించి సమస్య పరిష్కార దిశగా పనిచేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

# ఏపీలో కొత్త రేషన్‌కార్డులకు సరికొత్త డిజైన్

**టెక్నాలజీని కూడా కలిపి ఈసారి కార్డులు**

**కొత్త డిజైన్‌తో కార్డుల్ని సిద్ధం చేస్తున్న సర్కార్**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డుల జారీపై ఫోకస్ పెట్టింది. కొత్త డిజైన్లతో రేషన్ కార్డుల్ని అందుబాటులోకి తీసుకురాబోతున్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఫోటోలతో బియ్యం కార్డుల్ని ముద్రించగా.. కూటమి ప్రభుత్వం సరికొత్తగా టెక్నాలజీని జోడించి కార్డులు ముద్రించి ఉచితంగా అందించేందుకు సిద్ధమైంది. ఈ కొత్త రేషన్‌కార్డులలో క్యూఆర్ కోడ్‌తో పాటు కుటుంబ సభ్యుల ఫోటోలు కూడా ఉండేలా ప్లాన్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా వివాహమైన వారికి కొత్త కార్డులు మంజూరు చేయనున్నారు. వివాహ నమోదు పత్రం ఆధారంగా కొత్త జంటకు రేషన్ కార్డు జారీ చేయనున్నారు. అంతేకాదు రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన అందరికీ కొత్తగా కార్డులు ఇవ్వనున్నారు. అలాగే తల్లిదండ్రుల నుంచి విడిపోయిన వారికి.. ఒంటరిగా ఉన్న వారికి రేషన్ కార్డులు ఇస్తారు. ఇటీవల పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రేషన్‌కార్డుల అంశాన్ని ప్రస్తావించారు.. త్వరలోనే అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ప్రధానంగా కొత్త రేషన్ కార్డుల మంజూరు, కుటుంబాల విభజన, కుటుంబ సభ్యుల పేర్లు చేర్పులు, కుటుంబ సభ్యుల పేర్లు తొలగింపు, చిరునామా మార్పు, కార్డులను సరెండర్ చేయడం వంటి ఆప్షన్ కూడా ఇస్తారు. జనవరి నుంచి కొత్త రేషన్ కార్డుల్ని జారీ చేసే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది.

# సంపాదకీయం

## ప్రైవేటీకరణ ప్రమాదమే!

పౌర విమానయాన రంగం జాతీయ ప్రయోజనాల దృష్టి కోణంలో చాలా కీలకమైనది. ఇది అన్ని రాష్ట్రాలను, దూరప్రాంతాలు, పర్వత ప్రాంతాలను సైతం అనుసంధానం చేస్తుంది. అంతేకాకుండా, ప్రపంచ దేశాలతో రవాణా సంబంధాలను ఏర్పరుస్తుంది. ప్రకృతి విపత్తులు సంభవిస్తే, అక్కడి ప్రజలను వేగంగా రక్షణా స్థలాలకు తరలించడంలో ఈ రంగం ఎంతో తోడ్పడుతుంది. అందుకే, పౌర విమానయాన రంగం ప్రజా రంగంలో, ప్రభుత్వ ఆధ్వర్యంలో తప్పక ఉండాలి. అందుకే స్వతంత్ర భారతదేశంలో "ఎయిర్ కార్పొరేషన్ చట్టం-1953" అమలులోకి వచ్చింది. దీనివల్ల ఆ సమయంలో ఉన్న ఎనిమిది ప్రైవేటు విమానయాన కంపెనీలు విలీనం చేయబడి ప్రభుత్వ రంగ సంస్థలుగా "ఇండియన్ ఎయిర్ లైన్స్", "ఎయిర్ ఇండియా" రూపంలో ఏర్పడ్డాయి. 1990లలో గ్లోబలైజేషన్ వ్యాప్తి చెందడంతో పౌర విమానయాన రంగంలో ప్రైవేటీకరణకు అనుకూల వాతావరణం ఏర్పడింది. దీని ప్రవేశంతో ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వ రంగానికి వ్యతిరేక పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో అన్ని రంగాలతో పాటు పౌర విమానయాన రంగంలో కూడా ప్రైవేటీకరణ ప్రారంభమైంది. ఇక దేశంలో "నీతి ఆయోగ్" ఏర్పడి ప్రభుత్వాన్ని సమర్థవంతంగా 'నియో లిబరల్' విధానాలను అమలు చేయమని కేంద్రంపై ఒత్తిడి తెచ్చింది. ఈ చర్యలతో ప్రభుత్వ రంగంలో 100 శాతం ప్రైవేటీకరణ దిశగా ముందుకు సాగింది. అయితే, లిబరలైజేషన్, ప్రైవేటీకరణ ప్రక్రియలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోవడానికి అలాగే క్రమంగా ఆర్థిక అస్థిరతకు దారితీస్తుంది.

1990లో పబ్లిక్-ప్రైవేటు భాగస్వామ్య నమూనా ద్వారా విమానాశ్రయాల ప్రైవేటీకరణ ప్రారంభమైంది. ప్రస్తుతం విమానాశ్రయాల నిర్మాణంలో 100 శా తం విదేశీ పెట్టుబడికి గేట్లు బార్లా తెరచి ఆ హ్వానం పలుకుతున్నా రు. అయితే, ప్రైవేటీకరణ, కార్పోరేటీకరణ అనంతరం కూడా విమానయాన రంగం లో అనేక ప్రైవేటు సం స్థలు నిర్వాహణా సా మర్థ్యం లేక నష్టాల బారిన పడ్డాయి. వాయిదా నిధులు కూడా సకాలంలో చెల్లించని దశకు చేరుకున్నాయి. 2011కి 68.5 శాతం వృద్ధి అయినప్పటికీ, 2022కి తీవ్ర నష్టాలను ఎదుర్కొన్నాయి. దీంతో ఉద్యోగాలలో కోత విధించారు. విమానాశ్రయాలపై ఆధారపడి జీవించే వారికి కూడా ఉపాధి అవకాశాలు తగ్గాయి. పైగా ప్రయివేట్ రంగాలకు ఎంతసేపూ లాభాలపైనే దృష్టి ఉంటుంది. సేవా దృష్టి తక్కువై పొదుపుపై దృష్టి పెడతాయి. ప్రస్తుతం విమానయాన సంస్థలు ప్రయాణికుల సౌకర్యం కంటే లాభాలపై ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాయి. దాంతో ప్రాంతీయ అసమానతలు మరింత ముదిరాయి. ఇతర ప్రాంతాలతో అనుసంధానం సైతం తగ్గింది. ఇక ప్రైవేటీకరణకు కారణంగా ఉద్యోగాల సంఖ్యలో కోత విధించారు. ఉద్యోగ భద్రత తగ్గింది. వేతనాలు, ఇతర ఆర్థిక ప్రయోజనాలు తగ్గాయి. పైలెట్లకు ఇతర సిబ్బందికి పని గంటలు పెరిగాయి. సంస్థ నిర్వహణ వ్యయాలు తగ్గించడం కోసం విమాన సిబ్బందికి తగిన శిక్షణ లేకపోవడంతో ప్రమాదాలకు దారితీస్తున్నాయి. ప్రైవేటీకరణతో పర్యావరణ సమస్యలను గౌరవించకపోవడం వల్ల కార్బన్ ఉద్గారాలు పెరిగాయి. స్థిరమైన విధానాల లేమితో సమర్థవంతమైన ఇంధన నిర్వహణ తగ్గింది. కార్పోరేటీకరణతో అసమాన అభివృద్ధి జరుగుతుంది. ప్రైవేటీకరణ వల్ల కొన్ని ఎయిర్‌లైన్స్ కు లాభాలు వస్తున్నాయి. ఇతర సంస్థలు కష్టాలను, నష్టా లను ఎదుర్కొంటున్నాయి. ఈ రంగంలో విదేశీ యాజమా న్యం, నియంత్రణ మూలంగా డేటా భద్రతా లోపాలు వస్తు న్నాయి. ఇవి అంతర్జాతీయ ఒత్తిడికి లోనయ్యే ప్రమాదం ఉంది. ప్రైవేటీకరణ కారణంగా ప్రభుత్వ పర్యవేక్షణ తగ్గ డంతో బాధ్యతారహిత వైఖరి, అవినీతి పెరిగింది. నిరంకుశ మోనోపోలీల ఏర్పాటుతో మరికొన్ని సమస్యలు ఉన్నాయి. భారత పౌర విమానయాన రంగంలో ప్రైవేటీకరణ వల్ల తీవ్రమైన ప్రతికూల ప్రభావాలు తలెత్తాయి. ఆర్థిక వృద్ధికి సామాజిక బాధ్యతకు మధ్య సంతులనం కాపాడడం ముఖ్యం. ప్రత్యామ్నాయాలు, పరిష్కారాలను అమలు చేయ డం ద్వారా భారతదేశం తన పౌర విమానయాన రంగాన్ని పునరుద్ధరించవచ్చు. జాతీయ ప్రయోజనాలు, కార్మికుల సంక్షేమం పర్యావరణ స్థిరత్వాన్ని ప్రాధాన్యం ఇవ్వడం కోసం ప్రయత్నించవచ్చు. దేశానికి పౌర విమానయాన రంగం కీలకమైనది. దేశ అభివృద్ధికి అవసరం. ప్రైవేటీకరణ ధోరణి ఈ రంగాన్ని విదేశీ కార్పొరేట్ సంస్థలకు మార్గం సుగమం చేస్తుంది. దీన్ని అడ్డుకోవడం అత్యవసరం.

# వినియోగ దారుల హక్కులపై అవగాహన అవసరం

1987లో ఇండియన్ లీగల్ అథారిటీస్ యాక్ట్ అమలులోకి వచ్చిన రోజు జ్ఞాపకార్థం, ప్రతి సంవత్సరం నవంబర్ 9వ తేదీన భారతదేశం అంతటా జాతీయ న్యాయ సేవల దినోత్సవం జరుపుకుంటారు. 1995లో భారతదేశంలో తొలిసారిగా జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని జరుపుకున్నారు. భారత సర్వోన్నత న్యాయస్థానం ఈ వేడుక దినోత్సవాన్ని ప్రారంభించింది. సమాజంలోని బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవలను అందించడానికి నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఏర్పాటు చేయబడింది. చట్టపరమైన అవగాహనను వ్యాప్తి చేయడం, నేర బాధితులకు పరిహారం అందించడం, లోక్ అదాలత్‌లను నిర్వహించడం దీని ఇతర లక్ష్యాలు. ఇది ప్రత్యామ్నాయ వివాద పరిష్కారం విధానాల ద్వారా వివాదాల పరిష్కారాన్ని ప్రోత్సహించడంపై కూడా దృష్టి సారిస్తుంది. సమాజంలో ప్రతి వ్యక్తి వినియోగదారుడే. ప్రతిరోజు ఎన్నో వస్తువులు కొంటాం, సేవలు పొందుతుంటాం. మనం పొందేవన్ని మేలుచేసేవిగా వుండాలి. మేలుచేసేవి పొందడం ప్రతి ఒక్కరి హక్కు. అందుకుగాను ప్రభుత్వం వినియోగదారులకు రక్షణను కల్పిస్తుంది. వినియోగదారుల వివాదాల పరిష్కార కేంద్రాలు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి వినియోగదారుల రక్షణ మండళ్ళు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి సలహా సంఘాలు. వినియోగదారుల సంరక్షణ కేంద్రాలు తదితర వేదికలు వినియోగ దారునికి విన్నవించు కోవడానికి అందుబాటులో ఉన్నాయి. వినియోగ దారుల రక్షణ మానవ ప్రాణాలకు, ఆస్తికి ప్రమాద కారక వస్తువులు, సేవల నుంచి రక్షణ పొందే హక్కు... అవసరాలు తీర్చడమే కాకుండా, దీర్ఘకాలం మన్నే వస్తువులు, సేవలను పొందాలి. సమాచారం పొందే హక్కు...అవాంఛిత వ్యాపార కార్యకలాపాల నుంచి వినియోగ దారులకు రక్షణ కల్పించేందుకు వస్తు నాణ్యత, బరువు, స్వచ్ఛత, పుష్టి, ప్రమాణం గురించి తెలియ జేయాలి. నాణ్యమైన సేవలు పొందే సమాచారాన్ని తెలుసుకునే హక్కు ఉంది. వస్తువులను, సేవలను ఎంపిక చేసుకునే హక్కు...వివిధ రకాల వస్తువులు, సేవలు పొందేటప్పుడు వాటి మధ్య రేటు తెలుసు కోవడం మంచిది. సముచిత రేటులో నాణ్యత, సేవలు పొందడం. ప్రాతినిధ్యం వహించే హక్కు...వినియోగ దారుల ఆసక్తిని, వారి అవసరాలను సరైన వేదికలు, ఫోరంలలో వినిపించడం. వినియోగ దారుల సంక్షేమార్థం ఏర్పాటు చేసిన వివిధ వేదికలలో ప్రాతినిధ్యం వహించడం. వినియోగ దారుల ఫోరంలో విజ్ఞప్తి చేయడం ద్వారా సేవాలోపాలు, వస్తు లోపాల నుండి పరిహారం పొందే హక్కు... వినియోగ దారులు మోసానికి గురయినప్పుడు ఫోరంలో కేసులు వేసి, తగిన పరిహారాన్ని పొందడం. వినియోగ దారుల విద్య హక్కు... వినియోగ




దారులు నిరంతరం తమ హక్కులను తెలుసుకుంటూ, తమ జ్ఞానాన్ని పెంచు కోవడం, నైపుణ్యాలను పెంపొందించు కోవడం ఎంతో అవసరం. గ్రామీణ ప్రాంతాలలో వినియోగ దారులు హక్కుల పట్ల అవగాహన లేక ఎంతో మోసపోతున్నారు. నూతన వ్యాపారాభివృద్ధి సంస్కరణల వల్ల ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో, ఈ-కామర్స్, టెలిషాపింగ్ విధానంలో వస్తువుల్ని కొనుగోలు చేస్తున్నారు. ప్రజలను మోసగించే సైబర్ నేరాలు దీని వల్ల చోటుచేసు కుంటున్నాయి. వినియోగ దారులను తప్పుడు ప్రకటనలు, సందేశాలతో మోసగించడం పెరిగి పోతున్నది. దీంతో వినియోగ దారుల హక్కుల రక్షణ కోసం కొత్త చట్టాల ఆవశ్యకత ఏర్పడింది. 1986నాటి చట్టం స్థానంలో 2019లో మరో చట్టాన్ని రూపొందించారు. అది ఈ 2020 సంవత్సరంలో అమలులోకి వచ్చింది. వాణిజ్య వ్యాపారాల్లో, ప్రభుత్వ యంత్రాంగంలో, సేవా సంస్థల్లో పనిచేసే వారు నిర్లక్ష్యంగా, మోస పూరితంగా వ్యవహరించి నప్పుడు కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రపంచం లోని చట్టాలన్నింటి కన్నా మెరుగ్గా భారత దేశంలో తొలిసారి 1986లో వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని రూపొందించారు. తక్కువ సమయంలో, అతి తక్కువ రుసుముతో, దళారుల ప్రమేయం లేకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయ వినియోగదారుల ఫోరాల్ని, కమిషన్లను ఆశ్రయించి వ్యక్తిగతంగా సత్వర న్యాయం పొందే సౌలభ్యం దీని ద్వారా లభించింది. ఇప్పుడు సైబర్ నేరాల కారణంగా దాని స్థానంలో కొత్త చట్టాన్ని తెచ్చారు. ఈ నూతన చట్టాన్ని 2020 జూలై 20 నుంచి దేశవ్యాప్తంగా అమలు పరుస్తున్నారు.

వినియోగ దారులకు తక్కువ ఖర్చులో, ఇబ్బందులకు తావు లేని రీతిలో, శీఘ్రంగా ఫిర్యాదులను పరిష్కరించే వెసులుబాటు కల్పించాలనే సంకల్పంతో దేశ వ్యాప్తంగా వేరు వేరు స్థాయిలలో వినియోగదారు వేదికలను నెలకొల్పడం జరిగింది. వినియోగదారు రక్షణ చట్టంలోని 9వ సెక్షన్ మూడు అంచెల వివాద పరిష్కార సంస్థల ఏర్పాటుకు మార్గం సుగమం చేసింది. (ఎ) కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే జాతీయ వినియోగదారు వివాదాల పరిష్కార సంఘం. ఈ కోర్టునే జాతీయ సంఘంగా వ్యవహరిస్తారు. (బి). కేంద్ర ప్రభుత్వం ముందస్తు అనుమతితో రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే రాష్ట్ర వినియోగదారు పరిష్కార సంఘం. ఈ కోర్టునే రాష్ట్ర సంఘంగా కూడా వ్యవహరిస్తారు. (సి). రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఆ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ ఏర్పాటు చేసే వినియోగదారు వివాదాల పరిష్కార వేదిక. ఈ కోర్టునే డిస్ట్రిక్ట్ ఫోరమ్ గా కూడా వ్యవహరిస్తారు. ఈ ఏజెన్సీలన్నీ వాటి స్వభావం, అధికారాల పరంగా క్వాసీ- జ్యుడీషియల్ యంత్రాంగంగా పని చేస్తాయి. జాతీయ స్థాయిలో సెంట్రల్ కన్స్యూమర్ అథారిటీ అనే ప్రత్యేక వ్యవస్థను రూపొందించి తగిన విచారణాధికారాలు, విచక్షణాధికారాలు కల్పించారు. ఇందులో డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారితో కూడిన కమిటీ ఉంటుంది. నేరాలకు పాల్పడినట్లు నిరూపితమైన వ్యక్తులపై, సంస్థలపై అవసరమైన చర్యలు తీసుకుంటారు. నూతన చట్టం ప్రకారం.. అరెస్టులు చేయించే అధికారం, మూడు సంవత్సరాల వరకు జైలు శిక్షను, పది లక్షల రూపాయల వరకూ జరిమానాను విధించే అధికారం సెంట్రల్ అథారిటీకి ఉంటుంది. జిల్లా కమిషన్లు ఇచ్చిన తీర్పులపై ఉన్నత రాష్ట్రస్థాయి కమిషన్‌ను ఆశ్రయించేందుకు వ్యతిరేక పార్టీ కనీసం యాభైశాతం లేదా రూ.25 వేలు రాష్ట్ర కమిషన్‌లో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. గతంలో ఉన్న 30 రోజులకు బదులుగా 45 రోజులుగా కాలవ్యవధిని నిర్ణయించారు. రాష్ట్ర కమిషన్‌లో ప్రెసిడెంట్‌తో పాటు విధిగా నలుగురు సభ్యులుండాలి. రెండు బెంచీలు నిర్వహించి వినియోగ దారులకు సత్వర న్యాయం అందించేందుకు కృషిచేయాలి. ఈ మేరకు రాష్ట్రాలను కేంద్రం ఆదేశించింది. భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో అధ్యక్షులు, సభ్యుల నియామకం కాలాన్ని ఐదేండ్లకు బదులు నాలుగేండ్లకు కుదించారు. గరిష్ఠ వయస్సు 65 ఏండ్లుగా నిర్ణయించారు. రాష్ట్ర లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో వినియోగ దారుల హక్కుల పరిరక్షణ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి. నూతన వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో, కళాశాల, విశ్వ విద్యాలయాల్లో పాఠ్య పుస్తకాల్లో, పాఠ్యాంశాల్లో వినియోగ దారుల విద్య, చట్టం ప్రాధాన్యం, అమలుపై గురించి తెలియ జేయాలి.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

# బడుగు బలహీన వర్గాలకు వరంగా మారిన 'లీగల్ సర్వీసెస్ అథారిటీ'లు !


డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

భారత దేశవ్యాప్తంగా బలహీన వర్గాల ప్రజలకు ఉచిత న్యాయ సేవలు అందించడంతో పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనే సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం చేసిన లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆక్ట్ 1987 తీసుకురావడం జరిగింది. ఈ చట్టం 09 నవంబర్ 1995 నుంచి అమలులోకి రావడంతో ఆ రోజు ప్రత్యేకతను గుర్తించిన ప్రభుత్వం ప్రతి ఏట 09 నవంబర్‌న "జాతీయ న్యాయ సేవల దినం లేదా నేషనల్ లీగల్ సర్వీసెస్ డే" పాటించడం ఆనవాయితీగా మారింది. ఈ చట్టం ద్వారా జాతీయ స్థాయిలో "నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ లేదా జాతీయ న్యాయ సేవల అథారిటీ, రాష్ట్ర స్థాయిలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నాయకత్వంలో "రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ(స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ)", జిల్లా స్థాయిలో "జిల్లా న్యాయ సేవల అథారిటీ(డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ)" ఆయా ప్రాంతాల బడుగు బలహీన వర్గాలకు ఉచితంగా న్యాయ సేవలు అందిస్తూనే అవగాహన కార్యక్రమాలను నిర్వహించుట జరుగుతున్నది.

**చట్టం ముందు అందరూ సమానమే:**

న్యాయ దేవత, చట్టం ముందు అందరూ సమానమే. ఉన్న వారికి ఒక న్యాయం, లేని వారికి మరో న్యాయం అందుకున్న అకాలమిది. చేసే వారికి తగు శిక్షలు తక్షణమే పడాలి. న్యాయం కావాలని కోర్టులో కేసులు పట్టడం చాలా ఖర్చుతో కూడుకున్న అంశం అని మనందరికీ తెలుసు. న్యాయం కోసం కోర్టు మెట్లు ఎక్కలేదని నిరుపేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉచితంగా న్యాయం అందించడం, న్యాయ సంబంధ అవగాహనలు నిర్వహించడం, మైనారిటీ/ఎస్‌సి/ఎస్టీ/మహిళలు/పిల్లలు/ మానవ అక్రమ రవాణా విషవలలో చిక్కిన వారికి ఉచితంగా న్యాయ సేవలు లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా అందించడం జరుగుతోంది. న్యాయ హక్కుల పట్ల సరైన అవగాహన లేని సమాజంలో మనం ఉన్నాం. పేదలకు సహితం న్యాయమైన హక్కులు అనుభవించే అవకాశం ఇవ్వడమే న్యాయ సేవల అథారిటీ లక్ష్యంగా తీసుకోబడింది. క్షేత్ర స్థాయిలో లోక్ అదాలత్‌లను నిర్వహిస్తూ, సమస్యలకు పరిష్కారాలు అక్కడికక్కడే అందించే ప్రయత్నాలు ఈ అథారిటీల ద్వారా జరుగుతున్నాయి.

జాతీయ స్థాయి నుంచి తాలూకా స్థాయి వరకు ఉచిత న్యాయ సేవల అథారిటీలు: దేశవ్యాప్తంగా సుప్రీమ్ కోర్టు స్థాయిలో నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, హైకోర్టుల పరిధిలో 39 హైకోర్టు లీగల్ సర్వీసెస్ అథారిటీలు, 37 స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీలు, 673 డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీలు, 2465 తాలూకా స్థాయి లీగల్ సర్వీసెస్ అథారిటీలు ఉచిత న్యాయ సేవలను బలహీన వర్గాలకు అందిస్తున్నాయి. లీగల్ సర్వీసెస్ అథారిటీల ద్వారా ఉచిత న్యాయ సేవలు, లీగల్ రైట్స్ పట్ల అవగాహనలు, న్యాయన్ని వేగంగా అందించడం, పేదలకు న్యాయ సేవలు అందుబాటులోకి రావడం, కోర్టు మెట్లు ఎక్కకుండానే న్యాయం పొందగలగడం, లోక్ అదాలత్‌లను నిర్వహించి సత్వరమే కేసులను పరిష్కరించడం లాంటి మహత్తర కార్యాలను న్యాయ సేవల అథారిటీలు నిర్వహిస్తున్నాయి. అందరికీ సరైన న్యాయం సమానంగా అందాలి. ఆర్థికంగా చితికిన బడుగుల చెంతకు న్యాయ సేవలు ఉచితంగా అందించబడాలి. చట్టం ముందు తరతమ భేదాలు ఉండకూడదు. కోర్టుల్లోకి చేరి దశాబ్దాలుగా కోర్టుల్లో కేసులు పొడిగించబడి కుటుంబాలు చితికి పోకూడదు. న్యాయం అందడానికి సమయం పట్టకూడదు. ఆలస్యంగా న్యాయం అందినా అది అన్యాయమే అవుతుందని గమనించి ఉచిత న్యాయ సేవలు అందిస్తున్న లీగల్ సర్వీసెస్ అథారిటీలను ఆశ్రయించి సత్వర న్యాయం పొందాలని ఆశిద్దాం, కోర్టు మెట్లెక్కని రోజులు రావాలని కోరుకుందాం.

# ప్రభుత్వ విద్యకు కొత్త వెలుగులు

తెలంగాణా ప్రభుత్వం 11,062 టీచర్ పోస్టు లకు పరీక్షలు నిర్వహించి చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా కేవలం 70 రోజు ల్లోనే నియామక ప్రక్రియ పూర్తి చేసి అటు నిరుద్యోగుల కుటుంబాల్లో ఇటు ప్రభుత్వ బడుల్లో విద్య అభ్యసించే విద్యార్థుల భవిష్యత్‌కి కొత్త వెలుగులు తీసుకువచ్చింది. 15 వేల మంది టీచర్లకు ప్రమోషన్స్ ఇచ్చింది. 20 వేల మంది టీచర్లను బదిలీ చేసింది. విద్యా కమిషన్ ఏర్పాటు చేసింది. ఇంటిగ్రేటెడ్ గురుకుల వ్యవస్థకి నాంది పలికింది. స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తుంది. డైట్ మెస్ చార్జీలు పెం చింది. మండల విద్యా అధికారులను నియమించింది. ఇలా సీఎం, మంత్రులు విద్యా వ్యవస్థపై పూర్తి స్థాయిలో దృష్టి ఉంచడం మంచి పరిణామం. ఇటీవల టీచర్ల ప్రమోషన్ల ద్వారా ఏర్పడిన ఖాళీలు, పదవీ విరమణ ద్వారా ఏర్పడిన ఖాళీలు కలిపి మరొక 15 వేల ఖాళీలు ఉన్నాయి. జాబ్ క్యాలెండర్ ప్రకారం, ఫిబ్రవరి లేదా మార్చి నెలలో మరొక డీఎస్సీ జారీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకై మరోసారి టెట్ నోటిఫికేషన్ సైతం జారీ చేశారు.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత గత 10 సంవత్సరాల్లో ఒకే ఒక్క డీఎస్సి 2017 (టీఆర్టి) ద్వారా 8792 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసింది. అదీ కూడా తప్పనిసరి పరిస్థితుల్లో జారీ చేసింది. ఆ తర్వాత అభ్యర్థులు 2021 నుంచి అనేక ఆందోళనలు చేస్తే అసెంబ్లీ ఎన్నికల ముందు 5089 అరకొర పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఎన్నికల్లో ప్రభుత్వం మారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతోనే అభ్యర్థులు ఒత్తిడి చేయగానే లోక్‌సభ ఎన్నికల ముందు పాత నోటిఫికేషన్ రద్దు చేసి 11,062 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసి పరీక్షలు నిర్వహించి ఫలితాల వెల్లడి నియామక ప్రక్రియ రికార్డ్ సమయంలో పూర్తి చేసింది. ప్రస్తుతం ఉన్న టీచర్లలో ఎక్కువమంది 40 సంవత్సరాల లోపే ఉన్నారు.. వారు ఉద్యోగం బాధ్యతగా వ్యవహరించి తమ సొంత పిల్లలకు ఏ రకమైన విద్య అందించాలి. వారు ఉపాధ్యాయ సంఘాలు టీచర్ల సమస్యలపైనే డిమాండ్స్ కాకుండా విద్యార్థులు భవిష్యత్‌కి కొత్త బాటలు వేయాలి. అందులో భాగంగా తమ డిమాండ్స్ ఉండాలి.. ఇప్పుడు ఏ విధంగా అయితే త్వరితగతిన ఖాళీలు భర్తీ చేసారో ప్రతిసారీ అలాగే నియామక ప్రక్రియ పూర్తి చేయాలి. ప్రభుత్వ బడులకు మళ్లీ పూర్వ వైభవం రావాలని ఆ దిశగా ప్రభుత్వం, టీచర్లు అడుగులు వేయాలని ఆశిద్దాం..

# ప్రమాణాల పాటింపుపై ప్రభుత్వాలు దృష్టి సారించాలి

వస్తువులన్నింటికీ నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలని నిబంధనలు ఉన్నా, సర్వం నాసిరకం అవుతున్న నేటి పరిస్థితులలో ప్రభుత్వాలు ప్రతి వస్తువు నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. ప్రపంచ లేదా అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాల దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబర్ 9న నిర్వహించ బడుతుంది. నవంబర్ 9, 1989 న ప్రపంచంలో మొదటి సారిగా ఈ దినం జరుపుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అంతర్జాతీయ ప్రమాణ సంస్థలు తమతమ దేశాలలో ప్రమాణాలను నిర్ణయించిన సందర్భంగా ఈ దినోత్సవాన్ని జరుపు కుంటారు. అమెరికన్ సొసైటీ ఆఫ్ మెకానికల్ ఇంజనీర్స్ (ఏఎస్ఎంఈ), ఇంటర్నేషనల్ ఎలక్ట్రోటెక్నికల్ కమిషన్ (ఐఈసీ), ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ (ఐఎస్ఓ), ఇంటర్నేషనల్ టెలి కమ్యూనికేషన్ యూనియన్ (ఐటీయు), ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్స్ (ఐఈఈఈ), ఇంటర్నెట్ ఇంజనీరింగ్ టాస్క్ ఫోర్స్ (ఐఈటీఎఫ్) వంటి ప్రమాణాల అభివృద్ధి సంస్థలలో వినియోగ దారులు, నియంత్రకాలు, పరిశ్రమలలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు నాణ్యతా ప్రామాణీకరణ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం ఈ దిన ఉద్దేశ్యం. వేలాది మంది నిపుణుల కృషిని గుర్తు చేస్తూ జరుపు కుంటారు. 1946, అక్టోబరు 14న లండన్‌లో జరిగిన సమావేశంలో 25 దేశాల ప్రతినిధులు పాల్గొని వినియోగ దారులకు ప్రామాణికమైన, నాణ్యమైన వస్తు ఉత్పత్తులను అందించేందుకు అంతర్జాతీయ ప్రమాణిక సంస్థను ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించారు. ఒక సంవత్సరం తరువాత అంతర్జాతీయ ప్రమాణిక సంస్థ ఏర్పాటైంది. ప్రస్తుతం ఈ సంస్థలో 125 సభ్యదేశాలు ఉన్నాయి. ప్రామాణీకరణ యొక్క ప్రాముఖ్యత గురించి పరిశ్రమలు, వినియోగ దారులలో అవగాహన పెంచే కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలోని జాతీయ సంస్థలు వేరువేరు రోజుల్లో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయి. 2014లో యునైటెడ్ స్టేట్స్ 2014, అక్టోబరు 23న ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని నిర్వహించింది.

కెనడా దేశపు జాతీయ అక్రెడిటేషన్ బాడీ అయిన స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ కెనడా (ఎస్.సి.సి) అంతర్జాతీయ సంస్థలతో కలిసి ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని జరుపుకుంటుంది. 2012లో స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ కెనడా అక్టోబరు 12 శుక్రవారం రోజున ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని జరుపుకుంది. 1947లో భారతదేశంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ చట్టాన్ని ఆమోదించి బ్యూరోను ఒక శాసన బద్ధమైనా సంస్థగా మార్చారు. అప్పటి నుంచే ఐ.ఎస్ .ఐ ముద్ర ప్రకటితమైంది. ఈ ముద్ర గల వస్తువులు నాణ్యత కలిగినది. 1947లో భారతీయ ప్రమాణాల సంస్థ మొదటి రెండు విభాగాలను ఏర్పాటు చేసింది. ఒకటి బట్టలకు, రెండవది ఇంజనీరింగ్‌కు సబంధించినది. ఈ సంస్థ నిర్ణయించిన తొలి ప్రమాణం ఏమిటో తెలుసా, మన జాతీయ పతాకం ఎంత పొడవు, వెడల్పు ఉండాలన్నది ఈ సంస్థ నిర్ణయించింది. 1951లో ఆనాటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ సంస్థ కార్యాలయంలో స్వీకరించారు. అంతే కాదు మెట్రిక్ విధానాన్ని దేశంలో 1955లో ప్రవేశ పెట్టారు. తర్వాత తూనికలు, కొలతల పరిమాణాన్ని చట్టాన్ని ఆమోదించింది. కాలక్రమంలో టెలి కమ్యూని కేషన్స్ టీకాలు, నూనెగింజలు, త్రాగునీరు, పాడి పరిశ్రమ వంటివి కూడా ఈ సంస్థ పరిధిలోకి చేర్చారు. ఐఎస్ఐ మార్కు సంస్థ అనుమతి లేనిదే ఎవరూ వాడకూడదు. అన్ని సాంకేతిక పరీక్షలు, తనిఖీలు నిర్వహించిన దరిమిలా ఒక సంవత్సరానికి ఐఎస్ఐ లైసెన్స్ ఇస్తుంది. ప్రతీ సంవత్సరం రెన్యువల్ చేసుకోవాలి.

ప్రమాణాలు నిర్ణయించడానికి ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ ప్రమాణ సంస్థలు ఈ రోజునే ప్రారంభించాయి.

# బడుగుల ఆశా దీపం

భారత దేశవ్యాప్తంగా బలహీన వర్గాల ప్రజలకు ఉచిత న్యాయ సేవలు అందించడంతో పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనే సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం చేసిన లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆక్ట్ 1987 తీసుకురావడం జరిగింది. ఈ చట్టం 09 నవంబర్ 1995 నుంచి అమలులోకి రావడంతో ఆ రోజు ప్రత్యేకతను గుర్తించిన ప్రభుత్వం ప్రతి ఏట 09 నవంబర్‌న "జాతీయ న్యాయ సేవల దినం లేదా నేషనల్ లీగల్ సర్వీసెస్ డే" పాటించడం ఆనవాయితీగా మారింది. ఈ చట్టం ద్వారా జాతీయ స్థాయిలో "నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ లేదా జాతీయ న్యాయ సేవల అథారిటీ, రాష్ట్ర స్థాయిలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నాయకత్వంలో "రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ(స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ)", జిల్లా స్థాయిలో "జిల్లా న్యాయ సేవల అథారిటీ(డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ)" ఆయా ప్రాంతాల బడుగు బలహీన వర్గాలకు ఉచితంగా న్యాయ సేవలు అందిస్తూనే అవగాహన కార్యక్రమాలను నిర్వహించుట జరుగుతున్నది.

న్యాయ దేవత, చట్టం ముందు అందరూ సమానమే. ఉన్న వారికి ఒక న్యాయం, లేని వారికి మరో న్యాయం అందుకున్న అకాలమిది. చేసే వారికి తగు శిక్షలు తక్షణమే పడాలి. న్యాయం కావాలని కోర్టులో కేసులు పట్టడం చాలా ఖర్చుతో కూడుకున్న అంశం అని మనందరికీ తెలుసు. న్యాయం కోసం కోర్టు మెట్లు ఎక్కలేదని నిరుపేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉచితంగా న్యాయం అందించడం, న్యాయ సంబంధ అవగాహనలు నిర్వహించడం, మైనారిటీ/ఎస్‌సి/ఎస్టీ/ మహిళలు/పిల్లలు/మానవ అక్రమ రవాణా విషవలలో చిక్కిన వారికి ఉచితంగా న్యాయ సేవలు లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా అందించడం జరుగుతోంది. న్యాయ హక్కుల పట్ల సరైన అవగాహన లేని సమాజంలో మనం ఉన్నాం. పేదలకు సహితం న్యాయమైన హక్కులు అనుభవించే అవకాశం ఇవ్వడమే న్యాయ సేవల అథారిటీ లక్ష్యంగా తీసుకోబడింది. క్షేత్ర స్థాయిలో లోక్ అదాలత్‌లను నిర్వహిస్తూ, సమస్యలకు పరిష్కారాలు అక్కడికక్కడే అందించే ప్రయత్నాలు ఈ అథారిటీల ద్వారా జరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా సుప్రీమ్ కోర్టు స్థాయిలో నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, హైకోర్టుల పరిధిలో 39 హైకోర్టు లీగల్ సర్వీసెస్ అథారిటీలు, 37 స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీలు, 673 డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీలు, 2465 తాలూకా స్థాయి లీగల్ సర్వీసెస్ అథారిటీలు ఉచిత న్యాయ సేవలను బలహీన వర్గాలకు అందిస్తున్నాయి. లీగల్ సర్వీసెస్ అథారిటీల ద్వారా ఉచిత న్యాయ సేవలు, లీగల్ రైట్స్ పట్ల అవగాహనలు, న్యాయన్ని వేగంగా అందించడం, పేదలకు న్యాయ సేవలు అందుబాటులోకి రావడం, కోర్టు మెట్లు ఎక్కకుండానే న్యాయం పొందగలగడం, లోక్ అదాలత్‌లను నిర్వహించి సత్వరమే కేసులను పరిష్కరించడం లాంటి మహత్తర కార్యాలను న్యాయ సేవల అథారిటీలు నిర్వహిస్తున్నాయి. అందరికీ సరైన న్యాయం సమానంగా అందాలి. ఆర్థికంగా చితికిన బడుగుల చెంతకు న్యాయ సేవలు ఉచితంగా అందించబడాలి.

# 6 గ్యారంటీల అమలులో ఆటోలను మరచిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చలో హనుమకొండకు పిలుపునిచ్చిన ఆటో కార్మికులు

**ప్రజా పాలనలో పీకల లోతు కష్టాల్లో ఆటో కార్మికులు**

**మహాలక్ష్మి పథకంతో రోడ్డున వడ్డ ఆటో కార్మికులు పట్టించుకోని ప్రభుత్వం ఆత్మహత్యలే శరణ్యమంటున్న ఆటోవాలాలు**



కమలాపూర్ నవంబర్ 8 (వుదయం ప్రతినిధి) రోజు ఆటో నడిపితే గాని కుటుంబం గడవని ఆటో కార్మికులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు రేక్కాడితే కానీ డొక్కాడని ఆటో కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఆటో కార్మికులకు సంవత్సరానికి 12000 రూపాయలు ఇస్తామని చెప్పి 12 నెలలు గడుస్తున్న కాంగ్రెస్ ఆ మాటే మరిచిపోయింది రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ప్రజా పాలనలో భాగంగా మొట్టమొదటి హామీ మహాలక్ష్మి పథకం ద్వారా తెలంగాణ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడంతో ఆటో కార్మికులు ఒక్కసారిగా దిక్కుతోచని స్థితిలో పడ్డారు ఏ ఒక్క ఆటో డ్రైవర్ ను పలకరించిన ఉచిత ప్రయాణంతో పూర్తిగా ఉపాధి కోల్పోయామని రోజుకు 200 కూడా సంపాదించలేకపోతున్నామని ఫైనాన్స్ లు కట్టలేక బ్యాంకు కిస్తీలు కట్టలేక పోతున్నామని ఇల్లు గడవడం కూడా కష్టంగా ఉందని ఇటు ఇంటి అద్దెలు కట్టలేక అటు బ్యాంకు కిస్తీలు కట్టలేక నానా ఇబ్బందులు పడుతున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మాకు న్యాయం జరుగుతుంది అనుకుంటే మా ఆటో కార్మికుల పొట్ట కొట్టిందని వాపోయారు మహిళలకు ఉచిత ప్రయాణంతో మా జీవనోపాధిని పూర్తిగా కోల్పోయామని ఆవేదన చెందుతున్నారు మగవారు టూవీలర్ లేదా సొంత వాహనాల్లో ప్రయాణిస్తారని ఆటోలు పూర్తిగా ఆడవారి ప్రయాణం మీదనే ఆధారపడి ఉండేదని ఆడవారందరూ ఉచిత బస్సులలో ప్రయాణం చేయడంతో మా ఆటోలకు పూర్తిగా గిరాకీ దెబ్బతిన్నదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత ప్రభుత్వంలో ఎలాంటి పోలీసుల వేధింపులు లేవని కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ట్రాఫిక్ పోలీసుల వేధింపులు పెరగాయని వాపోయారు బ్రతకడమే కష్టంగా ఉన్న మాకు ట్రాఫిక్ పోలీసుల వేధింపులు పెడితే ఇక ఆత్మహత్యలు శరణ్యమని తెలిపారు తక్షణమే రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ స్పందించి తెలంగాణ రాష్ట్ర ఆటో కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని కోరుకుంటున్నామని కమలాపూర్ ఆటో కార్మికులు వేడుకుంటున్నారు ఆటో కార్మికులకు ఇస్తామన్న 12 వేల రూపాయలు సరిపోవని నెలకు 5000 రూపాయల చొప్పున ప్రభుత్వమే ఇవ్వాలని ప్రమాదవశాత్తు కార్మికులు చనిపోతే 10 లక్షల రూపాయల ప్రమాద బీమా ఇన్సూరెన్స్ కల్పించాలని ఆటో కార్మికులకు హెల్త్ కార్డులు ఇప్పించాలని వారు కోరారు ప్రతి సంవత్సరం ఆటోకు కట్టే ఇన్సూరెన్స్ కూడా ప్రభుత్వమే అందించాలని అన్నారు ఇప్పటికైనా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి తమను ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని వేడుకుంటున్నామని చెప్పారు

**చలో హనుమకొండ ప్రథమ మహాసభను జయప్రదం చేయాలి**

జిల్లా ఆటో డ్రైవర్ల సంఘం నవంబర్ 17 = 2024 రోజున ఏఐటీయూసీ నాయకత్వంలో ఆటో డ్రైవర్ల సమస్యలపై ఎదిరించి పోరాడే అందుకు ఆటో కార్మికులంత చలో హనుమకొండకు కదలి రావాలని పిలుపునిచ్చారు కమలాపూర్ బస్టాండ్ లో ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు సారంగపాణి మరియు కార్యదర్శి జక్కు రాజు గౌడ్ గారి ఆధ్వర్యంలో ఆటో యూనియన్ అధ్యక్షులు కోనూరు రవి మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చుకోవడం కొరకు కార్మికులంత ఒక్కటై హనుమకొండలోని ఏఐటీయూసీ కార్యాలయం ఏకశిలా పార్కు దగ్గర జరగబోయే మహాసభను కార్మికులంత విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో దుంద్ర బాబు అంకుశావళి మేడిపల్లి రాజు దుంద్ర రాజు బిక్షపతి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

## ఆంజనేయ స్వామి దేవాలయంలో టెండర్ స్థానికంగా నిర్వహించాలి

**ఊరుకొండ పేట మాజీ వార్డ్ సభ్యులుతెరాస సీనియర్ నాయకులు జంగయ్య**



ఊర్కొండ ,నవంబర్08(వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా. ఊరుకొండ మండలం. ఈరోజు ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం జరిగే టెండర్ల గుడిలోని నిర్వహించేవారు కానీ టెండర్లు గుడి దగ్గర జరగకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారు. గుడి దగ్గర తప్పులు చేసినందుకు గాను గ్రామ ప్రజలు ప్రశ్నిస్తారని ముందుగానే ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నట్టు అనిపిస్తుంది. ఎందుకు ఈ విధంగా చేస్తున్నారు స్థానిక నాయకులు గ్రామ ప్రజలు యువకులు పెద్దలు అందరూ కలిసి ఈ విషయం ఎమ్మెల్యే దృష్టి తీసుకెళ్లాలని. ఈ విషయంపై ఎమ్మెల్యే స్పందించే విధంగా చూడాలని గ్రామ ప్రజలు స్థానిక నాయకులు యువకులు ప్రజలు కోరుతున్నారు. గుడి టెండర్లు ఊరుకొండ పేట శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం లోనే టెండర్ల పక్రియ జరిపించాలని. స్థానిక ఎమ్మెల్యేను కోరడం జరిగింది. ఉరుకొండ పేట మాజీ వార్డ్ సభ్యులు తెరాస జంగయ్య. భక్తులు మరియు గ్రామ ప్రజలు యువకులు కూడా కోరడం జరిగింది.

## ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి పాదయాత్ర ను అడ్డుకోవడానికి వెళ్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు



యాదాద్రి భువనగిరి/నవంబర్ 08 వుదయం పతినిధి :- మోత్కూర్ మండలం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి పాదయాత్ర ను వలిగొండలో అడ్డుకోవడానికి వెళ్తున్న మోత్కూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేసి మోత్కూర్ పోలీస్ స్టేషన్ తరలించారు అరెస్ట్ అయిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు పొన్నె బోయిన రమేష్ పట్టణ పార్టీ అధ్యక్షులు జంగ శీను మాజీ మార్కెట్ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్ చతరాశి వెంకన్న అన్నందాస్ విద్యాసాగర్ కూరెళ్ల రమేష్ చుక్క అశోక్ తదితరులు ఉన్నారు..

# పేద ప్రజలకి అండగా ఎర్రజెండా

**అణచివేతలు దోపిడీ పీడన ఉన్నంతకాలం ఉద్యమాలు ఉంటాయి**

**ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం**

**సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు**




కొత్తగూడ నవంబర్ 08(వుదయం ప్రతినిధి ):నవంబర్ 1 నుండి 9 వరకు జరుగు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా నవంబర్ 7 న రాత్రి పాకాల కొత్తగూడ మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ గంగారం గూడూరు సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక బహిరంగ సభను ఎస్ డి ఎల్ సి కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం అధ్యక్షతన నిర్వహించారు.బహిరంగ సభకు ముందు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య దప్పుదళం, గొంగడి నృత్యాలతో కొత్తగూడా పురవీధులలో భారీ ప్రజాప్రదర్శన నిర్వహించి అమరుడు కామ్రేడ్ కృష్ణ స్మారక స్తూపం పై బూర్కా వెంకటయ్య సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు జెండా ఆవిష్కరించి భారత విప్లవ ఉద్యమంలో రక్త తర్పణ చేసి అమరులైన వీరులందరికీ సభ రెండు నిమిషాలు మౌనం పాటించి విప్లవ జోహార్లు నివాళులు అర్పించింది తదనంతరం అమరవీరులను స్మరిస్తూ అరుణోదయ కళాకారులు అమరుల స్మృతి గీతాలను ఆలపించారుఈ యొక్క బహిరంగ సభకు ముఖ్య వక్తగా విచ్చేసిన కామ్రేడ్ సాధినేని వెంకటేశ్వరరావు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత హిందూ మతోన్మాద ఫాసిస్టు దాడులు రోజురోజుకు పెరుగుతూ కులం మతం పేరుతో ప్రజల మధ్య వైశ్యామ్యాలు సృష్టిస్తూ భారతదేశంలో ఉన్న ఖనిజ సంపదలను, వనరులను, ప్రభుత్వ ఆస్తులను ఆదివాసి గిరిజన చట్టాలను, కార్మిక హక్కులను కాళరాస్తు పౌర ప్రజాస్వామ్య హక్కులను తుంగలో తొక్కుతూ రాజ్యాంగానికి భిన్నంగా పరిపాలన కొనసాగిస్తూ భారత దేశ సంపద మొత్తాన్ని విదేశీ భౌల జాతి కంపెనీలకు బడా కార్పొరేట్లకు సామ్రాజ్యమాత మల్టీనేషన్ కంపెనీలకు దారా దత్తం చేస్తున్నారని అన్నారు.

వీటన్నింటినీ ప్రశ్నించిన వారిని అక్రమ కేసులు బనాయిస్తూ అర్బన్ నక్సలైట్ల పేరుతో ఉపకేసులను బనాయిస్తూ ప్రశ్నించిన ప్రతి గొంతు పైన ఉక్కు పాదం మోపుతున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను అమల్పర్చడంలో జాప్యం చేస్తూ విద్య ఉద్యోగ ఉపాధి రంగాలలో నోటిఫికేషన్ ఇవ్వకుండా హైడ్రా పేరుతో ప్రజలను ఆగమాగం చేస్తూ అభివృద్ధి పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ వ్యక్తిగతంగా వాళ్ళ ఆదాయాన్ని పెంచుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారని వారు అన్నారు. అందుకే పాలకవర్గలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో అమరులైన వీరుల ఆశయాల బాటల్లో పయనిస్తూ ప్రజా ఉద్యమ పోరాటాలను తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. అంతిమంగా అణచివేతలు దోపిడీ పీడన ఉన్నంతకాలం ఉద్యమాలు ఉంటాయని వారు అన్నారు. ఈ యొక్క బహిరంగ సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవు నూరి మధు, పార్టీ జిల్లా కార్యదర్శి గౌవిని ఐలయ్య, రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య, ఏరియా కమిటీ నాయకులు జె సీతారామయ్య, జిల్లా నాయకులుబండి కోటేశ్వరరావు, బూర్కా వెంకటయ్య, ఆగబోయిన నర్సక్క, అమరుడు కామ్రేడ్ గణేష్ జీవిత సహచరి తోలేం నిర్మల, వజ్జ సమ్మక్క, ఊకే పద్మ, సువర్ణపాక పుల్లక్క,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కొత్తగూడ మాజీ జెడ్పిటిసి, యాదగిరి యుగంధర్, యాప వెంకటయ్య, గట్టు సురేందర్, గజ్జి సోమన్న, పసునూరి రాజమల్లు, పిడిఎస్ యూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బోనగిరి మధు, పొడపంగి, నాగరాజు, నేతకాని రాకేష్, తారాచంద్, చారి హరీష్, మంగన్న. తదితరులు పాల్గొన్నారు.కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక బహిరంగ సభ విజయవంతనికై సహకరించిన గౌరవ పాత్రికేయ మిత్రులకు, ఆర్థికంగా హార్దికంగా సహకరించిన కొత్తగూడ మండల వర్తక వాణిజ్య వ్యాపార సంస్థల యాజమాన్యాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరు నాఉద్యమ అభినందనలు తెలియచేస్తున్నాం అని తెలిపారు.

## సిఎం రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని



హనుమకొండ, నవంబర్ 08(వుదయం జిల్లా ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్బంగా హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాసిపేట 1 గని పై ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు.



కాసిపేట 1 గని పై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి 55 వ జన్మదిన వేడుకల ను ఘనంగా జరుపుకున్నరు ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు కాసిపేట గని ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా టపాకాయలు బాణ సంచులు పేల్చి ఘనంగా వేడుకలను నిర్వహించారు అనంతరం కేక్ ను మందమర్రి ఏరియా ఉపాధ్యక్షులు దేవి భూమయ్య, బన్న లక్ష్మన్ దాస్, సీనియర్ ఉద్యోగి తిరుపతి కట్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రజా ప్రభుత్వం సుసంపన్నమైన పాలనను అందిస్తుందని,ఉద్యోగుల కు అండగా ఉంటుందని దేవి భూమయ్య ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ అన్నారు. బన్న లక్ష్మన్ దాస్ మాట్లాడుతూ దుర్మార్గపు పాలనను అంతం చేసి ప్రజల పాలన తీసుకు రావడం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పాత్ర కీలకమని అన్నారు. సంవత్సర కాలంలోనే అనేక హామీలను నెరవేర్చడం జరిగిందని,ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు మెరుగుపరిచారని అన్నారు. ఈ కార్యక్రమం లో మందమరి ఏరియా వైస్ ప్రెసిడెంట్ దేవి భూమయ్య సీనియర్ నాయకులు బన్నా లక్ష్మణ్ దాస్ ఈదునూరి బాపు, సొగాలకన్నయ్య, ఎర్రవల్లి శంకర్, పూస రాజేష్, రాజ్ కుమార్, శ్రీకాంత్ పాండే , బాల్త శీను, తిరుపతి ,సంపతి మహేష్ , ధరణి సాయి, రాజ్ కుమార్ కార్మికులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



శాయంపేట 08 (వుదయం ప్రతినిధి) శాయంపేట మండల కేంద్రంలోని మైలారం గ్రామంలో ఏనుగుల సుధాకర్ కుమార్తె వివాహానికి హాజరై ఆశీర్వదించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్రసత్యనారాయణ రావు మరియుమాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి మరియు మున్నూరు కాపుసంఘం మండల అధ్యక్షులు జక్కుల రఘు పంచగిరి నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థిని ఉత్తమ ప్రతిభ

8నవంబర్ 2024 నిర్మల్ జిల్లా (వుదయం ప్రతినిధి)



నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక చాణక్య హై స్కూల్ లో 8వ తరగతి చదువుచున్న బి.సుకన్య ఎలిజబెత్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో గత నెల 23 నుండి 25 వరకు జోగులాంబ గద్వాల జిల్లాలో అండర్ 17,59 కేజీల విభాగంలో రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచి మూడవ స్థానంలో కాంస్య పథకాన్ని సాధించింది. ఇంతటి అపార ప్రతిభను కనబరిచిన సుకన్యను పాఠశాల డైరెక్టర్లు సి హెచ్ వెంకట్ రెడ్డి, టి. ప్రమోద్ రావు, ప్రిన్సిపాల్ ఎ. హరీష్ కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

## పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు గోడిశాల రామనాధం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు



పినపాక నియోజకవర్గం ,నవంబర్08(వుదయం ప్రతినిధి): తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నాయకుడు..నియంతత్వపు సంకెళ్ళను తెంచి, తెలంగాణ పునర్నిర్మాణాన్ని గాంచిన జననాయకుడు సిఎం రేవంత్ రెడ్డి ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం,

ఈ బయ్యారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లొ పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది..

ఈ సందర్భంగా .

ఈ సందర్భంగా రామనాథం మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధి ప్రదాత, ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుఖ సంతోషాలతో ఉండి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు..తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం రైతుల కోసం రైతు రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్, నిరుద్యోగ ఉద్యోగాలు వంటి చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న గొప్ప ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు.

.అదేవిధంగా రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారంగా సీఎం రేవంత్ రెడ్డి సారాధ్యంలో ప్రతి ఒక్క హామీలు నెరవేరుతాయి అన్నారు.. ఈ కార్యక్రమంలోమాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు, మహిళలు, యువకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## సత్య ప్రీతి

సత్యాన్వేషణ నిజ నిర్ధారణ
సత్య ప్రచురణ, సత్య ప్రచారం ప్రసారం
ఒక ప్రాణాంతక వ్యామోహం
అనురక్తి ఆబంధము ప్రీతి
పెక్కువ, ప్రశ్రయము, ప్రియత్వము,
సంప్రీతి, సౌభాగ్యము, సౌహార్దము, స్మరము, హార్దము, హృచ్ఛయము.
పట్టిన వారికి అదే ప్రాణవాయువు
అది లేక జీవించజాలరు
ప్రాణ త్యాగానికి సిద్ధం
సత్య త్యాగానికి కాదు
సర్వ శిక్షలకు సంసిద్ధము
విషపాన శిక్షకు సరేనన్న సోక్రటీస్
సత్యసాధన త్యజింపుకు వ్యతిరేకం
విషముతో నిధనము కానీ
సత్యమే అమరము నిత్యము
సోక్రటీస్కి కలిగిన నష్టమేమిటి?
ఆ మూరు?లకు జరిగిన ప్రాపణము ఏది?

సీతా రామ రాజు సనపల

## నవంబర్ 10న ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్ - 13 చదరంగం ఎంపిక పోటీలు.

వరంగల్ వెస్ట్, నవంబర్ 8(వుదయం విలేఖరి) :తెలంగాణ చెస్ అసోసియేషన్ సహకారంతో వరంగల్ జిల్లా చదరంగ సమైక్య ఆధ్వర్యంలో ఈ నెల 10న అనుమకొండలో పబ్లిక్ గార్డెన్ ఎదురుగా ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానం నందు , బాలబాలికలకు ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్ 13 చదరంగం ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి కన్నా ఒక ప్రకటన లో తెలిపారు ఒకటి జనవరి 2011 మరియు ఆ తర్వాత జన్మించిన వారు ఈ క్రీడా పోటీలకు అర్హులు అని తెలిపారు , బాలబాలికలకు వేరువేరుగా పోటీలు నిర్వహించి ,ఇందులో గెలుపొందిన బాలురు నలుగురు , బాలికలు నలుగురిని, డిసెంబర్లో హైదరాబాద్లో జరిగే పోటీలో పాల్గొంటారని తెలిపారు, మరియు పాల్గొన్న ప్రతి క్రీడాకారులకు ప్రశంసా పత్రాలు, మరియు మెడల్స్, చెస్ బోర్డ్ మరియు జనన ధ్రువీకరణ పత్రము తమ వెంట తీసుకురావలసిందిగా సూచించారు, అదేవిధంగా సాయంత్రం ఏడు గంటలకు తమ పేర్లు నమోదు కొరకు శనివారం సాయంత్రం 7 వరకు తమ పేర్లు నమోదు చేసుకోవడానికి తెలిపారు మరిన్ని వివరములకు 9059522986 లో సంప్రదించవటిని తెలిపారు

## వివిధ వార్డులలో విద్యుత్తు స్తంభాలను ఏర్పాటు చేయాలి

**విద్యుత్ శాఖ ఏఈ కి వినత పత్రం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు**



అలంపూర్ నవంబర్ 8 (వుదయం ప్రతినిధి) జోగులంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో వివిధ వార్డులలో టీచర్స్ కాలనీ, దేవనగర్, భరత నగర్, గాజులపేట, మైలోని గద్ద మొదలగు కాలనీలలో గత కొన్ని సంవత్సరాల కాలం నుంచి విద్యుత్తు స్తంభాలు వీధి దీపాలు లేక అంధకారంలో ప్రజలు భయం ఆందోళనలకు గురవుతున్నారు. రాత్రి వేళలో ప్రజలు బయటకు వస్తే పాములు, తేళ్లు మొదలగు విష కీటకాలు ప్రజలకు హాని కలిగిస్తున్నాయి. అందువల్ల వార్డులలో విద్యుత్తు వీధి స్తంభాలను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారి ఏఈ కి వినత పత్రం అందజేశారు. దీనికి వారు సానుకూలంగా స్పందిస్తూ త్వరలో వివిధ వార్డులలో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు నేశ వెంకటేష్, అయిజ బిఆర్ఎస్వి టౌన్ ప్రెసిడెంట్, అయిజ మండల బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు మాల వీరేష్, ఐజ మండల బిఆర్ఎస్వి అధ్యక్షుడు మత్తళి, బి ఆర్ ఎస్ నాయకులు రామకృష్ణ, శంకర్, మల్లేష్, రంగస్వామి, శ్రీనివాసులు, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల తిరుపతి తరహాలో యాదగిరిగుట్టకు బోర్డు ఏర్పాటు

- యాదగిరిగుట్ట దేవాలయానికి సంబంధించిన భూసేకరణ సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలి
- సివిల్ పనులు పూర్తి చేయాలి
- గుడి ప్రాశస్త్యం దెబ్బతినకుండా సాంప్రదాయానికి సంబంధించిన అన్ని పనులు చేపట్టాలి
- నవంబర్ 15 న యాదగిరిగుట్ట దేవాలయానికి సంబంధించి సమగ్ర ప్రణాళిక తో మరో సమావేశం
- రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనులుల రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశం





ఉమ్మడి నల్లగొండ నవంబర్ 08(వుదయం ప్రతినిధి): తిరుమల తిరుపతి దేవస్థానం మాదిరిగానే యాదగిరిగుట్ట దేవాలయానికి బోర్డు ఏర్పాటు కు ప్రతిపాదనలు రూపొందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి తన జన్మదినం సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, పూజారులు, వేద పండితులు రాష్ట్ర ముఖ్యమంత్రి కి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి యాదగిరిగుట్ట పైనే ఉన్న ప్రసిడెన్షియల్ సూట్ లో యాదగిరిగుట్ట దేవాలయ అభివృద్ధిపై యదగిరి గుట్ట టెంపుల్ డెవలప్ మెంట్ అథారిటీ అధికారులు, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతకుమారి, ఆర్ అండ్ బి, దేవాదాయ, ఇంజనీరింగ్, తదితర శాఖల రాష్ట్ర సీనియర్ అధికారులు, జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో సమీక్షించారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి దేవాలయానికి సంబంధించి చేపట్టిన పనులు, ఇంకా పెండింగ్ లో ఉన్న పనులు, చెల్లింపులు తదితర అన్ని అంశాలను అడిగి తెలుసుకున్నారు. కాగా యాదగిరిగుట్ట దేవాలయ అభివృద్ధి అథారిటీ వైస్ చైర్మన్ కిషన్ రావు యాదగిరి గుట్ట దేవాలయ అభివృద్ధికి చేసిన పనులు, పెండింగ్ లో ఉన్న పనులు,ఖర్చు,భవిష్యత్ ప్రణాళిక తదితర అంశాల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ యాదగిరిగుట్ట దేవాలయ చైర్మన్ పదవికి గౌరవాన్ని పెంచే విధంగా ప్రాధాన్యతనివ్వాలని,యాదగిరి గుట్టకు తిరుపతి లాగే ఒక బోర్డును ఏర్పాటు చేయాలని, గోశాలను బెస్ట్ మోడల్ గోశాలగా అభివృద్ధి చేయాలని, భక్తులు గోవులను, గోశాల అభివృద్ధిని దత్తత తీసుకునే విధంగా ప్రత్యేకించి ఒక యాప్ ఏర్పాటు చేయాలని, యాదగిరిగుట్టకు సంబంధించిన టెంపుల్ కమిటీ, ఇతర కమిటీలను పునర్నిర్మించాలని, గోసంరక్షణకు ఒక పాలసీని ప్రత్యేకంగా రూపొందించాలని, యాదగిరిగుట్టలో ఒకరోజు నిద్ర చేయడం భక్తులకు ఆనవాయితిగా వస్తున్న ఆచారమని, దానికి ప్రాధాన్యతనిస్తూ ప్రణాళిక రూపొందించాలని, కేశఖండన, నిద్ర చేసేందుకు దేవాలయ ఆగమశాస్త్ర ప్రకారం భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా వీటన్నిటిపై సమగ్ర నివేదిక తయారు చేయాలని ఆదేశించారు.నిధుల కోసం చిన్న చిన్న పనులు పెండింగ్ లో ఉంచకుండా, నూరు శాతం పనులు పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించి నవంబర్ 15లోగా దేవాలయానికి సంబంధించిన అన్ని అంశాలతో సమీక్షకు రావాలని అధికారులను ఆదేశించారు.ఈ విషయం పై ప్రధాన కార్యదర్శి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. ఆర్ అండ్ బి ,దేవాదాయ, తదితర ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ లు వెంటనే దేవాలయాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని, తాను మరోసారి దేవాలయాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేస్తానని, దేవాలయం అన్ని పనులకు సంబంధించి ఎక్కడైనా లోపాలు ఉన్నట్లయితే పూరించాలని, గుడి ,గుడి చుట్టూ ఉండే అన్ని అంశాలపై రాజీ పడేది లేదని అన్నారు.దేవాలయ భూసేకరణకు సంబంధించి అన్ని కేసులు క్లియర్ చేయాలని, అలాగే చెల్లింపులు సైతం చేయాలని, తదుపరి సివిల్ పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని, సాంప్రదాయానికి సంబంధించిన పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. కాగా యాదాద్రి భువనగిరి జిల్లా మెడికల్ కళాశాలకు మరికొంత స్థలం కావాలని, ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బీర్ల ఐలయ్య రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా, మెడికల్ కాలేజీని దేవాలయ పరిధి లో వచ్చే విధంగా ప్రణాళిక రూపొందించాలని, దీనిపై అధ్యయనం చేసి ఒక నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇకపై అన్ని అంశాలలో యాదాద్రి స్థానంలో యాదగిరిగుట్ట అని కనిపించాలని, ఆన్లైన్, ఉత్తర ప్రత్యుత్తరాలు, దేవాలయానికి సంబంధించిన టికెట్లు అన్నింటి పై యాదగిరిగుట్ట అనే పదాన్ని వాడాలని ఆయన ఆదేశించారు. కాలేజీలో నిర్మాణానికి దాతల సహకారం తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో విమాన గోపురానికి బంగారు తాపడం, వేద పాఠశాల నిర్మాణం వంటి అంశాలపై ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమీక్ష లో షాపింగ్ కాంప్లెక్స్, వసతి గృహాల నిర్మాణం, కళ్యాణకట్ట ,పుష్కరిణి ,వసతి గృహాలు, అన్నప్రసాదం కాంప్లెక్స్, బస్టాండ్ , ప్రెసిడెన్షియల్ విల్లాస్, వసతి తదితర అంశాలపై సమీక్షించారు. రాష్ట్ర దేవాదాయ,అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ ,రాష్ట్ర వ్యవసాయ శాఖ, భువనగిరి జిల్లా ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, కుంభంపాటి అనిల్ కుమార్ రెడ్డి,బత్తుల లక్ష్మారెడ్డి, వేముల వీరేశం, ఎమ్మెల్సీలు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి, ప్రిన్సిపల్ సెక్రటరీలు దాన కిషోర్, శైలజ రామయ్యర్, శ్రీనివాసరాజు, భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, యాదగిరిగుట్ట దేవాలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ భాస్కరరావు, తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

## రైల్వే ఓవర్ బ్రిడ్జ్ పనులను పరిశీలించిన ఎంపీ

**-డిసెంబర్ లో ప్రజలకు అందుబాటులోకి రైల్వే ఓవర్ బ్రిడ్జి**
**-ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



రామకృష్ణాపూర్ / నవంబర్ 08(వుదయం ప్రతినిధి) క్యాతన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్, సంబంధిత అధికారులతో బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని డిసెంబర్ చివరిలోగా క్యాతన్ పల్లి పట్టణ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.

## తహసీల్దార్ కి వినతిపత్రం అందజేసిన షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాటసమితి




పినపాక నియోజకవర్గం ,నవంబర్08(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలందగావద్ద దళితులారా మేలుకొనండి! ఏకంకాండి . ప్రజాపాలన ప్రభుత్వంలో హక్కులు సాధించుకుందాం అని ఊరూరా జనచైతన్య యాత్రలు నిర్వహిస్తూ శాంతియుత ర్యాలీలతో మండల తహసీల్దార్ లకు వినతిపత్రాలను అందిస్తుందిషెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు సొంపెల్లి తిరుపతి ఆద్వర్యంలో శుక్రవారం నాడు భారీ ర్యాలీతో పినపాక మండల తహసీల్దార్ కార్యాలయాన్ని చేరుకొని తహసీల్దార్ అద్దంకి నరేష్ కి తమ సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దళితనాయకులు తహసీల్దార్ కు తమస్యలను విన్నవిస్తూ... రాష్ట్ర జనాభాలో 22 శాతం ఉన్న ఎస్సీ కులస్తులు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారన్నారు. వెనుకబడ్డ ఏజెన్సీ ప్రాంతంలో అభివృద్ధిలో వెనుకబడ్డది ఎస్సీ కులాలే అన్నారు. ఎస్సీ కులాలకు నివసించే ఇంటికి కరెంటు మీటర్ ఇవ్వాలన్నా ,ఇల్లు మంజూరు చేయాలన్నా నిబంధనల పేరుతో ఆంక్షలు పెట్టి అవమానిస్తున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారిన ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల స్థితిగతులు మారడం లేదన్నారు. భూమిలేని నిరుపేద ఎస్సీలకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రెండు ఎకరాల భూమి కొనుగోలు పథకం ఉన్నందున భూమి కొనుగోలు పథకం ఎస్సీ నిరుపేద కుటుంబాలకు అమలు చేయాలి. సింగరేణి, కెటిపిఎస్, బీటిపిఎస్ కర్మగారాల్లో ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల యువతి ,యువకులకు దామాషా ఆధారంగా ఉద్యోగ నియామకం కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల హామీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంబేద్కర్ అభయహస్తం రూ. 12 లక్షలు పథకం లో నిరుద్యోగులకు, నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఎస్సీ కులాల జనాభా పెరిగినందున ఎస్సీ కులాల రిజర్వేషన్ 20 శాతం పెంచి విద్యా ,ఉద్యోగ, ఉపాధి, రాజకీయంగా పేదలకు అవకాశాలు కల్పించాలని తహసీల్దార్ కి ఈ సందర్భంగా విన్నవించారు. షెడ్యూల్డ్ కులాల పోరాట సమితి నాయకులు విన్నవించిన సమస్యలపై తప్పక పైఅధికారులకు నివేదిక పంపుతానని తహసీల్దార్ నరేష్ హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాలపోరాట సమితి జిల్లా యువజన నాయకులు కృపాకర్,జిల్లా నాయకులు కుమ్మరి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి జాడి సుమన్, షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి మహిళా రాష్ట్ర నాయకురాలు జిమ్మిడి సడాలమ్మ, నేతకాని సంఘం జిల్లా నాయకులు జిమ్మిడి శివశంకర్, జాడి రాంబాబు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గద్దల వెంకటేశ్వర్లు, గుమాసు గోవర్ధన్, బొమ్మెర శ్రీనివాస్, కిరణ్, ఎస్సీ కులస్తులు పాల్గొన్నారు.

## 19 వ వార్డులో కులగణన సర్వే



రామకృష్ణాపూర్ /నవంబర్ 08 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే పురస్కరించుకొని క్యాతనపల్లి మున్సిపాలిటీ 19 వ వార్డులో కులగణన సర్వే ప్రారంభించిన క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ జంగం కళ, మున్సిపల్ కమిషనర్ రాజు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు కులగణన సర్వే ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని, సర్వే సిబ్బందికి వారు అడిగిన ప్రతి ఒక్క సమాచారాన్ని తెలియజేసి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సర్వేకు అన్ని విధాలుగా సహకరించవలసిందిగా క్యాతనపల్లి పుర ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో గోపు రాజ%శీ%, బోనగిరి రవీందర్, మహిళ నాయకురాళ్లు పుష్ప, సృజన, రాజేశ్వరి, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా లో అంతరాయం

కాగజ్ నగర్, నవంబర్8, (వుదయం ప్రతినిధి): "కాగజ్ నగర్ టౌన్" లోని 33/11 కెవి సబ్ స్టేషన్ల నెలవారి మరమ్మత్తుల కారణంగా శనివారం రోజున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఎఈ కమలాకర్ శుక్రవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా కోరుతున్నాం అని ఒక ప్రకటన లో పేర్కొన్నారు.

## ఘనంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..



కుత్బుల్లాపూర్, నవంబర్ 8,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలతో కలసి ముఖ్య మంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్, డా. అవిజె జేమ్స్, మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, బేకు శ్రీనివాస్, గడ్డం రాజేందర్ రెడ్డి, లాయక్, గణేష్, పెరికె శివ, పండరి, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, రాధాకృష్ణ, ఎన్ఎంసీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, పద్మ రావు, మైనారిటీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, ఎస్సి, ఎస్టీ సెల్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాలలను ఇంకెంతకాలం అణచివేస్తారు..?

**-మాల మహానాడు**
**రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్..**



ఎల్కతుర్తి నవంబర్ 8( వుదయం ప్రతి నిధి) ఎల్కతుర్తి: దళితులకు రాజ్యాంగ అధికారం దక్కకూడదనే కుట్రతోనే ఎస్సీలను ఏబిసిడి లుగా వర్గీకరిస్తూ మాలలను అణచివేస్తున్నారని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆరోపించారు.మాల మహానాడు పాదయాత్రలో భాగంగా శుక్రవారం ఎల్కతుర్తి మండలంలోకి పాదయాత్ర ప్రవేశించింది. బావు పేటలో స్థానిక మాల మహానాడు నాయకులు, మహిళలు మంగళహారతులతో మహాపాదయాత్రకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి వరకు సాగిన పాదయాత్ర అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పిల్లి సుధాకర్ పూలమాలలు వేసి మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగ ప్రధాని నరేంద్ర మోడీ కౌగిలిలో ఇరుక్కుని మనువాదుల ఏజెంట్ గా మారారని మండిపడ్డారు .ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ బద్ధంగా జరగలేదని న్యాయస్థానాలు మనువాదుల జేబు సంస్థలుగా మారాయని ఆయన విమర్శించారు. న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణ తీర్పు ఇచ్చిన వెంటనే రాష్ట్రంలో అమలు సాధ్యమా..?కాదా ..?అనే విషయాన్ని పరిశీలించకుండా వర్గీకరణను వెంటనే అమలు చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడానికి ఆయన తప్పుపట్టారు. ఏ రీతిన వర్గీకరణ చేపడతారో చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్రంలో మాలలు ,మాదిగలు జనాభా పరంగా సమానంగా ఉన్నారని, అయినా మాలలను తక్కువ చేసి చూపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీని, రాష్ట్రంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లను తరిమికొట్టేందుకు మాలల సిద్ధంగా ఉండాలని పిల్లి సుధాకర్ పిలుపునిచ్చారు. 38 రోజులపాటు 35 నియోజకవర్గాల మీదుగా వెయ్యి కిలోమీటర్ల పాదయాత్ర అనంతరం డిసెంబర్ 1న హైదరాబాద్ కు చేరుకుంటుందని హైదరాబాదులో నిర్వహించే మాలల సంగ్రామ యాత్రకు లక్షల మంది మాలలు, మాల ఉపకులాలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మర్రి వెంకటస్వామి, మాల మహానాడు నాయకులు మేడి అంజయ్య, దామెరసత్యం ,ఇరుకుల్ల యాదగిరి ,హన్మకొండ జిల్లా అధ్యక్షులు డబ్బ రవి, వెంకటస్వామి, ఆర్య, కిషోర్ ,ఎల్కతుర్తి మండలాధ్యక్షుడు పప్పుల గంగాధర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మర్రి అమరేందర్, బందెల రామచంద్రం, గూడెం నాగరాజు, గూడెం సురేందర్, కర్రె తిరుపతి, పృథ్వీరాజ్, గొల్లపల్లి సంపత్, కర్రి లక్ష్మణ్ ,మర్రి శ్రీనివాస్, నిమ్మల మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

**రామచంద్రాపురం ను సమగ్ర సామాజిక సర్వేలో భాగంగా తనిఖి చేసిన స్పెషల్ ఆఫీసర్ హరిచంద్ర**



కుకునూర్ పల్లి నవంబర్ 08/వుదయం కుకునూరుపల్లి మండలం లోని రామచంద్రాపురం గ్రామంలో సమగ్ర సామాజిక ఆర్థిక విద్య రాజకీయ కుల గణన ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా తనిఖీ చేసిన సిద్దిపేట జిల్లా స్పెషల్ ఆఫీసర్ హరిచందన, సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి, గజ్వేల్ ఆర్డీఓ చంద్రకళ, కుక్కునూరు పల్లి మండల తాసిల్దార్ మల్లికార్జున్ వారి వెంట ఉన్నారు.

# కల్తీవిత్తనాలతోమోసపోయిన రైతులు

## పట్టించుకోని అధికారులు



శాయంపేట,08 (వుదయం ప్రతినిధి) మండలంలోని హుస్సేన్ పల్లి శివారు ప్రాంత రైతులు కల్తీ విత్తనాలతో మోసపోయారు. అధిక దిగుబడి వస్తుందనే ఆశతో వరి పంట వేస్తే పంట మొత్తం కల్తీగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు చెప్పిన వివరాల ప్రకారం శాయంపేటలోని శ్రీ సాయి ఫర్టిలైజర్స్ లో యశోద కంపెనీకి చెందిన జైశ్రీరామ్ విత్తనాలను కొనుగోలు చేసినట్లు తెలిపారు. రసీదులు ఉన్నట్లు తెలిపారు. ఆ పంటకి ఎరువులు, నీరు సమృద్ధిగానే అందించినట్లు తెలిపారు. ఆ వరి అక్కడ అక్కడ మాత్రమే 50 శాతం పొట్ట కొచ్చినట్లు తెలిపారు. మిగతా పొలం కల్తి విత్తనాలుగా దర్శనమిచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు మెమోరాండం ద్వారా తెలియపరచినట్లు తెలిపారు. వారు సందర్శించి కల్తీ జరిగిందని ఒప్పుకున్నట్లు తెలిపారు. చుట్టుపక్కల రైతుల పొలాలు కోయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అధికారులు, విత్తనాలు అందించిన యజమాని పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపుగా 20 ఎకరాల పైబడి పంట వేసినట్లు రైతులు స్పష్టం చేశారు. నియోజకవర్గ ఎమ్మెల్యే, అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతులు శంకరరావు, మొగిలి, రామయ్య, రాజేందర్, రాజన్న, ఐలయ్య, రామయ్య, నిరంజన్ రావు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడలకు పోగుళ్లపెల్లి పాఠశాల విద్యార్థిని ఎంపిక





కొత్తగూడ నవంబర్ 07(వుదయం ప్రతినిధి ): ఈ నెల 5 న జె.ఎన్.ఎస్ కేంద్రంలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో మండలం లోని పోగుళ్లపెల్లి జడ్పీ . హెచ్.ఎస్ పాఠశాల లో . తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని ఈరబోయిన హర్షిని రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడలకు ఎంపికైనది . ఈ సందర్భంగా ఈ. హర్షిని నీ మరియు పిడి వి. మాధవి ని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు వజ్జ. నాగలక్ష్మి ప్రధానోపాధ్యాయులు సిహెచ్. విష్ణువర్ధన్ రావు ఉపాధ్యాయులు ఎన్ .భాస్కర్ సుమన్ ,డి సుధాకర్, ఎం రాజ్ కుమార్ ,ఎండి .పాషామియా, వీ నర్సయ్య ,ఎం రాంబాబు ,ఏ వసంత, ఓ సాంబయ్య, జుమ్మేలాల్, ఎం సురయ్య ,సిహెచ్ దేవి ,బి శ్రీలత, మీ మదన్మోహన్ ,కే .పవన్ కళ్యాణ్ తదితరులు అభినందించారు . ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ విష్ణువర్ధన్ రావు మాట్లాడుతూ ఈ. వర్షిని రాష్ట్రస్థాయికి పాఠశాల తరఫున సెలెక్ట్ కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఇంకా ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ప్రయత్నం చేయాలని దానికిగాను పాఠశాల పక్షాన పూర్తిస్థాయి లో సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు.

# ప్రభుత్వ మద్దతు ధర బోనస్ తో ధాన్యంను కొనుగోలు చేస్తాం

**రాగంపేట, కొత్తూరు, రంగాపురం గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం.**
**వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు. మండల యూత్ అధ్యక్షుడు రాజు.**

ఖానాపురం నవంబర్ 8 వుదయం ప్రతినిధి. ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన వరి ధాన్యమును ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు ప్రభుత్వ మద్దతు ధర బోనస్ అందించి రైతులు పండించిన వరి ధాన్యమును కొనుగోలు చేస్తామని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలగందుల రాజు మండల రైతులకు ప్రజలకు తెలిపారు. చెన్నారావుపేట సొసైటీ పరిధిలోని మన మండలంలోని రాగంపేట, కొత్తూరు, రంగాపురం గ్రామాల్లోని వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను సొసైటీ సీఈవో చిట్టెం రవితో కలిసి కొనుగోలు కేంద్రాలను మార్కెట్ వైస్ చైర్మన్, మండల యూత్ అధ్యక్షుడు ప్రారంభించారు. వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్, యూత్ అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా రైతులు ఖరీఫ్ సీజన్లో పండించిన సన్న వరి ధాన్యానికి వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించిన 33 రకాల సన్న వరి ధాన్యానికి ప్రభుత్వ మద్దతుధరతో పాటు బోనస్ కలిపి రైతులకు అందజేస్తామని తెలుపుతూ, రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యానికి





ప్రైవేట్ వ్యాపారస్తులకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్దనే రైతులు వరి ధాన్యాన్ని విక్రయించుకోని ప్రభుత్వ మద్దతు ధర బోనసును రైతులు అందుకోవాలని మండల రైతులకు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కొనుగోలు ఇంచార్జి కొలగాని రాఘవులు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె ముస్తఫా, గ్రామ పార్టీ అధ్యక్షులు కావటి రమేష్, జాటోతు నరసింహా, పిండి కుమార్, మాజీ సర్పంచ్ భాషబోయిన ఐలయ్య, మాజీ ఉపసర్పంచ్ మీసం రవీందర్, నాయకులు ఎలగందుల దేవేందర్, ఏపూరి వెంకన్న, దుగ్యాల రాజేశ్వర్ రావు, కుందనపెల్లి జానయ్య, వరంగటి దేవేందర్, ఆరే సంపత్, దేవినేని వేణుగోపాల్ రావు, మహేందర్ రెడ్డి, బద్రు, రవి, నరేష్ రైతులు అమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నల్లగొండ, ,నవంబర్08(వుదయం ప్రతినిధి): నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం కొప్పోల్ గ్రామంలో పీఎస్సి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. అవకతవకలకు పాల్పడినట్టు గుర్తించి అగ్రికల్చర్ ఆఫీసర్ రామాంజనేయులు, సీఈఓ సాయి కుమార్, సెంటర్ ఇంచార్జ్ ధర్మయ్యలను సస్పెండ్ చేశారు.

**దేవాదయ శాఖ మంత్రి కొండా సురేఖ మరియు మై హొమ్ సిమెంట్ ఇండస్ట్రీస్ ని ఆహ్వానించిన పద్మశాలి దేవాలయ కమిటీ**





మేళ్లచెరువు /హుజూర్నగర్ నవంబర్ 8 (వుదయం ప్రతినిధి): సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానము నందు నూతనంగా నిర్మిస్తున్న ఈనెల 18వ తారీఖున జరిగే మార్కండేయ సహిత బద్రావతి భావనారుషి దేవాలయ ప్రతిష్ట మహొత్సవమునకు తెలంగాణ అటవీ పర్యావరణ మరియు దేవాదయ శాఖ మాత్యులు కొండా సురేఖను మరియు మై హొమ్ ఇండస్ట్రీస్ తరపున పర్సనల్ డిపార్ట్మెంట్ జి.ఎం కే.నాగేశ్వరరావుని ఆహ్వానించడం జరిగింది. ఇందుకు వారు సానుకూలంగా స్పందించారు. ముమ్మందు పద్మశాలీయులకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తామని భరోసా ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు సామిలేటి రంగారావు,మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు మిట్టకోలు.సాయికుమార్, గ్రామ అధ్యక్షులు అవ్వారు.రాజు, మామిడి.కొండలు, ఎలగందుల.మధు,మామిడి.గణేష్,చిలుకూరి. శివ,చీదిరాల,ఎలమంద,గద్దె.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన



కోదాడ మోతే నవంబర్ 8(వుదయం)మోతె మండల పరిధిలోని నరసింహా పురంలో కళ్యాణ వెంకటేశ్వరస్వామి దేవాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి శంకుస్థాపన చేశారు.

# ముఖ్య మంత్రి సహాయనిధి పేదలకు గొప్పవరం...

## : ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, నవంబర్ 8,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వార శస్త్ర చికిత్స నిమిత్తం రూ.60,000/– లు సీఎం సహాయనిధి నుండి ( సిఎంఆర్ఎఫ్ ) ని మంజూరి చేయించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి మల్లంపేట్ దుండిగల్ మున్సిపాలిటీ 125,129 డివిజన్లకు చెందిన యేసుదాస్ డేవిడ్, నర్సింహా ప్రసాద్, పద్మినికి మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్, డా. అవిజె జేమ్స్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బేకు శ్రీనివాస్, గడ్డం రాజేందర్ రెడ్డి, డివిజన్ నాయకులు లాయక్, గణేష్, పెరికె శివ, పండరి, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, రాధాకృష్ణ, పద్మ రావు తదితరులు పాల్గొన్నారు

# కురుమూర్తికి భారీగా చేరుకుంటున్న భక్తజనులు

దేవరకద్ర, ,నవంబర్08(వుదయం ప్రతినిధి): కురుమూర్తి బ్రహ్మోత్సవాలలో నేడు ప్రధాన ఘట్టం ఉద్దాల ఉత్సవం. మరికొద్ది క్షణాల్లో ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం వివిధ ప్రాంతాల నుంచి కురుమూర్తి గుట్టకు భక్తులు పెద్ద ఎత్తున చేరుకుంటున్నారు. స్వామి వారి ఉద్దాల ఉత్సవం(పాదుకలు) వడ్డేమాన్ గ్రామం నుంచి శుక్రవారం సాయంత్రం వరకు భక్తుల కోలాహలం మధ్య కురుమూర్తి కొండకు చేరుకుంటాయి. సాయంత్రం వరకు 5 లక్షల భక్తులు హాజరవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి



కోదాడ టౌన్ నవంబర్ 8(వుదయం) కోదాడ పట్టణంలో సివిజన్ ఐ హాస్పిటల్ ను పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల లు ప్రారంభించారు. నాణ్యమైన వైద్య సేవలతో పేరు సాధించాలన్నారు. ప్రజలు వైద్యశాల యాజమాన్యం కల్పిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నగరాలకు దీటుగా అత్యాధునిక సదుపాయాలతో వైద్యశాలను ఏర్పాటు చేసిన వైద్యులు గౌసియా ఫరహా,ఎండి అలీ సాహెబ్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ జిల్లా చైర్మన్ వంగవీటి రామారావు. పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ,మాజీ డిసిసిబి చైర్మన్ ముతవరపు పాండురంగారావు, మాజీ సర్పంచులు ఎర్నేని బాబు, పార సీతయ్య, కౌన్సిలర్లు గుండెల సూరి, కమదన చంద్రావు, ఖదీర్,ఈదుల కృష్ణయ్య రావెళ్ల సీతారామయ్య, వేముల వెంకటేశ్వర్లు, బొలిశెట్టి కృష్ణయ్య కనగాల వెంకటరామయ్య, కనగాల నారాయణ, డాక్టర్ బ్రహ్మం, డాక్టర్ సురేష్,ఓరుగంటి బ్రహ్మం, ఎల్ఐ సీ అలీ,వైద్యులు శ్రీమతి గౌసియా ఫరహా, ఎండి అలీ సాహెబ్, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్లు పనులను ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ



యాదాద్రి భువనగిరి / భువనగిరి టౌన్ : నవంబర్ వుదయం ప్రతినిధి : పట్టణంలోని 25వ వార్డు లో జనరల్ ఫండ్ కింద పది లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులను గురువారం రోజున భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ ప్రారంభించారు. వారితో పాటు బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి రత్నపురం శ్రీశైలం, 25 వార్డు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట రమణ, కాంట్రాక్టర్ శ్రీకాంత్ గౌడ్, సీనియర్ నాయకులు కాలేదు వినోద్ కుమార్, బచ్చు రాజేంద్రప్రసాద్, ఎండి హైమద్ ఎండి రఫిక్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ సేవధికార సంస్థ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయాలి




సంగెం నవంబర్ 8 వుదయం ప్రతినిధి వరంగల్ హనుమకొండ కోర్టు ప్రాంగణంలో వరంగల్ హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ చైర్మన్ బి.వి నిర్మల గీతంబ, సిహెచ్ రమేష్ బాబు శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ న్యాయ సేవాధికార సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈనెల 9న శనివారం న్యాయ సేవాధికార సంస్థ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయాలని అన్నారు సందర్భంగా. అంబేద్కర్ భవన్ లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తులు హాజరవుతున్నారని తెలిపారు ఈ అవగాహన సదస్సులో వరంగల్, హనుమకొండ. జిల్లాల న్యాయమూర్తులు, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, న్యాయవాదులు, లబ్ధిదారులు, ఆశ, అంగన్వాడి కార్యకర్తలు, మెప్మా, లబ్ధిదారులు పాల్గొననున్నారు. శ్రీ గురుదేవా చారిటబుల్ ట్రస్ట్ నుండి వైకల్యం కలిగిన వారికి లింబ్స్ వీల్ చైర్స్, క్రాచర్స్, ఇయర్ రింగ్, ఎయిడ్స్ అందించడం జరుగుతుంది. ఇతర శాఖలు, య. జి. ఓ.ల నుండి వివిధ రకాలుగా లబ్ధిదారులు లబ్ధి పొందడం జరుగుతుందని అన్నారు.

# నిజామాబాద్ జిల్లా నూతన విద్యాశాఖాధికారిగా అశోక్ బాధ్యతలు

## తెలంగాణ ఆర్ట్, క్రాఫ్ట్ ఇన్స్ ట్రక్టర్స్ అసోసియేషన్షన సన్మానం



నిజామాబాద్ ,నవంబర్08(వుదయం ప్రతినిధి): నిజామాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అశోక్ ను శుక్రవారం తెలంగాణ ఆర్ట్, క్రాఫ్ట్ ఇన్స్ ట్రక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు టీ.కేశవకుమార్, జిల్లా అధ్యక్షులు లింబారి లక్ష్మణ్ మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువతో ఘనంగా సన్మానించారు..ఈ సందర్భంగా నిజామాబాద్ డీఈఓగా బాధ్యతలు చేపట్టిన సంధర్బంగ తెలంగాణ ఆర్ట్,క్రాఫ్ట్ ఇన్స్ ట్రక్టర్స్ అసోసిరేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.అలాగే %బూాూ% ఉద్యోగులుగా పీటీఐ ల సమస్యలను పరిష్కరించాలని, వేతన పెంపుకు కృషి చేయాలని డీఈఓకు విన్నవించారు.

# ప్రారంభం కానీ ధాన్యం కొనుగోళ్లు



అనంతగిరి (వుదయం నవంబర్ 08) పంట పండించడంకంటే ధాన్యం విక్రయించడమే రైతులకు గగనంగా మారుతోంది అనంతగిరి మండలం లో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించకపోవడం వలన రైతులు ఇబ్బంది పడుతున్నారు. రోడ్ల వెంట ఆరబెట్టుకొని కాపలా ఉంటున్నారు. పంటలు కోయటం ప్రారంభమై 20 రోజులు దాటుతున్న ధాన్యం కొనుగోలు చేయటం వేగవంతం చేయకపోవడంతో ఏ గ్రామంలో చూసినా ధాన్యం రాశులే దర్శనమిస్తున్నాయి.
అనంతగిరి ఆమీనాబాద్ త్రిపురవరం వాయిలి సింగారం గొంద్రియాల లక్కవరం తదితర ప్రధాన రహదారులతోపాటు పల్లెదారులన్నీ కుప్పలతో నిండి ఉన్నాయి అకాల వర్షాలు ఓవైపు గుబులు రేపుతుండగా ఇటు ధాన్యం కొనుగోళ్లు సాగకపోవడం కర్షకులకు కంటిమీద కునుకు లేకుండా పోతుంది. మండల అధికారులు అక్టోబర్ నెలలో ప్రారంభించిన కేంద్రంలో ఇప్పటి దాకా కొనుగోలు ఆరంభం కాలేదు రైస్ మిల్లుల ఎంపికలు జరగలేదు వెంటనే కొనుగోలు కేంద్రాలను వేగవంతం చేసి దళారుల వ్యవస్థను అరికట్టి రైతులను ఆదుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.

# పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల సహృదయంతో మర్యాదగా ప్రవర్తించాలి

## –గూడూరు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.సుధీర్ రామ్నాథ్ కేకన్





మహబూబాబాద్ జిల్లా,నవంబర్ 08(వుదయం ప్రతినిధి ):పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల సహృదయంతో మర్యాదగా ప్రవర్తించాలని ఎస్పీ శ్రీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐపీఎస్ అన్నారు.శుక్రవారం గూడూరు పోలీస్ స్టేషన్ ను తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ కి గూడూరు సిఐ బాబురావు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించి వారికి సంబంధించిన కిట్ ఆర్టికల్స్ తనిఖీ నిర్వాహించారు. స్టేషన్ ఆవరణలో మొక్కను నాటి,అనంతరం స్టేషన్ కు సంబంధించిన వాహనాలు మరియు ఆయుధాల యొక్క పనితీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు సంబంధించి వర్టికల్ వారిగా సిబ్బంది యొక్క పనితీరుకు సంబంధించి రివ్యూ చేసిన ఎస్పీ సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ లో కేసులకు సంబంధించిన ఫైల్స్ రికార్డులను తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు.ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ పోలీస్ ఇమేజ్ ను పెంచే విధంగా పనిచేయాలన్నారు.అదేవిధంగా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, యువత గంజా మరియు డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా చూడవలసిన బాధ్యత పోలీసుల పై ఉందన్నారు. అనంతరం సిబ్బందితో సమావేశమై వారి యొక్క యోగక్షేమాలు మరియు ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ ఉద్యోగం ఎంతో బాధ్యతతో కూడుకున్నదని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల సహృదయంతో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. ఫిర్యాదుదార్ల సమస్యలను పరిష్కరించడంలో ఎటువంటి జాప్యం లేకుండా చూడాలన్నారు.

పోలీస్ స్టేషన్ ఆవరణలో క్రీడా ప్రాంగణం ను ప్రారంభించిన ఎస్పీ

24I7 పనిచేస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసులపై తీవ్రమైన ఒత్తిడి ఉంటుందని, దీనికి గాను వారికి కాస్తంత మానసిక ఉల్లాసం కలిగించేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయి అనే ఉద్దేశంతో స్టేషన్ ఆవరణలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయడం జరిగింది. ఈరోజు ఎస్పీ గారి చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ కోర్ట్, షటిల్ కోర్ట్ మరియు క్రికెట్ నెట్ ప్రాక్టీస్ సంబంధించిన శిలాఫలకము ను ఆవిష్కరించడం జరిగింది. ఎస్పీ గారు క్రీడా ప్రాంగణం ప్రారంభోత్సవం సందర్భంగా మొదటగా వాలీబాల్ కోర్టు ప్రారంబించి,సర్వీస్ చేసి, యువత తో వాలీబాల్ మ్యాచ్ ఆడుతూ అద్భుతమైన షార్ట్ లను ఆడడం జరిగింది.ఆతరువాత బాడ్మింటన్ కోర్ట్ ప్రారంభించి, రాకెట్ పట్టి షార్ప్ తో అలరించారు,క్రికెట్ నెట్ ప్రాక్టీస్ కోర్టు ప్రారంభోత్సవం సందర్భంగా బ్యాటింగ్ చేస్తూ తనలో ఉన్న అద్భుతమైన క్రీడా ప్రదర్శన బయటపెట్టారు. అద్భుతమైన షాట్లు ఆడుతూ ప్రొఫెషనల్ క్రీడాకారున్ని గుర్తు చేశారు. క్రీడల పట్ల తనకున్న మక్కువను తెలియజేసిన ఎస్పీ గారు అధికారులు మరియు సిబ్బంది క్రీడా ప్రాంగణాన్ని ఉపయోగించుకుని ఉల్లాసం తో పాటు ఫిట్నెస్ పెంపొందించుకోవాలని సూచించారు.

# దుకాణ యజమానులు భక్తులకు సహకరించాలి

## భద్రత,ట్రాఫిక్ నియంత్రణకు పూర్తి సహకారం అందించాలి సీఐ రాం నరసింహా రెడ్డి

ధర్మపురి,నవంబర్ 08(వుదయం విలేఖరి): ధర్మపురి పట్టణంలోని దుకాణ యజమానులు, స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు సహకరించాలని భద్రత, ట్రాఫిక్ నియంత్రణలో పూర్తి సహకారం అందించి భాగస్వాములు కావాల ని ధర్మపురి సిఐ రామ్ నర్సింహా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ధర్మపురి పట్టణంలోని ఆలయ పరిసర ప్రాంత దుకాణ యజమానులతో స్థానిక పోలీస్ స్టేషన్ లో సమావే శాన్ని నిర్వహించారు.ఈ సందర్భం గా సిఐ,ఎస్సై లు మాట్లాడుతూ ఆలయ పరిసర ప్రాంతాల్లోని దుకాణ యజమానులు తమ దుకాణాలను రోడ్డు మీద వరకు పెడుతున్నారని, దీంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని, నంది చౌరస్తా నుండి దేవాలయం వరకు ఉన్న సీసీ కెమెరాలకు దుకాణ యజమానులు కట్టే పరదాలు అడ్డువచ్చి సిసి కెమెరాలు రికార్డు కావడంలేదని అన్నారు. ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా భక్తులకు అసౌకర్యం కలవకుండా



ధర్మపురి మున్సిపల్ సిబ్బంది తమ దుకాణాలు పెట్టుకునేలా ట్రాక్ గీతలతో వేస్తారని ఆ గీత దాటి బయటకు రావద్దని హెచ్చరించా రు.సీసీ కెమెరాలకు అడ్డుగా ఉన్న పరదాలను తక్షణమే తొలగించా లని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మహేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు

## –ధర్మపురి ఆలయంలో ప్రత్యేక పూజలు
## –నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం

ధర్మపురి,నవంబర్ 8 (వుదయం విలేఖరి): తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరిం చుకొని శుక్రవారం ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో పార్టీ శ్రేణులు జన్మదిన వేడుక లను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవాలయంలో రేవంత్ రెడ్డి పేరు మీద అర్చన,ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్థానిక నంది విగ్రహం వద్ద మండల నాయకులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.



నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం....

సీఎం రేవంత్ రెడ్డి జన్మదినోత్స వాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎన్ ఆర్ ఐ (రామడుగు శివకుమార్)ల సహకారంతో ధర్మపురి పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబాలైన ఉత్తెం రమేష్ సోదరి వివాహానికి 15 వేలు,వీరవేని మమత వివాహా నికి 10వేల రూపాయలు,కమలా పూర్ గ్రామానికి చెందిన లింగంప ల్లి గంగాధర్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి 10 వేల రూపాయల చొప్పున మొత్తం గా 35 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకు లు సంగనభట్ల దినేష్,వేముల రాజేష్,చీప్ శెట్టి రాజేష్,చిలువుముల లక్ష్మణ్,జక్కుర వీందర్,నింహారాజు ప్రసాద్,జై.సుముఖ్,రాందేని మొగి లి,కాసారపు బాల గౌడ్,కుంట సుధాకర్,గుడ్ల రవి,మెడికల్ నరేందర్,ఆసెట్టి శ్రీనివాస్,బొల్లార పు పోచయ్య,గాజు.సాగర్, ఒజ్జల.లక్ష్మణ్,బొంది లక్ష్మణ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్న ఐఎన్టీయూసీ సింగరేణి కార్యకర్తలు, కార్మికులు



భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 08 (వుదయం ప్రతినిధి) శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం,కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్,ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా సత్తుపల్లి లోని జేవిఆర్,ఓ.సి.పి, మరియు కిష్టారం,ఓ.సి.పి, జి.కె ఓ.సి.పి, పీ.వీ.కే, 5%దీ% షాఫ్ట్ నందు మరియు స్టోర్స్, ఏరియా వర్క్ షాప్, సివిల్ డిపార్ట్మెంట్, జి.ఎం ఆఫీస్ నందు స్వీట్స్ పంచి, కేక్ కట్ చేయడం జరిగింది, మొక్కలు నాటడం, అలాగే గుడిలో అర్చన కార్యక్రమాలు భారీ ఎత్తున నిర్వహించడం జరిగింది, అనంతరం హెడ్ ఆఫీస్ ఆవరణలో శ్రీ జ్యోతి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, రజాక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, వివిధ హోదాలలో పని చేస్తూ కాంగ్రెస్ పార్టీని ఒక తాటిపై నడిపించి అందర్నీ కలుపుకుంటూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేసిన వారు ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేయడమైనది, మన తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మికుల పక్షపాతి, వారు కార్మికుల కుటుంబం మనుగడ కోసం అహర్నిశలు కృషి చేయడంలో వారికి వారే సాటి వారికి అష్టైశ్వర్యాలు, ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటూ, వారికి మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ త్యాగరాజు, సీనియర్ నాయకులు ఆల్బర్ట్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరావు, చీఫ్ ఆర్గనైజ్ సెక్రటరీ ఎస్కే గౌస్,ఫిట్ కార్యదర్శులు, చిలక రాజయ్య, ఎం.డి సత్తార్ పాష, ఈ.మోహన్ రెడ్డి, డి.శంకర్ బాబు,కే.నట్రాజ్, శనగరపు కుమార్, బ్రాంచ్ నాయకులు సకినాల సమ్మయ్య, సంఘవీర ఐమంత్స్, విప్లవ రెడ్డి,పోశం శ్రీనివాస్, కలవల శ్రీనివాస్, వై శంకర్, సాంబమూర్తి వల్లాల, బాలేరు, ఏడుకొండలు, హనూక్ రాజ్, సీతారాం, ఎం కొమురయ్య, సీతారామరాజు, రామాచారి, టి.రమేష్, చందులాల్, కాజా పాష,వసంత్, భరత్, కట్ట నరసింహారావు, రమాకాంత్, కే కుమార్, గరిగ నరసయ్య, సాంబశివరావు, కొలుగురు శ్రీనివాస్, క్రాంతి, రాధాకృష్ణ, దూలం ప్రవీణ్, దాసరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు సత్యరాజ్, రెడ్డి బ్రదర్స్, పురుషోత్తం, కళ్యాణ్, అఖిల్, సిరాజ్, రాకేష్, ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ నాయకులు, బ్రాంచ్ నాయకులు,ఆర్గనైజింగ్ సెక్రటరీలు, ఆల్ కమిటీ మెంబర్స్, నాయకులు, కార్యకర్తలు, డిఎల్ఆర్ కార్మికులు, ఆల్ ట్రేడ్ అప్రెంటిసులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారులి

# కామినేని ఆసుపత్రిలో నవజాత శిష్యుల వైద్యంపై ప్రత్యేక సమావేశం

- శిశువులలో ఉండే జన్యుపరమైన లోపాలపై పలు సూచనలు
- తల్లిపాల ప్రాముఖ్యత ఆహార పోషణ గురించి అవగాహన
- పలువురు డాక్టర్ల సలహాలు సూచనలు







నార్కట్ పల్లి సెప్టెంబర్ 8 (వుదయం ప్రతినిధి): నార్కట్ పల్లి కామినేని మెడికల్ కళాశాలలో నవజాత శిశువుల వైద్యంపై శుక్రవారం నాడు ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ వైద్యులు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. ముఖ్యంగా నవజాత శిశువులు జన్యుపరమైన లోపాల వల్ల ఎముకలకు సంబంధించిన సమస్యలు వెంటిలేషన్ సంబంధించినటువంటి సమస్యలు మెదడును రక్షించే పద్ధతులు ఎదుగుదల ప్రభావాన్ని విశ్లేషించారు. తల్లిపాల ప్రాముఖ్యతను ఆహార పోషణ ఆరోగ్యకరమైన జీవితాన్ని సంబంధించిన విషయాలపై అవగాహన కల్పించారు అత్యంత క్లిష్టమైన పరిస్థితుల నుంచి రక్షించబడిన శిశువుల నిర్వహణపై పాటించాల్సిన జాగ్రత్తలు వివరించారు ప్రాథమిక ఆరోగ్య జాగ్రత్తలతో పాటు పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన సాంకేతిక అభివృద్ధిలను ప్రస్తుత కాలానికి అనుగుణంగా తీర్చిదిద్దడానికి బలమైన వేదికగా నిలిచింది. కామినేని ఆధ్వర్యంలో ఇలాంటి సమావేశాలు నిర్వహించడం ద్వారా పరిసర ప్రాంత ప్రజలకు శిశు వైద్యానికి సంబంధించిన ఆధునిక జ్ఞానాన్ని అందించడం జరుగుతుంది శిశువుకు మెరుగైన చికిత్స అందించడానికి తోడ్పాటు ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అర్జున్ కుమార్,డాక్టర్ సతీష్,డాక్టర్ అన్ని, డాక్టర్ ఆర్ వెంకట గౌతంరెడ్డి,డాక్టర్ యాదయ్య డాక్టర్ రితేష్,డాక్టర్ కాఫీ కాన్,డాక్టర్ సురేష్ ,డాక్టర్ సాక్షి జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి.

## గోడ పత్రిక ఆవిష్కరణ.
## ఇన్చార్జి ప్రిన్సిపాల్ బి సదానందం.



ఖానాపురం నవంబర్ 8 వుదయం ప్రతినిధి.మాదకద్రవ్యాలకు చెడు వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ బి సదానందం విద్యార్థులకు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులతో కలిసి ఇన్చార్జి ప్రిన్సిపల్ మాదకద్రవ్యాలను చెడు వ్యసనాలను నిర్మూలించాలని గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు మాదకద్రవ్యాలకు బానిస కావద్దని అంకితభావంతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు విద్యార్థిని విద్యార్థులు చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల గ్రంథపాలకులు స్టూడెంట్ కౌన్సిలర్ సుధీర్ కుమార్, ఎన్ఎస్ఎస్ పిఓ పరాచకపు సదానందం, అధ్యాపకులు రాగి రవికుమార్, సంజీవత్, తిరుపతమ్మ, రాజేష్, కృష్ణమూర్తి కళాశాల విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాలో నేడు రేపు సవరణల కోసం దరఖాస్తులు

## తహసీల్దార్ మల్లయ్య




అందోల్ , మెదక్ జిల్లా ,నవంబర్08(వుదయం ప్రతినిధి): అల్లాదుర్గం లో ఓటర్ల జాబితాలో నేడు రేపు సవరణల కోసం దరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ మల్లయ్య తెలిపారు.స్పెషల్ కాంపైన్ ఓటరు జాబితా తయారీపై ఎస్ఎస్ఆర్–2025లో భాగంగా 2025 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండేవారంతా కొత్తగా తమ ఓటుహక్కు కోసం నమోదు చేసుకోవచ్చు. వీరితోపాటు ఓటర్ల జాబితాలో పేరు లేని 18 సంవత్సరాలు నిండినవారు కూడా నమోదుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. ఓటరుగా నమోదుకు ఫారం–6, జాబితాలో అభ్యంతరాలకు ఫారం–7, సవరణల కోసం (చిరునామా మార్పు వంటివి) ఫారం–8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. ముసాయిదా జాబితాలో తమ ఓటు సక్రమంగా ఉందో లేదో పరిశీలించుకోవచ్చు. అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు ఉంటే నవంబరు 28వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. వచ్చిన దరఖాస్తులను డిసెంబరు 24 వరకు పరిష్కరిస్తారు. 2025 జనవరి 6న ఎస్ఎస్ఆర్–2025 తుది ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం విడుదల చేస్తుంది. రాష్ట్రంలోని అన్ని పోలింగ్ బూత్లలో నవంబరు 9, 10 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలను ఎన్నికల సంఘం చేపట్టనుంది. ఆరోజు దగ్గరలోని పోలింగ్ కేంద్రానికి వెళితే బీఎల్వోలు అందుబాటులో ఉంటారు. ఎన్నికల సంఘం వెబ్సైట్ ద్వారా కూడా కొత్త ఓటరు నమోదు లేదా సవరణలు చేసుకోవచ్చు. voters.eci.gov.in వెబ్సైట్ లేదా voter helpline mobile app ను కూడా ఉపయోగించుకోవచ్చు అని అయన తెలిపారు

# మిల్లర్లు ఎలాంటి అపోహలు, అనుమానాలు వద్దు పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి

మెదక్, ( 2024 నవంబర్ 08 వుదయం ప్రతినిధి : శుక్రవారం రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి డి.ఎస్. చౌహాన్ మెదక్ జిల్లా రైస్ మిల్లర్స్ తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతీ గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతున్నదని తెలిపారు. రైతుల వద్దకే ప్రభుత్వ యంత్రాంగం వస్తున్నాదని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ఉద్దేశం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పండించే బియ్యం కు మంచి పేరుందని, ఆ బియ్యం రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో పండించిన బియ్యం తిరిగి నిత్యావసర సరకుల పంపిణీ ద్వారా రాష్ట్రంలోని నిరుపేద ప్రజలకు పంపిణీ జరుగుతున్నదని తెలిపారు. రాష్ట్రంలో ఉత్పత్తితో పాటు క్వాలిటీ ను కూడా పెంచడం జరిగిందని తెలిపారు. మిల్లర్లకు వారి గత సి.ఏం.ఆర్. పనితీరును బట్టి పారదర్శకంగా ధాన్యం కేటాయించడం జరుగుతుందని తెలిపారు. మిల్లర్లు ఎలాంటి అపోహలు, అనుమానాలు పెట్టుకోకూడదని తెలిపారు. మిల్లర్ల సహకారంతో ధాన్యం సేకరైంచడం మిల్లింగ్ చేయడం జరుగుతున్నదని తెలిపారు. రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాలను తీసుకువచ్చి కాంట అయిన మూడు, నాలుగు రోజుల్లోనే చెల్లింపులు జరుగుతాయని తెలిపారు. నాణ్యమైన ధాన్యం ప్రతీ బస్తాలో 40.650 కిలోలుగా తూకం వేయడం జరుగుతుందని, చెప్పారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలను తీసుకురావాలని, అదేవిధంగా ధాన్యాన్ని శుభ్రపరచి తేవాలని అన్నారు. పంట పూర్తిగా పండి కోతకు ఆస్కారం ఉన్నపుడే కోయాలని తెలిపారు. పచ్చిగా ఉన్నపుడు కోయడం మంచిది కాదని అన్నారు. ఆరబెట్టి తీసుకవచ్చిన ధాన్యాన్ని మంచి మద్దతు ధర కల్పించడం జరుగుతుందని, ఎలాంటి కోతలు చేయబడవని తెలిపారు. పచ్చిపంట కోయడం నేరమని ఆయన అభిప్రాయపడ్డారు. అధికారులు నీతి నిజాయితీగా పనిచేయడం ద్వారా మంచి గుర్తింపు వస్తుందని తెలిపారు. రైతులు ఈ విషయాన్ని గ్రహించాలి తెలిపారు. రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ,జిల్లాలో 490 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, సన్నరకం వడ్లు కొనుగోలుకు అవసరమైన చోట ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 6,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ట్యాబ్ ఎంట్రీలు త్వరగా చేసేందుకు సంబంధిత వారికి తెలియపరుస్తామని అన్నారు. రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే తెలుపుటకు టోల్ ఫ్రీ ఏర్పాటుచేయడం జరిగిందని, టోల్ ఫ్రీ లో వచ్చిన సమస్యలకు ఎప్పటికప్పుడు సమాధానాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ చంద్రపాల్, రా రైస్ ప్రెసిడెంట్ వీరేశం, జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన రైస్ మిల్లర్స్, డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు, ఎల్ డి ఎం, తాసిల్దార్ రజని, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# బిజినెస్



## ముగిసిన జెట్ ఎయిర్‌వేస్ ప్రస్థానం..




ఆర్థిక కష్టాలతో కుదేలైన దేశీయ విమానయాన సంస్థ జెట్ ఎయిర్‌వేస్ ప్రస్థానం సమాప్తమైంది. విమానయాన సంస్థకు చెందిన ఆస్తులను విక్రయించడానికి సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చింది. దివాలా పరిష్కార ప్రయత్నాలు విఫలమవ్వడంతో.. రుణదాతలు, ఉద్యోగుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని సీజేఐ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. ఆర్థిక కష్టాలతో జెట్ ఎయిర్‌వేస్ 2019లోనే కార్యకలాపాలు నిలిపివేసింది. దీంతో ఈ వ్యవహారం నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌కు వెళ్లగా.. అక్కడ దివాలా ప్రక్రియ మొదలైంది. ఇందులో జలాన్- కర్లాక్ కన్సార్షియం బిడ్డింగ్‌లో జెట్ ఎయిర్‌వేస్‌ను దక్కించుకుంది. తర్వాత కన్సార్షియానికి, రుణదాతలకు మధ్య విభేదాలు నెలకొన్నాయి.

దీంతో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా నేతృత్వంలోని రుణదాతలు ఎన్‌సీఎల్ఏటీకి వెళ్లారు. యాజమాన్య హక్కుల బదిలీ విషయంలో ఎన్‌సీఎల్‌టీ ఇచ్చిన ఆదేశాలను అప్పిలేట్ ట్రిబ్యునల్ కూడా సమర్థించింది. అప్పిలేట్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పునకు వ్యతిరేకంగా ఎస్‌బీఐ, ఇతర రుణదాతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సీజేఐ, జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం తాజాగా తీర్పు వెలువరించింది. ఎన్‌సీఎల్ఏటీ ఆదేశాలను పక్కనపెట్టింది. దివాలా ప్రక్రియలో విమానయాన సంస్థను చేజిక్కించుకున్న జలాన్ కర్లాక్ కన్సార్షియం.. ఉద్యోగుల జీత భత్యాలు, నిధులు వెచ్చించడంలో విఫలమైనందున రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించి లిక్విడేషన్‌కు ఆదేశాలు ఇచ్చింది. రుణదాతలు,

ఉద్యోగులు, ఇతర భాగస్వామ్య పక్షాల ప్రయోజనార్థం ఈ ఆదేశాలు జారీ చేసింది. దీంతో జెట్ ఎయిర్‌వేస్ ఆస్తులను నగదుగా మార్చనున్నారు. వాస్తవాలను పూర్తిగా పరిశీలించకుండా జలాన్ కర్లాక్ కన్సార్షియానికి అనుకూలంగా తీర్పు వెలువరించినందుకు నేషనల్ లా ట్రిబ్యునల్‌ను కూడా కోర్టు మందలించింది.




## ట్రంప్ జోష్ ఒక్కరోజులోనే ఆవిరి..

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికయ్యాక ప్రపంచ వ్యాప్తంగా మార్కెట్లకు మంచి జోష్ వచ్చింది. పసిడి, చమురు ధరలు దిగొస్తున్నాయి. అంతేకాకుండా ఇన్వెస్టర్లలో కూడా కొత్త ఉత్సాహం వచ్చింది. దీంతో బుధవారం మన మార్కెట్ భారీ లాభాలతో దూసుకెళ్లింది. మార్కెట్లు మళ్లీ పుంజుకుంటాయని ఆర్థిక నిపుణులు కూడా విశ్లేషించారు. కానీ అదంతా వట్టిదేనని తేలిపోయింది. కొన్ని గంటల్లోనే సూచీలు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయి. గురువారం ప్రారంభంలో నష్టాలతో ప్రారంభమైన సూచీలు.. చివరిదాకా అలాగే ట్రేడై ముగిశాయి. సెన్సెక్స్ 836 పాయింట్లు నష్టపోయి 79, 541 దగ్గర ముగియగా.. నిఫ్టీ 284 పాయింట్లు నష్టపోయి 24, 199 దగ్గర ముగిసింది. ఇక రూపాయి మారకం విలువ డాలర్‌తో పోలిస్తే రూ.84.37 దగ్గర తాజా రికార్డుతో ముగిసింది. నిఫ్టీలో హిందాల్కో ఇండస్ట్రీస్, ట్రెంట్, శ్రీరామ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, గ్రాసిమ్ ఇండస్ట్రీస్ భారీగా నష్టపోగా.. అపోలో హాస్పిటల్స్, హెచ్‌డిఎఫ్‌సీ లైఫ్, ఎస్‌బీఐ, టిసీఎస్, ఎల్ అండ్ టీ లాభపడ్డాయి. ఆటో, మెటల్, పవర్, టెలికాం, ఫార్మా, రియాల్టీ 1-2 శాతం క్షీణించడంతో అన్ని రంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి. బీఎస్ఈలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు 0.5 శాతం చొప్పున క్షీణించాయి.

## దాతృత్వంలో మేటి నాడార్



ప్రముఖ ఐటీ కంపెనీ హెచ్‌సీఎల్ టెక్ వ్యవస్థాపకులు శివ్ నాడార్.. భారత దాతల జాబితాలో మరోసారి అగ్రస్థానంలో నిలిచారు. గురువారం విడుదలైన 'ఎడెల్‌గివ్-హురున్ ఇండియా ఫిలాంత్రఫీ లిస్ట్- 2024' ప్రకారం.. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో నాడార్ మొత్తం రూ.2,153 కోట్ల విరాళాలిచ్చారు. అంటే, రోజుకు సగటున రూ.5.9 కోట్లు దానం చేశారు. శివ్ నాడార్ ఫౌండేషన్ సంస్థల ద్వారా నాడార్, ఆయన కుటుంబం విద్య, సాంకేతిక సంబంధిత కార్యక్రమాలకు అధికంగా సాయం చేశారు. ఎడెల్‌గివ్-హురున్ దాతల జాబితాలో నాడార్ అగ్రస్థానంలో నిలవడం గత ఐదేళ్లలో ఇది మూడోసారి. ఈ లిస్ట్‌లోని మరిన్ని ముఖ్యాంశాలు.. భారత కుబేరుడు ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఫౌండేషన్ గత ఆర్థిక సంవత్సరంలో రూ.407 కోట్ల విరాళాలిచ్చింది. దాంతో అంబానీ ఈ జాబితాలో రెండో స్థానంలో నిలిచారు. రూ.352 కోట్ల విరాళాలతో బజాజ్ కుటుంబం మూడో స్థానంలో ఉంది. ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ కుమార మంగళం బిర్లా (రూ.334 కోట్లు), అదానీ గ్రూప్ అధిపతి గౌతమ్ అదానీ (రూ.330 కోట్లు) టాప్-5లో చోటు దక్కించుకున్నారు. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు నందన్ నీలేకని (రూ.307 కోట్లు), తెలుగు తేజం కృష్ణ చివుకుల (రూ.228 కోట్లు), వేదాంత గ్రూప్ అధిపతి అనిల్ అగర్వాల్ (రూ.181 కోట్లు), సుస్మిత, సుబ్రతో బాగ్చీ (రూ.179 కోట్లు), రోహిణి నీలేకని (రూ.154 కోట్లు) టాప్ టెన్‌లోని మిగతా స్థానాల్లో నిలిచారు.

## ఎం అండ్ ఎం లాభం రూ.3,171 కోట్లు

మహీంద్రా అండ్ మహీంద్రా, సెప్టెంబరు త్రైమాసికంలో రూ.3,171 కోట్ల ఏకీకృత పన్ను తరవాత లాభాన్ని ఆర్జించింది. 2023-24 ఇదే కాల లాభం రూ.2,348 కోట్లతో పోలిస్తే, ఇది 35% అధికం.ఇదే సమయంలో ఆదాయం రూ.34,436 కోట్ల నుంచి 10% అధికమై రూ.37,924 కోట్లకు చేరింది. స్టాండలోన్ ప్రాతిపదికన సెప్టెంబరు త్రైమాసికంలో రూ.3,840.88 కోట్ల నికరలాభాన్ని ఎం ఎం నమోదు చేసింది. 2023-24 ఇదే కాల లాభం రూ.3,393.06 కోట్ల కంటే ఇది 13.2% అధికం. ఇదే సమయంలో ఆదాయం రూ.24,394.79 కోట్ల నుంచి 12.94% పెరిగి రూ.27,553.26 కోట్లకు చేరింది. సమీక్షా త్రైమాసికంలో తమ వ్యాపార విభాగాలు పటిష్ఠంగా రాణించినట్లు ఎం,ఎం మేనేజింగ్ డైరెక్టర్ అనీశ్ షా తెలిపారు. వాహన, వ్యవసాయ పరికరాల విభాగాలు మార్కెట్ వాటాతో పాటు మార్జిన్లను పెంచుకుంటున్నాయని వివరించారు. ఏడాది క్రితంతో పోలిస్తే ఈ విభాగాల ఏకీకృత ఆదాయం రూ.18,869.30 కోట్ల నుంచి 15 % పెరిగి రూ.21,755 కోట్లుగా నమోదైంది. వాహన విభాగ పన్ను తరవాత లాభం రూ.1,015 కోట్ల నుంచి 40% అధికమై రూ.1,423 కోట్లకు చేరిందన్నారు. టెక్ మహీంద్రా కూడా మంచి గణాంకాలు నమోదు చేసిందన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా సమీక్షా త్రైమాసికంలో 2.31 లక్షల వాహనాలను విక్రయించినట్లు సంస్థ తెలిపింది. 2023-24 ఇదే కాల విక్రయాల కంటే ఇవి 9% అధికం. ఇదే సమయంలో యుటిలిటీ వాహనాల అమ్మకాలు కూడా రికార్డు స్థాయిలో 1.36 లక్షలకు చేరాయి. మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు నిర్వహించే సంస్థ ఎన్‌సీసీ లిమిటెడ్, సెప్టెంబరు త్రైమాసికానికి ఏకీకృత ఖాతాల ప్రకారం రూ.5,224.36 కోట్ల ఆదాయంపై రూ.162.96 కోట్ల నికరలాభాన్ని నమోదు చేసింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదేకాలంలో టర్నోవర్ రూ.4,746.40 కోట్లు, నికరలాభం రూ.77.34 కోట్లు ఉన్నాయి. త్రైమాసిక ఈపీఎస్ రూ.1.23 నుంచి రూ.2.60 కు పెరిగింది. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి 6 నెలలకు టర్నోవర్ రూ.10,782.69 కోట్లు, నికరలాభం రూ.372.88 కోట్లు, ఈపీఎస్ రూ.5.94 నమోదయ్యాయి.




## రూ.80వేల దిగువన బంగారం

ఇటీవల అమాంతం పెరిగి నింగినంటిన బంగారం ధర కొంత తగ్గి కొనుగోలుదారులకు స్వల్ప ఉపశమనం కలిగించింది. ఎట్టకేలకు రూ.80వేల దిగువకు తగ్గింది. అంతర్జాతీయ పరిణామాలకు తోడు దేశీయంగా డిమాండ్ పడిపోవడంతో ధరలు దిగివచ్చాయి. గుడ్‌రిటర్న్స్ ప్రకారం.. గురువారం న్యూఢిల్లీలో 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.1790 తగ్గి రూ.78,710గా పలికింది. 22 క్యారెట్లపై రూ.1650 తగ్గి రూ.72,150గా నమోదయ్యింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఒక్క ఔన్స్ పసిడిపై 75 డాలర్ల మేర తగ్గి 2660 డాలర్లకు దిగివచ్చింది. అక్టోబర్ 30న ఏకంగా 2801 డాలర్ల గరిష్ట ధర పలికింది. దేశీయంగా దీపావళి పండుగ సమయంలో గతేడాదితో పోల్చితే 15 శాతం మేర అమ్మకాలు తగ్గడంతో డిమాండ్ దెబ్బతింది. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ గెలుపొందడంతో డాలర్‌కు డిమాండ్ పెరగడం కూడా పసిడి ధర తగ్గుదలకు కారణమయ్యింది. హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పసిడి ధర రూ.78,560గా, 22 క్యారెట్ల ధర రూ.72,000గా పలికింది. కిలో వెండిపై రూ.3,000 తగ్గి రూ.1,02,000గా నమోదయ్యింది.



## అధ:పాతాళానికి రూపాయి..

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ అధ:పాతాళానికి పడిపోయింది. చరిత్రలో ఇది వరకు ఎప్పుడూ లేని విధంగా 84.37 కనిష్టాన్ని చవి చూసింది. గురువారం అమెరికా డాలర్‌తో రూపాయి మారకం విలువ ఆరు పైసలు పతనమై 84.37 స్థాయికి దిగజారింది. అమెరికా డాలర్ బలపడటానికి తోడు దేశీయ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత మదుపర్లు వరుసగా ఈక్విటీలను తరలించుకుపోవడంతో రూపాయిపై ఒత్తిడిని పెంచాయి. చమురు ధరలు పెరగడమూ, యుఎస్ ఫెడ్ మీటింగ్ అంశాలు ప్రతికూల ప్రభావం చూశాయి. వారాంతంలో ఇంటర్ బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో రూపాయి విలువ 84.26 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో గరిష్ఠ స్థాయి 84.26 కనిష్ట స్థాయిని తాకింది. ఇంతక్రితం సెషన్‌లోనూ రూపాయి విలువ 22 పైసలు కోల్పోయి.. 84.31 వద్ద ముగిసింది. వరుసగా రూపాయి విలువ పడిపోవడంతో దిగుమతులు భారం కావడంతో పాటు విదేశీ అప్పులపై అధికంగా చెల్లింపులు చేయాల్సి వస్తుంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ఒత్తిడిని పెంచుతుంది.



## అనిల్ అంబానీ కంపెనీపై నిషేధం




అనీల్ అంబానీ మరో తప్పుడు వ్యవహారం బయటపడింది. రిలయన్స్ పవర్ తప్పుడు నకిలీ బ్యాంక్ గ్యారంటీల వ్యవహారంలో సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎస్ఇసిఐ) తీవ్ర చర్యలు తీసుకుంది. రిలయన్స్ పవర్, దాని అనుబంధ సంస్థలపైనా ఎస్ఇసిఐ మూడేళ్ల పాటు నిషేధం విధించింది. నకిలీ బ్యాంక్ గ్యారెంటీలు సమర్పించినట్లు తేలడమే ఇందుకు కారణం. దీంతో భవిష్యత్తులో మూడేళ్ల పాటు ఈ కంపెనీ ఎస్ఇసిఐ నిర్వహించే ఎలాంటి బిడ్డింగ్‌లో పాల్గొనేందుకు వీలు లేకుండా చర్యలు చేపట్టింది. జూన్‌లో 1 గిగావాట్ సోలార్ పవర్, 2 గిగావాట్ స్టాండలోన్ బ్యాటరీ ఎనర్జీ సోలార్ సిస్టమ్ కోసం ఎస్ఇసిఐ బిడ్లను ఆహ్వానించింది. ఇందులో రిలయన్స్ పవర్ అనుబంధ సంస్థ రిలయన్స్ ను బెస్ పాల్గొంది. అయితే చివరి రౌండ్ బిడ్డింగ్‌లో ఆ సంస్థ నకిలీ గ్యారెంటీలు అందించినట్లు తమ దర్యాప్తులో తేలిందని ఎస్ఇసిఐ వెల్లడించింది. దీంతో ఆ బిడ్డింగ్ ప్రక్రియను నిలిపివేసి, వెంటనే సంస్థపై చర్యలు తీసుకున్నట్లు ప్రకటించింది. రిలయన్స్ హోం ఫైనాన్స్ కంపెనీలో నిధుల మళ్లింపు ఆరోపణలతో ఇటీవలే అనీల్ అంబానీపై సెబీ ఐదేళ్ల పాటు నిషేధం విధించింది. తాజా ఎస్ఇసిఐ చర్య అంబానీని మరింత చిక్కుల్లో పడేసినట్లయ్యింది.

# జాతీయం – అంతర్జాతీయం

## రాజీ కుదిరిందని లైంగిక వేధింపుల కేసు మూసివేయలేం

న్యూఢిల్లీ : లైంగిక వేధింపుల కేసులో ఇరు పక్షాలు రాజీని కుదుర్చుకున్నంత మాత్రాన ఆ కేసును మధ్యలోనే మూసివేయలేమని సుప్రీంకోర్టు పేర్కొంది. ఎందుకంటే ఇటువంటి హేయమైన నేరాలు సమాజంపై తీవ్ర ప్రభావాన్ని కనబరుస్తాయని గురువారం వ్యాఖ్యానించింది. రాజస్థాన్‌లోని సవాయి మదోపూర్ జిల్లాలోని ఒక స్కూల్లో 16ఏళ్ల బాలికను టీచర్ లైంగికంగా వేధించారన్న ఆరోపణలపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను రాజస్థాన్ హైకోర్టు కొట్టివేసింది. ఈనేపథ్యంలో సుప్రీం కోర్టు తాజా వ్యాఖ్యలు చేసింది. ఎఫ్ఐఆర్‌ను, ఇతర కార్యకలాపాలను కొట్టివేయడానికి రూపొందించిన చట్టాన్ని హైకోర్టు తప్పుగా అర్థం చేసుకుందని, తప్పుగా అమలు చేసిందని జస్టిస్ రవి కుమార్, జస్టిస్ సంజరు కుమార్‌లతో కూడిన బెంచ్ వ్యాఖ్యానించింది. చిన్నారులపై జరిగిన ఇటువంటి నేరాలను చాలా తీవ్రమైనవిగా, హేయమైనవిగా చూడాల్సి వుందని పేర్కొంది. ఇటువంటి నేరాలను సమాజానికి వ్యతిరేకంగా జరిగినవిగా భావించాల్సి వుంటుందని, అంతేకానీ తేలిగ్గా తీసుకోరాదని సూచించింది. అసలు హైకోర్టు, కేసును కొట్టేయాలనే నిర్ధారణకు ఎలా వచ్చిందో తమకు అర్థం కావడం లేదని న్యాయమూర్తులు పేర్కొన్నారు. టీచర్, బాధితురాలి తండ్రి చేసిన వాదనలను కూడా కోర్టు తిరస్కరించింది. హయ్యర్ సెకండరీ స్కూల్లో ఇటువంటి తీవ్రమైన సంఘటన చోటు చేసుకున్నప్పుడు అదేదో ప్రైవేటు వ్యవహారమని, సమాజంపై అదెలాంటి ప్రభావం చూపదని భావించరాదని పేర్కొంది.



## రైతులకు షాక్..

### వరిపొట్టు కాలిస్తే జరిమానా రెట్టింపు..

ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాల్లో పెరుగుతున్న కాలుష్యంపై ప్రభుత్వానికి సుప్రీంకోర్టు కఠినమైన ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. పర్యావరణ మంత్రిత్వ శాఖ గురువారం రైతుల పొలాల్లో తగులబెట్టే పొట్టుకు జరిమానా మొత్తాన్ని రెట్టింపు చేసింది. ఇప్పుడు రెండెకరాల లోపు భూమి ఉన్న రైతులకు పర్యావరణ పరిహారాన్ని రూ. 5వేలు చెల్లించాల్సి ఉంటుంది. అయితే రెండెకరాలు లేదా అంతకంటే ఎక్కువ ఐదెకరాల కంటే తక్కువ భూమి ఉన్న రైతులు రూ. 10,000 పరిహారం చెల్లించాల్సి ఉంటుంది. అలాగే ఐదెకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతులకు ఈ పరిహారం రూ. 30వేలుగా నిర్ణయించారు. రాజధాని చుట్టూ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్, 2024 సవరించిన నియమాలు ఇప్పుడు అమలులోకి వస్తాయి. ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా, రాజస్థాన్, ఢిల్లీ ప్రభుత్వాలకు ఈ నిబంధనలు తప్పనిసరి. కొత్త నిబంధనల ప్రకారం, కాలుష్య నియంత్రణ బోర్డులు, ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్, కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ కార్యాలయాల్లో ఫిర్యాదులను దాఖలు చేసే విధానాన్ని నిర్దేశించారు. పర్యావరణ కాలుష్యానికి వ్యతిరేకంగా ఫిర్యాదుల విచారణ ప్రక్రియ కూడా ఇందులో ఉంది. నవంబర్ 4న జరిగిన విచారణలో నవంబర్ 14లోగా సమాధానం ఇవ్వాలని పంజాబ్, హర్యానా రాష్ట్రాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఢిల్లీలో పెరుగుతున్న వాయుకాలుష్యానికి సంబంధించి పర్యావరణ పరిరక్షణ చట్టం (ఈపీఏ) కింద నిబంధనలు రూపొందించేందుకు, సంబంధిత అధికారులను నియమించేందుకు ఇంతకు ముందు కూడా సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి రెండు వారాల సమయం ఇచ్చింది. కఠిన ఉత్తర్వులు ఇవ్వమని బలవంతం చేయరాదని కూడా కోర్టు పేర్కొంది. అక్టోబర్ 23న జరిగిన విచారణలో హర్యానా ప్రభుత్వ చర్యపై సుప్రీంకోర్టు సంతృప్తి చెందలేదు.

## ట్రంప్ క్యాబినెట్‌లోకి భారత సంతతి నేతలు..



అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అందుకోసం దాదాపు రెండు నెలల టైం మిగిలి ఉంది. ఈ వ్యవధిలో ట్రంప్ తన మంత్రిమండలి కోసం రిపబ్లికన్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులను ఎంపిక చేసుకోనున్నారు. ఇందుకోసం అభ్యర్థులను షార్ట్ లిస్ట్ చేసేందుకు ఒక ప్రత్యేక టీమ్‌ను ట్రంప్ ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఈ టీమ్‌లో కాబోయే అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్, ట్రంప్ కుమారులు ఎరిక్ ట్రంప్, డొనాల్డ్ జూనియర్ ట్రంప్, రాబర్ట్ ఎఫ్ కెనడీ జూనియర్, రిపబ్లికన్ పార్టీ నాయకురాలు తులసీ గబార్డ్, ట్రంప్ సన్నిహిత వ్యాపారవేత్త హొవార్డ్ లుట్నిక్, గతంలో ట్రంప్ ప్రభుత్వంలో పనిచేసిన లిండా మెక్‌మాహన్ ఉన్నారు. రిపబ్లికన్ పార్టీలోని కొందరు భారత సంతతి నేతల పేర్లు కూడా ట్రంప్ క్యాబినెట్ స్క్రీనింగ్ టీమ్ పరిశీలనలో ఉన్నాయి.. వారెవరో తెలుసుకుందాం..వివేక్ రామస్వామి: ఈసారి అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వం కోసం ట్రంప్‌తో భారత సంతతి నేత వివేక్ రామస్వామి పోటీపడ్డారు. అయితే చివరిదాకా పోటీలో కొనసాగలేదు. ట్రంప్‌కు తన మద్దతును ప్రకటించి, అభ్యర్థిత్వ రేసు నుంచి తప్పుకున్నారు. అమెరికాలో వివేక్ రామస్వామికి బయోటెక్ కంపెనీలు ఉన్నాయి. అమెరికా హోం శాఖ (హోంల్యాండ్ సెక్యూరిటీ)ను వివేక్‌కు కేటాయిస్తారనే అంచనాలు వెలువడుతున్నాయి. నిక్కీ హేలీ: మాజీ సౌత్ కరోలినా గవర్నర్, భారత సంతతి రిపబ్లికన్ నాయకురాలు నిక్కీ హేలీ.. ట్రంప్‌నకు సన్నిహితురాలు. గతంలో ట్రంప్ హయాంలో ఆమె ఐక్యరాజ్యసమితిలో అమెరికా రాయబారిగా వ్యవహరించారు. ఈసారి అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వం కోసం నిక్కీ హేలీ కూడా ట్రంప్‌తో పోటీ పడ్డారు. ఈమె కూడా వివేక్ రామస్వామిలాగే.. మధ్యలోనే పోటీ నుంచి తప్పుకున్నారు. తులసీ గబార్డ్: భారత సంతతి నాయకురాలు తులసీ గబార్డ్ గతంలో డెమొక్రటిక్ పార్టీలో పనిచేశారు. ప్రస్తుతం ట్రంప్ టీమ్‌లో అత్యంత కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఈసారి ఎన్నికల్లో ట్రంప్‌కు ప్రచార వ్యూహాలను అందించిన ప్రత్యేక టీమ్‌లో తులసి కూడా ఉన్నారు. తనకు విధేయంగా ఉన్న తులసికి ట్రంప్.. ఏదైనా బాధ్యతను అప్పగించే అవకాశం లేకపోలేదు. కశ్యప్ పటేల్: భారత సంతతికి చెందిన కశ్యప్ పటేల్ ఒక న్యాయవాది. ట్రంప్‌కు వీర విధేయుడు అనే ట్యాగ్ ఈయనకు ఉంది. అందుకే ఈసారి సీఐఏ చీఫ్ పదవిని కశ్యప్‌కు కేటాయిస్తారనే ప్రచారం జరుగుతోంది. ట్రంప్ హయాంలో 2019 ఫిబ్రవరిలో అమెరికా జాతీయ భద్రతా మండలిలోని ఉగ్రవాద నిరోధక విభాగం డైరెక్టర్‌గా పనిచేసిన అనుభవం కశ్యప్‌కు ఉంది. బాబీ జిందాల్: లూసియానా రాష్ట్ర మాజీ గవర్నర్, భారత సంతతి నేత బాబీ జిందాల్‌కు ట్రంప్ క్యాబినెట్‌లో బెర్తు దక్కే అవకాశాలు ఉన్నాయి. ఈయనకు ఆరోగ్య, మానవ సేవల శాఖను కేటాయిస్తారనే అంచనాలు వెలువడుతున్నాయి. ట్రంప్‌కు చెందిన 'అమెరికా ఫస్ట్ పాలసీ ఇన్‌స్టిట్యూట్'లోని 'సెంటర్ ఫర్ ఎ హెల్తీ అమెరికా' విభాగాన్ని ప్రస్తుతం బాబీ జిందాల్ లీడ్ చేస్తున్నారు.

## అమెరికాలో అధికార మార్పిడిపై జో బైడెన్ కీలక వ్యాఖ్యలు

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం తర్వాత తొలిసారిగా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ స్పందించారు. వచ్చే ఏడాది జనవరి 20న శాంతియుత వాతావరణంలో అధికార మార్పిడికి పూర్తిస్థాయిలో సహకరిస్తానని గురువారం ఆయన వెల్లడించారు. సాఫీగా అధికార బదలాయింపు కోసం ట్రంప్ టీమ్‌తో కలిసి పనిచేయాలని వైట్ హౌస్‌లోని తన అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశానని బైడెన్ తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజల అభిమతాన్ని మించిన అంశం మరొకటి ఉండదన్నారు. బుధవారం రోజే తాను ట్రంప్‌తో ఫోనులో మాట్లాడి.. ఎన్నికల్లో గెలిచినందుకు శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్నికల్లో ట్రంప్‌నకు గట్టి పోటీ ఇచ్చిన అమెరికా వైస్ ప్రెసిడెంట్ కమలా హ్యారిస్‌తోనూ తాను ఫోన్‌లో సంభాషించినట్లు చెప్పారు. హ్యారిస్ తన పోరాటాన్ని కొనసాగిస్తారని బైడెన్ స్పష్టం చేశారు. అసాధారణ పరిస్థితుల్లో డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిగా తెరపైకి వచ్చి.. చరిత్రాత్మకమైన ప్రచారానికి కమల నాయకత్వం వహించారని ప్రశంసించారు. ఈమేరకు ఎక్స్ వేదికగా ప్రస్తుత అమెరికా ప్రెసిడెంట్ బైడెన్ ఒక పోస్ట్ చేశారు.



## కెనడాలో మా దౌత్యవేత్తలకు ముప్పు పెరిగింది

కెనడాలో నిర్వహించాల్సిన కాన్సులర్ క్యాంపులను భారత్ రద్దు చేసుకున్న వ్యవహారంపై విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కెనడాలోని భారత దౌత్యవేత్తలకు ముప్పు పెరిగిందని ఆయన తెలిపారు. "కాన్సులర్ క్యాంపులలో పాల్గొనే భారత దౌత్యవేత్తలకు భద్రత కల్పించమని కెనడా ప్రభుత్వాన్ని కోరాం. అయితే అందుకు తగిన స్పందన రాలేదు. దీంతో మేం కాన్సులర్ క్యాంపులను రద్దు చేసుకున్నాం" అని రణధీర్ వెల్లడించారు. "గత ఏడాదిన్నర వ్యవధిలో కెనడాలో ఆందోళనకర పరిణామాలు చోటుచేసుకున్నాయి. భారత దౌత్యవేత్తలకు బెదిరింపులు వచ్చాయి. వారిని వేధించారు" అని ఆయన తెలిపారు. గురువారం ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈవివరాలను రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. "కెనడాలోని భారత దౌత్యవేత్తలకు ముప్పు పెరిగిన మాట నిజమే. నిత్యం వారిపై నిఘా పెడుతున్నారు. దాన్ని మేం అంగీకరించం. ఈవిషయాన్ని కెనడాకు స్పష్టంగా తెలియజేశాం" అని ఆయన చెప్పారు. "బ్రాంప్టన్‌లో హిందూ ఆలయం వద్ద జరిగిన ఘటనను మేం ఖండిస్తున్నాం. కెనడాలోని జస్టిన్ ట్రూడో ప్రభుత్వం సమన్యాయ పాలన చేయాలి. హింసకు దిగుతున్న వారిని శిక్షించాలి" అని రణధీర్ డిమాండ్ చేశారు.

## భారత్‌పై అక్కసుతో.. 'ఆస్ట్రేలియా టుడే'పై కెనడా బ్యాన్



కెనడా ప్రభుత్వం వివాదాల వలయంలో కూరుకుపోతోంది. తాజాగా అది మరో వివాదాస్పద నిర్ణయం తీసుకుంది. 'ఆస్ట్రేలియా టుడే' యూట్యూబ్ ఛానల్, న్యూస్ వెబ్‌సైట్‌పై నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించింది. ఆస్ట్రేలియాలోని కాన్‌బెర్రాలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్ నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశాన్ని ప్రత్యక్ష ప్రసారం చేసినందుకు ఈమేరకు చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. ఈ సమావేశం వేదికగా కెనడాపై జైశంకర్ ఫైర్ అయ్యారు. ఖలిస్తాన్ తీవ్రవాద మూకలకు కెనడా రాజకీయ మద్దతు ఇస్తున్న తీరును ఆయన వివరించారు. ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారమయ్యాక కొన్ని గంటల్లోనే.. 'ఆస్ట్రేలియా టుడే'పై బ్యాన్ విధిస్తున్న విషయాన్ని తెలుపుతూ కెనడా ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. దీనిపై భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఘాటుగా స్పందించారు. "కెనడా నిర్ణయం మాకు ఆశ్చర్యాన్ని కలిగించింది. విచిత్రంగా అనిపించింది" అని ఆయన ఎద్దేవా చేశారు. మీడియా స్వేచ్ఛ విషయంలో కెనడా ప్రభుత్వ కుటిల విధానాలకు ఈ ఘటన నిదర్శనమన్నారు. "జైశంకర్ చేసిన వ్యాఖ్యలను నిశితంగా విని ఉంటే.. కెనడా ప్రభుత్వానికి చేస్తున్న తప్పులు తెలిసొచ్చి ఉండేవి" అని రణధీర్ సూచించారు.

## 'పెళ్లికాని ప్రసాద్'లే అతిపెద్ద సమస్య

సహజంగా ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ప్రజలకు వరాలు ఇస్తుంటాయి. అరచేతిలో స్వర్గాన్ని చూపిస్తుంటాయి. సంక్షేమ మంత్రాన్ని పటిస్తుంటాయి. ఉచితాల తాయిలాలను వేస్తుంటాయి. కానీ, ఇదంతా రొటీన్ అయిపోయింది. ఇలాంటి సమయంలో మన దేశం ఎదుర్కొంటున్న అసలైన సమస్యను శరద్ పవర్ పార్టీకి చెందిన అభ్యర్థి రాజే సాహెబ్ దేశ్ ముఖ్ తెరపైకి తెచ్చారు. ఎన్నికల ప్రచారంలో ప్రత్యర్థి పార్టీల మీద విమర్శలు చేయకుండా.. అసలైన సమస్యను ప్రస్తావించారు. "వయసు వచ్చిన యువకులకు పెళ్లి చేస్తానని.. జీవన ఉపాధిని కూడా కల్పిస్తానని" ఆయన ఎన్నికల ప్రచారంలో చెప్పడం దేశవ్యాప్తంగా చర్చకు కారణమవుతోంది. నిజానికి దేశంలో నిరుద్యోగం ఎక్కువగా ఉంది. ఆర్థిక అంతరం పెరిగిపోయింది. ఇంకా చెప్పాలంటే అనేక సమస్యలు ఉన్నాయి. కానీ



వాటన్నింటికీ మించి ఈడు వచ్చిన యువకులకు పెళ్లిళ్లు కాకపోవడం అనేది అతిపెద్ద సమస్యగా మారింది. కేవలం దక్షిణాది రాష్ట్రాలలోనే ఈ సమస్య లేదు. ఉత్తరాది, ఈశాన్య రాష్ట్రాల్లో కూడా ఈ సమస్య ఉంది. కేవలం ఆదివాసి, ఆదిమ జాతులలోనే ఈ సమస్య లేదు.. ఇటీవల ఓ సంస్థ నిర్వహించిన సర్వే ప్రకారం గత 10 ఏళ్లలో పెళ్లికాని యువకుల సంఖ్య దేశంలో పెరుగుతున్నట్టు తెలుస్తోంది. ఒకప్పటిలాగా అమ్మాయిలు పెద్దల మాట విని.. వారు సూచించిన అబ్బాయిని చేసుకునే పరిస్థితి లేదని తెలుస్తోంది. "ఉద్యోగం, కెరియర్, ఆర్థిక స్థిరత్వం, దురలవాట్లు లేనివారిని అమ్మాయిలు కోరుకుంటున్నారు. అన్ని విషయాలలోనూ ఒక స్పష్టతతో వ్యవహరిస్తున్నారు. ఒకవేళ కట్టుకున్నవాడు పెత్తనం చేసినట్టు కనిపిస్తే.. మొహమాటం లేకుండా దాంపత్యానికి వీడ్కోలు పలుకుతున్నారు. అందువల్లే చాలామందికి పెళ్లిళ్లు కావడం లేదు. ఫలితంగా చాలామంది యువకులు ఒంటికాయ శొంఠి కొమ్ము జీవితానికి అలవాటు పడుతున్నారని" ఆ సంస్థ తన సర్వేలో ప్రకటించింది.

## ఫలితమేదైనా ఆమోదించాల్సిందే!




వాషింగ్టన్ : ఎన్నికల ఫలితాలను మనం ఆమోదించాల్సిందేనని డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి, ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ వ్యాఖ్యానించారు. ఇంతటితో తమ పోరాటాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు. సంఘటితంగా వుంటూ దేశం పట్ల తమ దార్శనికత కోసం పోరు కొనసాగించాల్సిందేనని మద్దతుదారులను ఉత్సాహపరిచారు. అధ్యక్ష ఎన్నికల్లో ఓటమి చవిచూసిన అనంతరం కొద్ది గంటల వ్యవధిలో ఆమె మొదటిసారిగా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. "ఈ క్షణం నా హృదయమంతా దేశం పట్ల ప్రేమతో, ధృఢ నిశ్చయంతో నిండిపోయింది." అని వ్యాఖ్యానించారు. 11 నిముషాలపాటు సాగిన ప్రసంగంలో ఆమె కొన్నిసార్లు భావోద్వేగానికి గురయ్యారు. చాలాసార్లు గొంతు వణికింది. అధ్యక్షునిగా ఎన్నికైన ట్రంప్‌తో మాట్లాడి, అభినందనలు తెలియజేశానని చెప్పారు. శాంతియుతంగా అధికార బదిలీ జరుగుతుందని, ఆయనకు, ఆయన బృందానికి సహకరిస్తామని చెప్పినట్లు తెలిపారు. ఎన్నికల్లో ఓడిపోతే మనం ఫలితాన్ని స్వీకరించాల్సిందేనని, ఇది ప్రజాస్వామ్య మౌలిక సూత్రమని వ్యాఖ్యానించారు. 2020 ఎన్నికల్లో ఆనాడు ట్రంప్ తన ఓటమిని అంగీకరించకుండా చేసిన రచ్చను ఈ సందర్భంగా హారిస్ పరోక్షంగా ప్రస్తావించినట్లు ఈ వ్యాఖ్యలతో అర్థమవుతోంది.

అదే సమయంలో మనం అధ్యక్షుడికి లేదా ఒక పార్టీకి విశ్వసనీయంగా వుండడం కాదు, దేశ రాజ్యాంగం పట్ల విశ్వసనీయంగా వుండాలని ఆమె పేర్కొన్నారు. మన అంతరాత్మకు, ఆ దేవుడికి విశ్వాసపాత్రులుగా వుండాలన్నారు.

## 20 ఏళ్లలో 4 లక్షల మంది రైతుల ఆత్మహత్య



మహారాష్ట్రలో 20 ఏళ్లలో నాలుగు లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, అయితే పదేళ్లుగా ఒక్క రైతుకూ రుణమాఫీ కాలేదని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు అశోక్ ధావలే పేర్కొన్నారు. 'ఎన్నికల్లో రైతులు ఎక్కడ ఉన్నారు?' అనే శీర్షికతో 'ది హిందూ' పత్రిక నిర్వహించిన పోల్ ఎరీనా సెషన్‌లో అశోక్ ధావలే మహారాష్ట్ర రైతుల సమస్యలను లేవనెత్తారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి పరాజయాన్ని ఎదుర్కొనేందుకు ప్రధాన కారణాల్లో రైతు అంశం కూడా ఒకటి అని అన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై రైతులు వైఖరి ఏ విధంగా ఉందో, ఈ ఎన్నికల్లో రాష్ట్రంలోని బిజెపి కూటమి సర్కార్‌పై రైతులు అలానే ఉన్నారని తెలిపారు. 'ఉల్లి, సోయాబీన్, పత్తి, చెరకు, పాల రైతుల ఆగ్రహం మహారాష్ట్ర అంతటా విస్తరించింది. గత కొన్నేళ్లుగా దేశంలోనే అత్యధిక సంఖ్యలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న రాష్ట్రాల్లో మహారాష్ట్ర మొదటి స్థానంలో ఉండటం చాలా పెద్ద విషాదం. పాలకులు సిగ్గుతో తలవంచుకునే సమయం వచ్చింది. 20 ఏళ్లలో రాష్ట్రంలో కనీసం 4 లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు' అని ధావలే పేర్కొన్నారు. మహారాష్ట్రలో ఒకప్పుడు సోయాబీన్‌ను క్వింటాల్‌కు రూ. 11 వేలకు విక్రయించేవారని గుర్తు చేశారు. 'సోయాబీన్‌ను దిగుమతి చేసుకోవడం ప్రారంభించినప్పుడు కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)ని క్వింటాల్‌కు రూ. 4,892గా నిర్ణయించింది. అంటే సోయాబీన్ రైతు నేడు క్వింటాల్‌కు రూ. 6,000 నష్టపోతున్నాడు. అదేవిధంగా, పత్తికి ఎంఎస్‌పి క్వింటాల్‌కు రూ. 7,100 నుండి రూ. 7,500 మధ్య ఉంటుంది. పత్తి రైతులకు క్వింటాల్‌కు రూ. 6,000 కంటే తక్కువ ఆదాయం వస్తోంది. చెరకు, పాడి పరిశ్రమకు న్యాయమైన, లాభదాయక ధర (ఎఫ్ఆర్‌పి) వారికి దగ్గరగా కూడా లేదు. మహారాష్ట్రలో పాడి రైతులు లక్షల్లో ఉన్నారు. గతంలో పాడి రైతులు లీటరుకు రూ. 34 వచ్చేది. ఇప్పుడు లీటరుకు రూ. 24కు పడిపోయింది. మహారాష్ట్రలో ఉల్లి ఎగుమతిపై నిషేధం ఉన్నందున ఉల్లి రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది.

# చక్కని ఆరోగ్యం

## ఈ గింజలు రోజుకు గుప్పెడు తింటే చాలు..

గుమ్మడి గింజలు.. వీటిని క్రమం తప్పకుండా మనం తీసుకునే ఆహారంలో భాగం చేసుకోవటం వల్ల ఊహించని లాభాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఈ గింజల్లో విటమిన్ ఇ, ఫైబర్, ఐరన్, కాల్షియం, బి 2, ఫోలేట్, బీటా కెరోటిన్, మెగ్నీషియం, జింక్ వంటి పోషకాలు ఉన్నాయి. ఇవన్నీ కూడా మన బాడీకి అనేక రకాలుగా ఉపయోగపడతాయి. కాబట్టి, వీటిని రెగ్యులర్‌గా తీసుకోవడం చాలా మంచిదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. గుమ్మడి గింజల్ని రెగ్యులర్‌గా తింటే భయంకరమైన ఆరోగ్య సమస్యలు దూరమవుతాయని చెబుతున్నారు. గుండె సమస్యల నుంచి తప్పించుకునేందుకు గుమ్మడిగింజల్లోని మెగ్నీషియం హెల్ప్ చేస్తుంది. నిద్రలేమి సమస్యలతో బాధపడేవారికి గుమ్మడిగింజలు చక్కని వరం. ఎందుకంటే, ఈ గింజల్లో ట్రిప్టోఫాన్, అమైనో యాసిడ్స్ మంచి నిద్రని అందిస్తాయి. వీటితో పాటు ఇందులోని కాపర్, జింక్, సెలీనియం నిద్ర నాణ్యతను పెంచుతాయి. వీటిని తీసుకోవడం వల్ల హాయిగా నిద్రపడుతుంది. ఈ గుమ్మడి గింజల్లో పుష్కలంగా మెగ్నీషియం ఉంటుంది. వీటిని తినడం వల్ల బాడీలో కొలెస్ట్రాల్ తగ్గుతుంది. దీంతోపాటు హైబీపి కూడా తగ్గుతుంది. ఈ రెండు సమస్యలున్నవారికి గుమ్మడిగింజలు హెల్దీ స్నాక్ అని చెప్పొచ్చు. వీటిని తినడం వల్ల ఇమ్యూనిటీ కూడా పెరుగుతుంది. దీంతో సీజనల్ వ్యాధుల వంటి సమస్యల్ని దూరం చేసుకోవచ్చు. బరువు తగ్గించడంలో ఫైబర్ కీ రోల్ పోషిస్తుందని అందరికీ తెలిసిందే. దీనికోసం కూరగాయలు, ఆకుకూరలు తింటారు. అయితే, వాటిని తినలేని వారు ఈ చిన్ని గింజల్ని తీసుకోవచ్చు. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి, కడుపు నిండుగా ఉండి త్వరగా బరువు తగ్గుతారు. ఈ గింజలు రెగ్యులర్‌గా తింటే స్ట్రోక్, గుండె సమస్యలతో మరణాల ప్రమాదం తగ్గుతుంది. గుమ్మడిగింజల్లో పీచు, పిండి పదార్థాలు బాడీలో ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగ్గా చేస్తాయి. దీంతో పాటు రక్తంలో చక్కెరని తగ్గిస్తాయి. దీనికోసం రెగ్యులర్‌గా గుమ్మడి గింజల్ని తీసుకోవడం మంచిదని గుర్తుపెట్టుకోండి. గుమ్మడిగింజల్లో సహజంగానే జింక్, ఫాస్పరస్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ ఎముకల్ని బలంగా చేస్తాయి. వయసు పెరిగే కొద్దీ వచ్చే ఎముకల సంబంధిత సమస్యల్ని దూరం చేసుకోవడానికి గుమ్మడిగింజలు తీసుకోవడం మంచిది.



## తామర రేకులతో టీ..

### ప్రతిరోజూ తాగితే ఎన్ని లాభాలో



తామర పువ్వులో ఉండే విటమిన్ బి, సి, ఐరన్ వంటి పోషకాలు గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. కార్డియాక్ అరెస్ట్ వంటి గుండె సంబంధిత సమస్యలలో లోటస్ టీ టానిక్ గా పనిచేస్తుందని డాక్టర్ దీక్షా భావ్సర్ తెలిపారు. తామర పువ్వుతో తయారు చేసిన టీ రక్తపోటును నియంత్రిస్తుంది. ఈ టీని క్రమం తప్పకుండా తాగడం ద్వారా హైబీపీ సమస్యను అధిగమించవచ్చు. అయితే లో బీపీతో ఇబ్బంది పడుతున్న వారు నిపుణుల సలహా మేరకే తీసుకోవాలి. తామర పువ్వులో ఉండే అపోమోర్ఫిన్ , న్యూసిఫెరిన్ అనే పోషకాలు ఒత్తిడి, నిరాశ, ఆందోళనను ఎదుర్కోవడంలో సహాయపడతాయి. తామర పువ్వుతో చేసిన టీని క్రమం తప్పకుండా తాగడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అధిక దాహంతో బాధపడేవారికి లోటస్ టీ కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. లోటస్ టీలో ఉండే పోషకాలు దాహం తీర్చడంలో సహాయపడతాయి. లోటస్ ఫ్లవర్ టీ శరీర ఉష్ణోగ్రతను చల్లగా ఉంచడానికి కూడా సహాయపడుతుంది. పీరియడ్స్ సమయంలో చాలా నొప్పి, తిమ్మిరి ఉన్న మహిళలకు తామర పువ్వులతో తయారు చేసిన టీ ప్రయోజనకరంగా ఉంటుంది. పీరియడ్స్ సమయంలో రోజూ 2 కప్పుల ఈ టీ తాగితే ఉపశమనం లభిస్తుంది. తామర పువ్వులతో టీ తయారు చేయడానికి, ముందుగా ఒక గిన్నెలో ఒక గ్లాసు నీటిని మరిగించండి. ఇప్పుడు ఈ మరుగుతున్న నీటిలో తామర పువ్వులు వేసి కాసేపు ఉడికించాలి. ఇలా చేసేటప్పుడు నీరు, తామర పువ్వుల నిష్పత్తిని 4:1గా ఉంచాలి. దీని తరువాత, ఈ టీని 2 గంటలు చల్లబరచడానికి పక్కన ఉంచండి. ఈ నీటి మిశ్రమం చల్లారిన తర్వాత వడగట్టి అందులో కొద్దిగా గులాబీ సారాన్ని కలపాలి. రుచికరమైన లోటస్ టీ రెడీ అయినట్టే. కావాలనుకుంటే ఈ టీలో తేనె కలుపుకుని తాగితే రుచిగా ఉంటుంది.

## తలనొప్పికి ట్యాబ్లెట్ వేస్తున్నారా..? ఇక చాలు.. ఈ చిట్కాలతో రిలీఫ్..



నేటి ఉరుకులు, పరుగుల జీవితంలో తలనొప్పి అనేది ఒక సాధారణ సమస్యగా మారింది. తలనొప్పి సమస్య ఏ వయస్సులోనైనా రావొచ్చు.. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరిలోనూ కనిపిస్తుంది.. తలనొప్పి రోజువారీ కార్యకలాపాలపై ప్రభావం చూపుతుంది. ఒత్తిడి, పెరిగిన ఆందోళన, అలసట, ఎక్కువ పని లేదా ఏదైనా చెడు అలవాటు వంటివి అనేక కారణాలు ఉండవచ్చు. కొన్నిసార్లు తలనొప్పి భరించలేనిదిగా మారుతుంది. అయితే, తలనొప్పి వస్తే చాలా మంది పెయిన్ కిల్లర్ ట్యాబ్లెట్లను వినియోగిస్తుంటారు.. చిటికి మాటికి వచ్చే తలనొప్పికి నొప్పి నివారణ మందులు తీసుకోవడం ఆరోగ్యం పెను ప్రభావం చూపుతుంది. పెయిన్ కిల్లర్ ట్యాబ్లెట్ల వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో.. తలనొప్పి వచ్చినప్పుడు కొన్ని ప్రత్యేకమైన ఇంటి నివారణలను ప్రయత్నిస్తే.. నొప్పి సమస్యను దూరం చేసుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. తలనొప్పి వదిలించుకోవడానికి ఇంటి నివారణ చిట్కాలు.. హైడ్రేటెడ్ గా ఉండండి: తలనొప్పికి ఒక సాధారణ కారణం శరీరంలో నీరు లేకపోవడం. రోజూ కనీసం 8–10 గ్లాసుల నీరు తాగడం వల్ల డీహైడ్రేషన్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇంకా తలనొప్పిని కూడా తగ్గిస్తుంది. యోగా – ధ్యానం: ధ్యానం మానసిక ఆరోగ్యానికి మంచిదని భావిస్తారు. ఇది సాధారణ రోజుల్లో కూడా చేయాలి. రోజూ దీన్ని ఆచరించడం వల్ల ఒత్తిడిని తగ్గించి, తలనొప్పిని దూరం చేసుకోవచ్చు. నట్స్ తినండి: నట్స్ మానసిక ఆరోగ్యానికి మంచిదని భావిస్తారు. వాల్‌నట్‌లు, బాదంపప్పులు, జీడిపప్పు వంటి గింజలను తినడం వల్ల తలనొప్పి తగ్గుతుంది. ఎందుకంటే వాటిలో మంచి మొత్తంలో మెగ్నీషియం ఉంటుంది.. ఇది తలనొప్పిని దూరం చేస్తుంది. అల్లం టీ: అల్లం టీ తాగడం వల్ల తలనొప్పి తగ్గుతుంది. అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది తలనొప్పిని తగ్గిస్తుంది. చాలా మందికి, అల్లం టీ సాధారణ రోజుల్లో కూడా మానసిక నొప్పి నివారిణిగా పనిచేస్తుంది. విశ్రాంతి: భరించలేని తలనొప్పి ఉన్నప్పుడు విశ్రాంతి తీసుకోవడం చాలా ముఖ్యం. ఇది మనస్సును ప్రశాంతంగా ఉంచడంలో సహాయపడుతుంది. మీరు ప్రతి విషయాన్ని ఆలోచించకుండా వదిలేస్తే బాగా నిద్ర ప్రయత్నించండి.



## ఆకు కూరల్లో ఇది అమృతం..!

ఆకుకూరల్లో ఉండే పోషకాలు శరీరానికి ఎన్నో రకాలుగా ప్రయోజనాలు ఇస్తుంది. అత్యంత పోషకాలు ఉన్న ఆకు కూరలలో తోటకూర ఒకటి. అయితే ఈ తోటకూరలో ప్రధానంగా ఆకుపచ్చ, ఎరుపు తోటకూర అనే రెండు రకాలు ఉన్నాయి. తోటకూరతో పోలిస్తే ఎర్ర తోటకూర లో పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. రోజూ ఎర్ర తోటకూర తింటే వచ్చే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. ఎర్ర తోటకూరలో విటమిన్–ఏ, సి, ఈ, బి, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, ఫైబర్, ఫాస్ఫరస్,ప్రోటీన్, మాంగనీస్, ఐరన్, కాపర్, జింక్, యాంటీ ఆక్సిడెంట్స్ వంటి పోషకాలు ఎక్కువగా ఉంటాయి. వారంలో కనీసం రెండుసార్లు ఈ ఆకుకూరను తింటే హెల్త్‌కి మంచిది. రక్తంలో హిమోగ్లోబిన్ లెవల్స్ పెంచడంలో ఎర్ర తోటకూర బాగా పనిచేస్తుంది. హిమోగ్లోబిన్ తక్కువ ఉన్నవారు ఆహారంలో ఎర్ర తోటకూర తింటే మంచిది. ఎర్ర తోటకూర జీర్ణ సమస్యలను సులభతరం చేస్తుంది. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణక్రియను, మలబద్ధకం,గ్యాస్ వంటి సమస్యల నుంచి ఉపశమనం చేయడానికి సహాయపడుతుంది. కంటి ఆరోగ్యానికి ఎర్ర తోటకూర చాలా మంచిది. కంటి చూపు, కంటి,చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, రక్తాన్ని శుద్ధి చేయడానికి ఎర్ర తోటకూర ఎంతగానో ఉపయోగపడుతుంది. వృద్ధాప్య లక్షణాలను దూరం చేసి.. చర్మంపై ముడతలు, మొటిమలను పోగొట్టి ముఖాన్ని అందంగా కాంతివంతంగా ఉండేలా ఎర్ర తోటకూర చేస్తుంది. మన శరీరంలో అనేక ఆరోగ్య సమస్యలు, వ్యాధుల నుంచి దూరం చేసి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో ఎర్ర తోటకూర బెస్ట్ ఆహారం. ఎర్ర తోటకూర విటమిన్–సి, రోగనిరోధక వ్యవస్థను పెచుతుంది.

## ఎక్కువగా ఈ గింజల వాటర్ తాగుతున్నారా.. అయితే మీ ఆరోగ్యం ఇరకాటంలో పడినట్లే!



ఆరోగ్యంగా ఉండాలని చాలా మంది ఎన్నో రకాల జాగ్రత్తలు తీసుకుంటారు. ముఖ్యంగా ఆహార విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటారు. సాధారణంగా కొందరి బాడీ వేడిచేస్తుంది. చలవ కోసం కొందరు సబ్జా, చియా సీడ్స్ వాటర్ తాగుతారు. ఇవి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయని అంటుంటారు. ఇందులోని పోషకాలు శరీర ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. అయితే ఇవి ఆరోగ్యానికి మంచిదే అయిన అధికంగా తినడం వల్ల అనారోగ్య సమస్యలని కోరి తెచ్చుకున్నట్లే అని నిపుణులు అంటున్నారు. ఆరోగ్యానికి మేలు చేస్తాయని ఈ పదార్థాన్ని కూడా అధికంగా తీసుకోకూడదు. అధికంగా తీసుకుంటే తప్పకుండా అనారోగ్య సమస్యల బారిన పడతారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ మధ్య కాలంలో చాలా మంది చియా సీడ్స్ ని అధికంగా తింటున్నారు. ముఖ్యంగా వీటితో రకరకాల పదార్థాలు చేసి తింటున్నారు. చియా సీడ్స్ లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. కానీ మితంగా తీసుకుంటేనే ఆ ప్రయోజనాలు శరీరానికి చేస్తాయి. లేకపోతే అనారోగ్య బారిన పడేలా చేస్తాయి. మరి వీటిని అధికంగా తీసుకోవడం వల్ల కలిగే నష్టాలు ఏంటో చూద్దాం. సాధారణంగా చాలా మంది ఉదయం పూట చియా సీడ్స్ తాగుతుంటారు. అప్పుడప్పుడు తక్కువగా చియా సీడ్స్ తీసుకుంటే పర్లేదు. కానీ డైలీ ఎక్కువగా తీసుకుంటే సమస్యలు తప్పవు. వీటిలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణక్రియకు మంచిదే. కానీ ఎక్కువగా తాగడం వల్ల మలబద్ధకం సమస్య వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాగే ఫైబర్ ఎక్కువగా తీసుకోవడం వల్ల అతిసారం కూడా వచ్చే ప్రమాదం ఉంది. అయితే రోజుకి కేవలం రెండు టేబుల్ స్పూన్ల చియా సీడ్స్ మాత్రమే తీసుకోవాలి. ఇవే ఆరోగ్యానికి మంచిది. ఇంతకంటే ఎక్కువగా తీసుకుంటే అనారోగ్య బారిన పడటం తప్పదు. రక్తం పలచబడటం వంటి సమస్యలు ఉన్నవారు వీటిని తీసుకోకపోవడం మంచిది. ఎందుకంటే ఈ వాటర్ అధికంగా తాగితే రక్తం పలచబడటం, గాయాలు అయితే అధిక రక్తస్రావం జరుగుతుంది. ఈ సమస్యలకు మందులు వాడుతున్న వారు కూడా వీటిని వాడకపోవడం బెటర్. అలెర్జీ ఉన్నవారు ఈ చియా సీడ్స్‌ను తీసుకోకపోవడం మంచిది. ఎందుకంటే ఎక్కువగా తీసుకోవడం వల్ల చర్మ సమస్యలు వస్తాయి. అలాగే మధుమేహం ఉన్నవారు కూడా ఈ గింజలను తీసుకోకూడదు. ఎందుకంటే రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. దీనివల్ల సమస్య తీవ్రమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి ఈ సమస్య ఉన్నవారు పూర్తిగా ఈ గింజలను తీసుకోకపోవడం మంచిది. అలాగే జీర్ణ సమస్యలతో బాధపడుతున్న వారు అసలు వీటి జోలికి పోకూడదు. ఇందులోని ఫైబర్ జీర్ణ క్రియ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కానీ అధికంగా తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో కూడా ఈ సమస్యలు ఉన్నవారు చియా సీడ్స్ జోలికి పోవద్దు.

## భోజనం తిన్న వెంటనే కడుపు నొప్పి వస్తుందా?



నేటి జీవనశైలి, ఆహారం అలవాట్ల కారణంగా పలురకాల ఆరోగ్య సమస్యలు దాడిచేస్తున్నాయి. ముఖ్యంగా అల్పాహారం తీసుకున్న మొదలు నిద్రపోయే వరకు మనం చేసే చిన్న చిన్న పొరపాట్లు మన ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. కొందరికి భోజనం చేసిన వెంటనే కడుపునొప్పి వస్తుంది. కొంచెం తిన్నా కూడా ఎక్కువ తిన్నట్లు అనిపిస్తుంది. కడుపులో అల్సర్, థైరాయిడ్, గుండెల్లో మంట, మలబద్ధకం, ఒత్తిడి కారణంగా ఏదైనా తిన్న తర్వాత కూడా కడుపు నొప్పి వచ్చే అవకాశం ఉంది. కాబట్టి తిన్న వెంటనే కడుపునొప్పి రాకుండా ఉండాలంటే కొన్ని చిట్కాలు పాటిస్తే సరిపోతుంది. ఆహారం జీర్ణం కావడానికి నీరు అవసరం. కానీ చాలా మంది అవసరమైన దానికంటే తక్కువ నీరు తాగుతారు. దీని వల్ల శరీరంలో నీటి లోపం ఏర్పడి తిన్న ఆహారం సరిగా జీర్ణం కాదు. ఇది కడుపులో నొప్పి లేదా తిమ్మిరి అనుభూతిని కలిగిస్తుంది. కాబట్టి, భోజనం తర్వాత, రోజూలో అధికంగా నీరు త్రాగే అలవాటును పెంచుకోవాలి. చాలా మంది భోజనం చేసిన వెంటనే మంచం మీద పడుకుంటారు. పడుకున్నప్పుడు కడుపులోని ఆమ్లం వెనుకకు, పైకి కదులుతుంది. తిన్న వెంటనే పడుకునే అలవాటు వల్ల కడుపు నొప్పి, తిమ్మిర్లు వస్తాయి. అలాగే కొంతమంది అతిగా తింటారు. ఒకేసారి ఎక్కువ ఆహారం తీసుకోవడం వల్ల కడుపు నొప్పి వస్తుంది. అలాగే పేలవమైన జీర్ణక్రియ కడుపు నొప్పికి కారణం కావచ్చు. కాబట్టి నెమ్మదిగా జీర్ణమయ్యే, అసిడిక్ ఫుడ్, బ్రెడ్, స్పైసీ ఫుడ్ జీర్ణమవడం కష్టమైన ఆహారాన్ని వీలైనంత తగ్గించడం మంచిది. పండ్ల రసం, ప్రాసెస్ చేసిన చీజ్ వంటి ఆమ్ల ఆహారాలు తీసుకోవడం కూడా కడుపు నొప్పికి కారణం అవుతాయి. అలాగే భోజనం చేసిన వెంటనే స్వీట్స్ తీసుకోవడం తగ్గించాలి. ఇలా చేయడం వల్ల ఈ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. తిన్న తర్వాత కడుపునొప్పి రాకుండా ఉండాలంటే కాసేపు నడవడం అలవాటు చేసుకోవాలి. రాత్రి భోజనం చేసిన తర్వాత కనీసం అరగంటైనా నడవాలని నిపుణులు చెబుతున్నారు. ఇది కడుపు సంబంధిత సమస్యలను నివారిస్తుంది.



# సినిమా



## అనుష్క బర్త్‌డే స్పెషల్.. ఘాటి ఫస్ట్ లుక్ రిలీజ్

టాలీవుడ్ నటి అనుష్క శెట్టి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ఘాటి ఈ సినిమాకు వేదం, కంచె చిత్రాల దర్శకుడు జాగర్లమూడి కృష్ణ (క్రిష్) దర్శకత్వం వహిస్తున్నాడు. 4 ఏండ్ల నుంచి షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నేడు షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. అయితే నేడు అనుష్క పుట్టినరోజు సందర్భంగా ఆమెకి శుభాకాంక్షలు తెలుపుతూ ఘాటి నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు మేకర్స్. బాధితురాలు, క్రిమినల్, లెజెండ్. అంటూ అనుష్క పోస్టర్‌ని పంచుకున్నారు. ఈ పోస్టర్‌ను చూస్తుంటే.. అరుంధతి తర్వాత మళ్లీ అలాంటి పవర్‌ఫుల్ రోల్‌లో అనుష్క నటించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమా గ్లింప్స్‌ను నేడు సాయంత్రం 4.05 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. కొండపోలం వంటి భారీ డిజాస్టార్ తర్వాత క్రిష్ దర్శకత్వంలో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్ తెరకెక్కిస్తుంది.



## కమల్‌హాసన్ 'థగ్ లైఫ్' టీజర్ రిలీజ్

లోకనాయకుడు కమల్‌హాసన్ హీరోగా దిగ్గజ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'థగ్ లైఫ్'. 'నాయగన్' (నాయకుడు 1987) తర్వాత దాదాపు 37 ఏండ్ల తర్వాత వీరిద్దరి కాంబినేషన్ లో ఈ సినిమా రాబోతుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రంలో కమల్‌హాసన్ రంగరాయ శక్తివేల్ నాయకర్ అనే శక్తివంతమైన పాత్రలో నటిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. శింబు, అశోక్ సెల్వన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం జూన్ 05 2025న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి రీలీజ్ టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ టీజర్ చూస్తుంటే.. కమల్ హాసన్ విశ్వరూపం, విక్రమ్ తర్వాత మళ్లీ అలాంటి పవర్‌ఫుల్ రోల్‌లో నటించబోతున్నట్లు తెలుస్తుంది. రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను రాజ్ కమల్ ప్రోడక్షన్ బ్యానర్‌పై కమల్ హాసన్



## దుల్కర్ బ్యూటీతో విజయ్ దేవరకొండ రొమాన్స్

సోషల్ మీడియా, ఓటీటీలు వచ్చిన అనంతరం సినిమాలలోని పాటలే కాకుండా ప్రైవేట్ ఆల్బమ్స్, సాంగ్స్ మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటున్న విషయం తెలిసిందే. అలా సూపర్ హిట్ అయిన సాంగ్స్‌లో హీరియే కూడా ఒకటి. మలయాళం నటుడు దుల్కర్ సల్మాన్, జాస్లీన్ రాయల్ జంటగా నటించిన ఈ పాట యూట్యూబ్‌తో పాటు అన్ని మ్యూజిక్ యాప్స్‌లో ఛార్ట్ బస్టర్‌గా నిలిచింది. అయితే హీరియే పాటతో క్రేజ్ తెచ్చుకున్న జాస్లీన్ రాయల్ తాజాగా విజయ్ దేవరకొండతో కూడా ఒక ప్రైవేట్ ఆల్బమ్ చేయబోతున్నట్లు తెలుస్తుంది. రీసెంట్‌గా విజయ్ దేవరకొండ, దుల్కర్ సల్మాన్, జాస్లీన్ రాయల్ కలిసి దిగిన ఫొటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఫొటో బయటికి వచ్చాకనే విజయ్ ఒక ప్రైవేట్ ఆల్బమ్ చేయబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా.. దీనికి సంబంధించి అధికారిక అప్‌డేట్ కూడా త్వరలోనే రానున్నట్లు తెలుస్తుంది.



## 'పూరి' నెక్స్ట్ హీరో ఎవరో తెలుసా

టాలీవుడ్ డేరింగ్ అండ్ డ్యాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ . ప్రస్తుతం ఆయన వరుస ఫ్లాప్స్‌తో సతమతవుతున్నారు. ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన పూరికి ఇప్పుడేమైందని చర్చించుకుంటున్నారు. సాక్షాత్తు రాజమౌళి తండ్రి, రచయిత విజేంద్రప్రసాద్.. పూరిలా పనిచేయాలి, రాయాలి అని ఎంతో తాపత్రయ పడేవాడు. ఇప్పుడు ఆయన రాతల్లో లోపమో లేదా నయా జెనరేషన్‌కి ఆయన సినిమాలు ఎక్కట్లేదేమో తెలీదు. అయితే ఒకప్పుడు స్టార్ హీరోలు ఆయనతో సినిమాలు చేయడానికి క్యూ కట్టేవారు. కానీ.. ఇప్పుడు ఆయనకు హీరోలే దొరకట్లేదట.. ప్రస్తుతం ఆయన ఓ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోని తన నెక్స్ట్ సినిమా కోసం ఫిక్స్ చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇంతకీ ఆ హీరో ఎవరంటే.. విజయ్ దేవరకొండ 'లైగర్' ఉస్తాద్ రామ్ పోతినేని ' డబుల్ ఇస్మార్ట్' సినిమాలతో చతికిలపడ్డ పడ్డ పూరి ఈ సారి గట్టిగ బౌన్స్ బ్యాక్ అవుదామని ఫిక్స్ అయ్యాడు. ఈ నేపథ్యంలోనే హీరో అన్వేషణలో పడ్డ పూరికి ఏ హీరో ఓకే చెప్పట్లేదట. అయితే పూరి బెస్ట్ ఫ్రెండ్ సినిమాటోగ్రాఫర్ శ్యామ్ కే నాయుడు మేన అల్లుడు, టాలెంటెడ్ యాక్టర్ సందీప్ కిషన్ ఒక కథకి సెలెక్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఇంకా అఫీషియల్ గా ఎలాంటి ప్రకటన రాకపోయినా దాదాపు ఫిక్సే అంటున్నాయి ఫిలింనగర్ సర్కిల్స్. వాస్తవానికి లైగర్ సినిమా తర్వాత పూరి విజయ్‌తోనే 'జనగణమన' ప్రాజెక్ట్ చేయాల్సి ఉంది. కానీ.. లైగర్ డిజాస్టర్ తర్వాత ఆ మూవీ ఆగిపోయింది. పూరి డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన 'జనగణమన' మొదట్లో మహేష్ బాబుతో తీయాలని ప్లాన్ చేసిన వర్కౌట్ కాలేదు. దీంతో ఈ డైరెక్టర్ ఇస్మార్ట్ శంకర్ సీక్వెల్ డబుల్ ఇస్మార్ట్ తీసి మరింతా బొక్కాబోర్లాపడ్డాడు.





## పుష్ప కోసం తమన్

### దేవి శ్రీ ప్రసాద్ సరిపోవట్లేదా

ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ హీరోగా తెరకెక్కుతున్న చిత్రం 'పుష్ప: ది రూల్' సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాకి దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించాడు. అయితే ఈ సినిమా రిలీజ్ దగ్గరపడుతుండటంతో మేకర్స్ మ్యూజిక్‌లో పలు మార్పులు చేసినట్లు తెలుస్తోంది. డీఎస్పీతో పాటు స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ పుష్ప వర్ల్డ్ లోకి ఎంటర్ అయినట్లు సమాచారం. ఇంతకీ ఎం జరుగుతుందంటే.. పుష్ప2 విడుదలకు కౌంట్‌డౌన్ మొదలైన తరుణంలో ఈ సినిమా టీమ్‌లోకి తమన్ ఎంటర్ అయినట్లు వార్తలు వస్తున్నాయి. దేవిశ్రీ ప్రసాద్‌తో పాటు తమన్ కూడా పుష్ప 2 బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ చేశారని తెలుస్తోంది. దేవిశ్రీ ప్రసాద్ ఇచ్చిన స్కోర్ పుష్ప 2 మేకర్స్‌కు నచ్చకపోవటంతో, మార్పులను సూచించారని సమాచారం. అయితే దేవిశ్రీ హైదరాబాదులో మ్యూజికల్ కన్సర్ట్ పేరుతో రెండువారాల సమయం తీసుకున్నాడు. పుష్ప 2 కు కోసం సమయాన్ని కేటాయించలేకపోవటంతో.. మేకర్స్ తమన్‌ను అప్రోచ్ అయినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

# డొనాల్డ్ ట్రంప్ జీతం నెలకు 3.3 కోట్ల రూపాయిల జీతం



**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన వ్యక్తికి అనేక ప్రయోజనాలు లభిస్తాయి. ఆ ప్రయోజనాలు అద్భుతంగా ఉంటాయి. అమెరికా అధ్యక్షుడు వైట్ హౌస్ లో నివాసం ఉంటారు. అక్కడ 24/7 పాటు సెక్యూరిటీ ఉంటుంది. ఈగ కూడా వాలనివ్వకుండా సెక్యూరిటీ సిబ్బంది చూసుకుంటారు.. అమెరికా అధ్యక్షుడికి వార్షిక వేతనంగా నాలుగు లక్షల డాలర్ల వేతనం లభిస్తుంది. భారతీయ కరెన్సీ ప్రకారం చూసుకుంటే అది 3.3 కోట్ల వరకు ఉంటుంది. ఆ మొత్తాన్ని ఇవ్వాలని 2001లో అమెరికా కాంగ్రెస్ నిర్ణయించింది. అప్పటినుంచి అమెరికా అధ్యక్షుడి వేతన విషయంలో ఎటువంటి మార్పు లేదు. ఇక అమెరికా అధ్యక్షునిగా పనిచేసి.. రిటైర్ అయిన వారికి ప్రయోజనాల రూపంలో ప్రతి ఏడాది రెండు లక్షల డాలర్లు లభిస్తాయి. ఇతర అలవెన్స్ ల కింద లక్ష డాలర్లు అందుతాయి. వేతనం మాత్రమే కాకుండా అధికారిక ఖర్చులకోసం, వ్యక్తిగత ఖర్చులకోసం జీతంతో పాటు 50 వేల డాలర్లు లభిస్తాయి. అయితే ఇవి పన్ను రహితంగా ఉంటాయి. ప్రయాణ ఖర్చులకు 1,00,000 డాలర్లు లభిస్తాయి. అధ్యక్షుడు వినోదం కోసం 19 వేల డాలర్లు అందుతాయి. ఈ ప్రకారం చూసుకుంటే అధ్యక్షుడికి ప్రతి సంవత్సరం 5.69 లక్షల డాలర్లు లభిస్తాయి. కొత్త అధ్యక్షుడు వైట్ హౌస్ లో అడుగు పెట్టడానికి ముందు దానిని అందంగా అలంకరిస్తారు. దీనికోసం లక్ష డాలర్లు వెచ్చిస్తారుఇక అమెరికా అధ్యక్షుడు నివాసముండే వైట్ హౌస్ ను 1800 సంవత్సరంలో నిర్మించారు. ప్రస్తుతం ఈ భవన సముదాయం 55 వేల చదరపు అడుగుల విస్తీర్ణాన్ని కలిగి ఉంది. ఇందులో 132 గదులు ఉన్నాయి. 35 బాత్ రూం లు ఉన్నాయి. ఇందులో టెన్నిస్ కోర్టు ప్రత్యేకంగా ఉంటుంది. జాగింగ్ ట్రాక్ అధునాతనంగా ఉంటుంది. మూవీ థియేటర్, ఈతకొలను వంటి సదుపాయాలు కూడా ఉంటాయి. అధ్యక్షుడి కోసం ఇక్కడ నిత్యం ఐదుగురు వంటవాళ్లు పనిచేస్తుంటారు. అధ్యక్షుడు కోరుకున్న విధంగా వంటలు వండి సర్వ్ చేస్తుంటారు.వైట్ హౌస్ మాత్రమే కాకుండా అమెరికా అధ్యక్షుడికి బ్లయిర్ హౌస్ అనే గెస్ట్ హౌస్ కూడా ఉంటుంది. ఇది వైట్ హౌస్ కంటే చాలా పెద్దది. 70 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంటుంది. ఇందులో 119 గదులు ఉంటాయి. గెస్ట్ ల కోసం 20 పడక గదిలో ఉంటాయి. 35 స్నానాల గదులు ఉంటాయి. ఇందులో నాలుగు డైనింగ్ హాల్స్, జిమ్, సెలూన్ వంటివి కూడా ప్రత్యేకంగా ఉంటాయి.అమెరికా అధ్యక్షుడు కోసం క్యాంప్ డేవిడ్ పేరుతో హిల్ గెస్ట్ హౌస్ కూడా ఉంటుంది. ఇది మేరీ ల్యాండ్ రాష్ట్రంలో 128 ఎకరాలలో విస్తరించి ఉంది. హిల్ గెస్ట్ హౌస్ ను మొదట రుజ్ వెల్ట్ ఉపయోగించాడు. దీనిని ఎక్కువగా దౌత్యపరమైన విషయాలు చర్చించడానికి ఉపయోగిస్తారు.. అప్పట్లో ఈ కేంద్రం వేదికగానే ఈజిప్ట ? ఇజ్రాయిల్ దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. దీనిని క్యాంపు డేవిడ్ ఒప్పందం అని కూడా పిలుస్తారు.అమెరికా అధ్యక్షుడు ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో ప్రయాణిస్తారు. ఇందులో అనేక సౌకర్యాలు ఉంటాయి. ఈ విమానం గాలిలో ఉండగానే ఇంధనం నింపుకుంటుంది. ఇక మెరైన్ వన్ అనే హెలికాప్టర్ అమెరికా అధ్యక్షుడికి సేవలు అందిస్తుంది. ఇది గంటకు 241 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. బాంబు పేలుళ్లను కూడా ఇది తట్టుకుంటుంది. దీనికి మూడు ఇంజిన్లు ఉంటాయి. ఒక్కటి విఫలమైనా మిగతా రెండు ఇంజన్లతో ఆ హెలికాప్టర్ నడుస్తుంది. అయితే ఇలాంటి హెలికాప్టర్లు ఐదు ఉన్నాయి. శత్రువుల నుంచి అధ్యక్షుడిని కాపాడేందుకు ఇలా హెలికాప్టర్లను ఉపయోగిస్తున్నారు.ఇక అమెరికా అధ్యక్షుడు ప్రయాణించే కారు పేరు బీస్ట్. ఇది అద్భుతమైన ఫీచర్లను కలిగి ఉంటుంది. అత్యంత భారీ భద్రత ప్రమాణాలతో దీనిని రూపొందించారు. అమెరికా అధ్యక్షుడు తను వెళ్లిన ప్రతి దేశానికీ.. ఈ కారు పరుగులు పెడుతుంటుంది. అమెరికా అధ్యక్షుడు మాత్రమే కాదు.. వారి కుటుంబ సభ్యులకు ఈ కారులో 24/7 అత్యంత రహస్య భద్రత ఉంటుంది.

# భారత్‌కు బాసటగా అగ్రరాజ్యం



**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్ష ఎన్నికలు ముగిశాయి. హోరాహోరిగా జరిగిన ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్ తన సమీప ప్రత్యర్థి, డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలపై విజయం సాధించారు. అధ్యక్షుడిగా విజయం సాధించిన నేపథ్యంలో త్వరలో ట్రంప్ ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ గెలిచిన తర్వాత.. ప్రపంచం మొత్తం అతడి పరిపాలన ఎలా ఉండబోతుందో అంచనా వేస్తోంది. ఈ క్రమంలో భారత మీడియా కూడా ట్రంప్ పరిపాలించే విధానంపై విశ్లేషణ చేసింది. ముఖ్యంగా అమెరికా ? భారత సంబంధాలు ఎలా ఉంటాయోనని ఒక అంచనా వేసింది. ఎన్నికల ప్రచారం సమయంలో " అమెరికాకు సంబంధించి ఫారిన్ అఫైర్స్ ను పునరుద్ధరిస్తామని" ట్రంప్ పదే పదే ప్రకటించారు. అమెరికా అధ్యక్షుడిగా తొలిసారి ఎన్నికైన తర్వాత.. తమ దేశానికి సంబంధించిన ప్రయోజనాల విషయంలో ట్రంప్ విశేషమైన ప్రాధాన్యం ఇచ్చారు. ముఖ్యంగా ఇరాన్ అణు ఒప్పందం, పారిస్ వాతావరణ ఒప్పందం అందులో ముఖ్యమైనవి. ఇక కీలకమైన అంతర్జాతీయ ఒప్పందాలను కూడా ట్రంప్ వివిధ దేశాలతో కుదుర్చుకున్నారు. కొన్ని దేశాలతో స్నేహపూర్వకంగా మెలిగారు. మరికొన్ని దేశాలతో యుద్ధ వాతావరణం కొనసాగించారు. అమెరికా ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉన్న ఏ విధానాన్ని అయినా సరే ట్రంప్ తోసిపుచ్చారు. ఇప్పుడు మళ్లీ అమెరికాను అగ్ర పథం లో నిలబెడదామని ట్రంప్ ఎన్నికల సమయంలో పదేపదే వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో ట్రంప్ మరొకసారి అమెరికా అధ్యక్షుడైన తర్వాత.. భారతదేశంలో సహా ఇతర దేశాలతో అమెరికా కుదుర్చుకున్న ఒప్పందాలపై ప్రభావం చూపించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. దౌత్యం, వలసలు, వాణిజ్యం, సైనిక సహకారం వంటివి ప్రధాన పాత్ర పోషిస్తాయని సమాచారం.భారత్ అమెరికా మధ్య వాణిజ్య సంబంధాలు ఎన్నో సంవత్సరాల నుంచి సాగుతున్నాయి. ఈ క్రమంలో ఇటీవల అమెరికా నుంచి ఇతర దేశాలకు ఎగుమతి చేసే ఉత్పత్తులపై అత్యధిక సుంకాలను విధిస్తున్నారని ట్రంప్ మండిపడ్డారు. తాము కూడా ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై అదే విధంగా వసూలు చేస్తామని హెచ్చరించారు. అయితే ఈ జాబితాలో భారత్ కు మినహాయింపు లభించే అవకాశం ఉండకపోవచ్చు.. భారత్ గొప్ప దేశమని, మిత్ర దేశమని, మోడీ తనకు మంచి మిత్రుడని, గొప్ప నాయకుడని ట్రంప్ వ్యాఖ్యానించారు. అదే సమయంలో పన్నుల విషయాన్ని ప్రస్తావించారు. ఈ ప్రకారం చేసుకుంటే ట్రంప్ ఎలా వ్యవహరిస్తారు అనే విషయాన్ని ప్రముఖంగా ప్రస్తావించాల్సిన అవసరం లేదు.మన దేశం నుంచి అమెరికాకు ఉద్యోగాల నిమిత్తం అనేకమంది వెళుతుంటారు. హెచ్ -1 బీ వీసాల మీదుగా వారు అమెరికాకు వెళ్తుంటారు. మన దేశానికి చెందిన ఐటీ కంపెనీలు ఇలా అమెరికాకు పంపిస్తుంటాయి. ఈ క్రమంలో ఈ విధానాన్ని ట్రంప్ తీవ్రంగా వ్యతిరేకించారు. అంతేకాదు ఆయన అధ్యక్షుడిగా ఉన్నప్పుడే అమెరికా జీతాలతో సమానంగానే హెచ్ ? 1 బీ వీసా దారులకు ఇవ్వాలని ప్రతిపాదన వచ్చింది. అమెరికా భారత్ మధ్య సైనిక ఒప్పందాలు ఎప్పటినుంచో ఉన్నాయి. బైడన్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, అమెరికాకు చెందిన జనరల్ ఎలక్ట్రిక్ ఏరోస్పేస్ కీలక ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఇవే కాకుండా క్రిటికల్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీ ఒప్పందం కూడా రెండు దేశాల మధ్య జరిగింది. అమెరికా అధ్యక్షుడిగా ఎవరున్నప్పటికీ పసిఫిక్ ప్రాంతంలో చైనా ను నిలువరించడం ప్రధాన లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. ఈ ప్రకారం చూసుకుంటే రెండు దేశాల మధ్య సైనిక సహకారం కొనసాగే అవకాశం కనిపిస్తోంది. రెండు దేశాల ఉమ్మడి లక్ష్యానికి క్వాడ్ కూటమి కూడా సహకరించే అవకాశం కనిపిస్తోంది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అనేక సందర్భాల్లో తన వాణి వినిపించిన ట్రంప్.. పాకిస్తాన్ తో చేస్తున్న పోరాటంలో భారత్ కు సహకరించవచ్చని తెలుస్తోంది.

## జాకీల సాయంతో లేపిన అమ్మవారి ఆలయం..



**చెన్నై:** పొన్నేరి సమీపం తిరేవేంగిడపురం గ్రామంలో కృష్ణన్ మారియమ్మన్ ఆలయం ఉంది. ఈ ఆలయంలో వినాయకుడు, ఆంజనేయుడు, దుర్గ, షణ్ముగ, కౌమారి, వైష్ణవి, మహేశ్వరి తదితర దేవతామూర్తులకు ప్రత్యేక సన్నిధులు నిర్మించారు. ఈ ఆలయంలో ప్రతి శుక్రవారం జరిగే పూజలకు భక్తులు పెద్దసంఖ్యలో వస్తుంటారు. ఆలయం సమీపంలోని రోడ్డును పునరుద్ధరించే ప్రతిసారి రోడ్డు ఎత్తు పెరుగుతోంది. దీంతో, ఆలయం రోడ్డు కంటే కిందకు వెళ్లింది. ప్రస్తుతం పొన్నేరి పరిసర ప్రాంతాల్లో జాకీలతో సాయంతో 'లిఫ్టింగ్' విధానంలో భవనాల ఎత్తు పెంచే పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో, ఈ లిఫ్టింగ్ విధానంలో ఆలయం ఎత్తు పెంచాలని నిర్వాహకులు నిర్ణయించారు. ఓ సంస్థ సాయం తో జాకీలు ఏర్పాటుచేసి క్రమక్రమంగా లిఫ్టింట్ చేశారు. 20 రోజుల లిఫ్టింగ్‌లో ఆలయం మూడడుగుల ఎత్తు లేపారు. మరో రెండు నెలలో ఆలయంలో జీర్ణోద్ధరణ చేపట్టి కుంభాభిషేకం నిర్వహిస్తామని ఆలయ నిర్వాహకులు ఆర్‌ఎన్ బాలాజి సర్కార్ తెలిపారు.

# సీఐఏ చీఫ్‌గా ఇండియన్‌కు ఛాన్స్?



న్యూయార్క్: సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ చీఫ్‌గా కశ్యప్ పటేల్‌కు అవకాశం దక్కనున్నది. అమెరికా కొత్త అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్.. భారతీయ సంతతికి వ్యక్తికి ఆ కీలక పదవిని అప్పగించే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ట్రంప్ కోసం ఏపని అయినా చేసేందుకు కశ్యప్ సిద్దంగా ఉన్నారు. అయితే కశ్యప్ పటేల్‌కు గుజరాతీ మూలాలు ఉన్నాయి. ఈస్ట్ ఆఫ్రికాలో ఆయన పేరెంట్స్ పెరిగారు. 1970 దశకంలో ఆయన తండ్రి ఉగాండా నుంచి వలస వచ్చారు. 1980లో న్యూయార్క్ గార్డెన్ సిటీలో ఆయన జన్మించారు. హిందువుగా ఆయన పెరిగారు. వర్ణ వివక్షకు వ్యతిరేకంగా ఆయన పోరాడారు. రిచ్‌మండ్ యూనివర్సిటీలో ఆయన గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. న్యూయార్క్‌లో లా డిగ్రీ చదివారు. యూకేలోని యూనివర్సిటీ కాలేజీ లండన్ ఫాకల్టీ ఆఫ్ లాస్ నుంచి ఇంటర్నేషనల్ లా సర్టిఫికేట్ పొందారు. రక్షణశాఖ మాజీ కార్యదర్శి క్రిస్టోఫర్ మిల్లర్ వద్ద పనిచేశారు. నేషనల్ సెక్యూర్టీ కౌన్సిల్‌లో కౌంటర్ టెర్రరిజం సీనియర్ డైరెక్టర్‌గా చేశారు. గతంలో డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వ సమయంలో.. ఐసిస్, ఆల్‌ఖయిదా కీలక నేతల హత్యలకు మిషన్ నడిపించారు. హౌజ్ కమిటీకి చెందిన ఇంటెలిజెన్స్‌కు నేషనల్ సెక్యూర్టీ అడ్వైజర్‌గా చేశారు. 2016 ఎన్నికల్లో రష్యా ప్రమేయంపై విచారణాధికారిగా చేశారు. లాయర్‌గా అనేక కేసుల్ని వాదించారు. హత్యలు, నార్కో ట్రాఫికింగ్, ఆర్థిక నేరాల గురించి ఫెడరల్ కోర్టుల్లో వాదించారు. 2019లో ట్రంప్ టీంలో కశ్యప్ పటేల్ చేరినట్లు ఓ రిపోర్టు ద్వారా తేలింది. గత పాలన సమయంలో సీఏఐ డిప్యూటీ డైరెక్టర్‌గా కశ్యప్ పటేల్‌ను నియమించాలని ట్రంప్ ప్లాన్ వేసినట్లు తెలిసింది.

## మరణశిక్షపై ఏఐ లాయర్‌కు ప్రశ్న వేసిన సీజేఐ చంద్రచూడ్




**న్యూఢిల్లీ:** చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ ఇవాళ ఢిల్లీలో నేషనల్ జుడిషియల్ మ్యూజియంను ప్రారంభించారు. ఆ సమయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు చెందిన లాయర్‌కు ఓ ప్రశ్న వేశారు. ఏఐ లాయర్‌ను ఆయన తన ప్రశ్నతో పరీక్షించారు. భారత్‌లో మరణశిక్ష రాజ్యాంబద్ధమేనా అని ప్రశ్నించారు. ఆ ప్రశ్నకు కృత్రిమ మేధకు చెందిన లాయర్ సమాధానం ఇచ్చారు. అడ్వకేట్ టై కట్టుకుని, కంటి అద్దాలు ధరించిన ఆ ఏఐ లాయర్ మాట్లాడుతూ.. అవును, మరణశిక్ష భారత్‌లో రాజ్యాంగబద్ధమే అని పేర్కొన్నారు. చాలా అరుదైన కేసుల్లో మాత్రమే ఆ శిక్షను ఖరారు చేస్తారని, చాలా హేయమైన నేరాలకు సుప్రీంకోర్టు ఆ శిక్ష వేస్తుందన్నారు. ఏఐ లాయర్ ఇచ్చిన సమాధానంతో సీజే చంద్రచూడ్ ఆశ్చర్యపోయారు. స్మైల్ ఇస్తూ ఆయన అక్కడ నుంచి కదిలారు. సోమవారం నుంచి కొత్త సీజేగా బాధ్యతలు స్వీకరించనున్న జస్టిస్ సంజీవ్ ఖన్నా కూడా ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బెంగళూరులో మెరిసిన బ్రిటన్ మాజీ ప్రధాని.. భార్యతో కలిసి కాఫీషాప్‌లో సందడి



బ్రిటన్ మాజీ ప్రధాని, భారత సంతతికి చెందిన రిషి సునాక్ బెంగళూరులో మెరిశారు. తన భార్య అక్షతా మూర్తి తో కలిసి ఓ కాఫీ షాప్‌లో సందడి చేశారు. స్థానికులతో ఫొటోలు, సెల్ఫీలు దిగుతూ ఆకట్టుకున్నారు. రిషి సునాక్, ఆయన భార్య అక్షతా మూర్తి ఇటీవలే బెంగళూరులోని థర్డ్ వేవ్ కాఫీ షాప్‌లో కాఫీ డేట్‌ను ఆస్వాదించారు. ఇద్దరూ టేబుల్ వద్ద కాఫీని ఎంజాయ్ చేస్తూ సరదాగా కబుర్లు చెప్పుకుంటూ కనిపించారు. ఆ సమయంలో కాఫీ షాప్‌కు వెళ్లిన స్థానికులు రిషి సునాక్ జంటను చూసి థ్రిల్ అయ్యారు. వారితో ఫొటోలు, సెల్ఫీలు దిగేందుకు ఎగబడ్డారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. కాగా, రిషి సునాక్ 2022 నుంచి 2024 వరకు యూకే ప్రధాన మంత్రిగా పనిచేసిన విషయం తెలిసిందే. ఇటీవలే జరిగిన ఎన్నికల్లో రిషి సునాక్ పార్టీ ఓటమి చవి చూసింది. ఇన్ఫోసిస్ సంస్థ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి సుధామూర్తి కుటుంబం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎంతో విజయవంతంగా ఓ సాఫ్ట్‌వేర్ సంస్థను నడుపుతున్నప్పటికీ సాదాసీదా జీవితాన్ని గడుపుతుంటారు. వీరి కుమార్తే అక్షతా మూర్తి. అక్షత.. రిషి సునాక్‌కు ప్రేమ వివాహం చేసుకుంది. రిషి యూకే ప్రధానిగా ఉన్న సమయంలో అక్షతా మూర్తి బెంగళూరు వీధుల్లో తన తండ్రితో కలిసి షాపింగ్ చేసిన విషయం తెలిసిందే. తండ్రి నారాయణమూర్తి, తల్లి సుధామూర్తి, ఇద్దరు కుమార్తెలు అనౌష్క, కృష్ణతో కలిసి నగరంలోని రాఘవేంద్ర మఠాన్ని సందర్శించారు. అయితే, ఆ టైంలో ఎలాంటి భద్రత లేకుండా సాధారణ పౌరుల్లా అక్కడ మొత్తం కలియతిరగడం అప్పట్లో హాట్‌టాపిక్‌గా మారింది. అంతేకాదు పలు సందర్భాల్లోనూ వీరు సిలికాన్ సిటీలో సందడి చేశారు.

## ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడిన మోదీ



**న్యూఢిల్లీ:** అమెరికా 47వ దేశాధ్యక్షుడిగా ఎన్నికైన రిపబ్లికన్ నేత డోనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్‌లో సంభాషించారు. భారత్, అమెరికా మధ్య ఉన్న వాణిజ్య బంధాన్ని గుర్తు చేశారు. ట్రంప్ తొలి దశ పాలన సమయంలో.. ఆయనకు మోదీ మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. ఆ జ్ఞాపకాలను మోదీ నెమరేసుకున్నారు. 2019 సెప్టెంబర్‌లో హ్యూస్టన్‌లో జరిగిన హౌడీ మోడీ ఈవెంట్‌ను కూడా ప్రధాని మోదీ గుర్తు చేశారు. 2020 ఫిబ్రవరిలో నమస్తే ట్రంప్ పేరుతో అహ్మదాబాద్‌లో కార్యక్రమాన్ని నిర్వహించిన విషయం తెలిసిందే. అమెరికా, భారత్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం గురించి మాట్లాడారు. టెక్నాలజీ, రక్షణ, ఎనర్జీ, అంతరిక్ష రంగాలతో పాటు ఇతర రంగాల్లోనూ సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు ఇద్దరూ పేర్కొన్నారు.

## ఎట్టిపరిస్థితుల్లో అలా చేయకూడదు



ప్రభుత్వ ఉద్యోగ నియామక ప్రక్రియ నిబంధనలకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. రిక్రూట్‌మెంట్ మధ్యలో రూల్స్ మార్చకూడదని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. ఈ మేరకు సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం గురువారం ఉదయం కీలక తీర్పు వెల్లడించింది. ఉద్యోగ నియామక ప్రక్రియ నిబంధనలు ఏకపక్షంగా ఉండకూడదని కోర్టు స్పష్టం చేసింది. రాజ్యాంగంలో పేర్కొన్న ఆర్టికల్ 14కు అనుగుణంగా ఉండాలని తెలిపింది. వివక్షకు తావులేకుండా ఉండాలని పేర్కొంది. ప్రభుత్వ ఉద్యోగ నియామక ప్రక్రియలో పారదర్శకత తప్పనిసరి అని సూచించింది. ఇక రిక్రూట్‌మెంట్ మధ్యలో నిబంధనలను మారిస్తే అభ్యర్థులు గందరగోళానికి లోనవుతారని వివరించింది. అందుకే ఉద్యోగ నియామక ప్రక్రియ ప్రారంభానికి ముందు ఒకసారి నిర్ణయించిన రూల్స్‌ను ఎట్టిపరిస్థితుల్లో మధ్యలో మార్చకూడదని స్పష్టం చేసింది.

## కేంద్రం కీలక నిర్ణయం



దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకూ తీవ్రమవుతోంది. గత కొన్ని రోజులుగా ఢిల్లీ -ఎన్సీఆర్ ప్రాంతంలో గాలి నాణ్యత చాలా పేలవమైన స్థాయిలో నమోదవుతోంది. ఏక్యూఐ లెవల్స్ రాజధాని ప్రాంతంలో 400కుపైనే నమోదవుతోంది. పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానాల్లో రైతులు తమ పంట వ్యర్థాలను తగలబెడుతుండటంతో రాజధాని ప్రాంతంలో ఈ పరిస్థితి తలెత్తుతోంది. కాలుష్య నియంత్రణకు పాలకులు ఎన్ని చర్యలు చేపట్టినా ఫలితం ఉండటం లేదు. రోజురోజుకూ గాలి నాణ్యత క్షీణిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పంట వ్యర్థాలను దహనం చేసే రైతులకు రెట్టింపు జరిమానా విధించేలా నిబంధనలను సవరించింది. రూ.30 వేల వరకూ జరిమానాను పెంచింది. ఈ నిబంధనలు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపింది. కేంద్ర నిబంధనల ప్రకారం.. రెండు ఎకరాల్లోపు భూమి ఉన్న రైతులకు రూ.5 వేల జరిమానా విధించనున్నారు. రెండు నుంచి ఐదు ఎకరాల మధ్య ఉన్న వారికి రూ.10 వేలు, ఐదెకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతులకు రూ.30 వేలు జరిమానా విధించనున్నారు. కాగా, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. ఉదయం 9 గంటలకు ఢిల్లీలో గాలి నాణ్యత 367గా నమోదైంది. ఆనంద్ విహార్, జహంగీర్‌పురి, అశోక్ విహార్, బావన, ముండ్కల్, రోహిని, సోనియా విహార్, వివేక్ విహార్, వాజీపూర్.. ఈ తొమ్మిది ప్రాంతాల్లో గాలి నాణ్యత తీవ్రమైన కేటగిరీలో ఉందని కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. మరోవైపు కాలుష్యం కారణంగా ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఓ వైపు వాయు కాలుష్యంతో ఊపిరితీసుకోవడం ఇబ్బందికరంగా మారగా.. మరో వైపు నీటి కాలుష్యంతోనూ సతమతమవుతున్నారు. యయునా నదిలో కాలుష్య స్థాయి విపరీతంగా ఉన్నది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.